అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 15-4-2023
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 53 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

మోడీజీ..మా కోసం బడి కట్టండి

ప్రధానిని కోరిన జమ్మూకాశ్మీర్ చిన్నారి

కథువా : 'మోడీజీ...దేశం చెప్పేది వినండి' జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లా లోహై-మల్హార్ గ్రామానికి చెందిన ఓ చిన్నారి ప్రధాని నరేంద్ర మోడీని ఉద్దేశించి అన్న ఈ మాటలు ఫేస్‌బుక్‌లో వైరల్ అవుతున్నాయి. తమ కోసం ఒక మంచి పాఠశాలను నిర్మించాలని కూడా ప్రధానిని ఆ బాలిక సీరత్ నాజ్ కోరింది. కొందరు స్నేహితులతో కలిసి, అపరిశుభ్రంగా ఉన్న తరగతి గదిలో నేలపై కూర్చుని ఉన్న సీరత్ ఫేస్‌బుక్



మాధ్యమంగా ప్రధానికి విజ్ఞాపనలు అందించింది. ఈ వీడియోను ఇప్పటికే ...9లో

కేజ్రీవాల్‌పై సీబీఐ



రేపు విచారణకు రమ్మంటూ సమన్లు

- మోడీ-అదానీ బంధాన్ని ప్రస్తావించారనే అక్కసుతో...ఆప్

న్యూఢిల్లీ : ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆదివారం ఉదయం 11 గంటలకు తన ఎదుట హాజరు కావాల్సిందిగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సీబీఐ సమన్లు జారీ చేసింది. ఆయనను ఈ కేసులో సాక్షిగా విచారిస్తారు. సీబీఐ చర్యపై ఆమ్‌ఆద్మీ పార్టీ మండిపడింది. నరేంద్ర మోడీ, అదానీ మధ్య సంబంధాలపై కేజ్రీవాల్ ఢిల్లీ శాసనసభలో ప్రస్తావించినందునే సీబీఐ ఈ సమన్లు జారీ చేసిందని ఆ పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ విమర్శించారు. కాగా ఎఫ్ఐఆర్‌లో కేజ్రీవాల్ పేరు లేకపోయినప్పటికీ నిందితులు, సాక్షులను విచారించినప్పుడు ప్రస్తావనకు ...9లో

బిల్లుల ఆమోదానికి డెడ్‌లైన్

కేంద్రాన్ని కోరండి : బీజేపీయేతర సీఎంలకు స్టాలిన్ లేఖ



చెన్నై : శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించేందుకు నిర్దిష్ట కాలపరిమితి విధించాలని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ అభిప్రాయపడ్డారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాల్సిందిగా బీజేపీ యేతర పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులను కోరారు. తమిళనాడు అసెంబ్లీలో దీనికి సంబంధించి కేంద్రానికి, రాష్ట్రపతికి విజ్ఞాపనలు చేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఆమోదం పొందని బిల్లులను కాలదోషం పట్టినట్లుగా భావించాలంటూ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. 'రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లకు పంపితే కొందరు వాటికి ...9లో



అంబేద్కర్ విగ్రహం కాదు..

విప్లవం

ఆయన సిద్ధాంతం విశ్వజనీనం

"రాబోయే రాజ్యం మనదే.దేశవ్యాప్తంగా ఏటా 25లక్షల కుటుంబాలకు దళిత బంధు.అంబేద్కర్ పేరిట ప్రభుత్వ అవార్డు. మంచి పనులు చేసే వారిని ప్రజలు ప్రోత్సహించాలి"

-అంబేద్కర్ మహా విగ్రహావిష్కరణ సభలో సీఎం కేసీఆర్





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

' ఇక్కడ మనం అవిష్కరించింది కేవలం అంబేద్కర్ విగ్రహం కాదు..అది ఒక విప్లవం, ఆయన తెలంగాణ కలల సాకార దీపిక. బాబాసాహెబ్ విశ్వమానవుడు. ఆయన సిద్ధాంతం విశ్వజనీనం. అంబేద్కర్ ఆశయాల సాధనకోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది.' అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్‌తో కలిసి కేసీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయానికి నిత్యం వచ్చి పోయే మంత్రులు, ఉన్నతాధికారుల్లో సమతా స్ఫూర్తి నింపేందుకే అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని సచివాలయానికి దగ్గరలో ప్రతిష్ఠించామని ఆయన చెప్పారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 ఏండ్లు దాటినా దళితులకు, అణగారిన వర్గాలకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ ...9లో

దేశానికి హైదరాబాద్ రెండో రాజధాని కావాలి



ప్రకాశ్ అంబేద్కర్

దేశానికి రక్షణ పరంగా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని అంబేద్కర్ ఆనాడే చెప్పారనీ, అది నెరవేరాలని తాను కోరుకుంటున్నానని ప్రకాశ్ అంబేద్కర్ అన్నారు. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ.. దేశంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమవుతున్నాయనీ, మార్పు కోసం యుద్ధం చేయాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడిందని వివరించారు. దీనికి కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని చెప్పారు. దేశంలో మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలు మాత్రమే లేవనీ, కుల పరంగా మైనార్టీలు కూడా ఉన్నారని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన నిబంధన మేరకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కార్యాచరణ మొదలు పెట్టి దేశ వ్యాప్తంగా ఉద్యమించాలని కోరారు. దేశంలో జాతీయ నాయకుడిగా చెప్పుకునే వారెవరూ లేరనీ, తెలంగాణ దేశానికి దిక్సూచిగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న దళిత బంధు గొప్ప కార్యక్రమమనీ, దాని ఫలితాలు త్వరలో కనిపిస్తాయని ప్రకాశ్ అంబేద్కర్ చెప్పారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటాలు

అంబేద్కర్ జయంతి సభలో ఏచూరి

అంబేద్కర్ చెప్పిన దానికి భిన్నంగా భారత్ : బృందాకరత్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటాలను బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. రాజ్యాంగ రూపశిల్పి, స్వతంత్ర భారత తొలి న్యాయ మంత్రి బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నాడిక్కడ పార్లమెంట్ స్ట్రీట్‌లో దళిత శోషణ్ ముక్తి మంచ్ (డీఎస్ఎంఎం) ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. తొలిత సీతారాం ఏచూరి, బృందా కరత్, ఎఐఎడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఎఐకెఎస్ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లా తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలేసి ...9లో

బీజేపీకి రెబల్స్ భయం

కర్నాటకలో పార్టీకి సీనియర్లు గుడ్‌బై



బెంగళూరు : కర్నాటకలో శాసనసభ ఎన్నికల ముంగిట అధికార బీజేపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఇప్పటి వరకూ విడుదలైన 212 మంది అభ్యర్థుల జాబితాలో 60 మంది సిటింగ్‌లకు చోటు దక్కలేదని సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే పార్టీకి రాజీనామా చేయగా మరికొందరు అదే బాట పట్టబోతున్నారు. చిక్‌మగళూర్ జిల్లా ముదిగెరె ఎస్సీ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కుమారస్వామికి టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తుమకూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి ...9లో

బీజేపీని సాగనంపాలి

లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులన్నీ కలిస్తేనే సాధ్యం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్,సీపీఐ జాతీయకార్యదర్శివర్గ సభ్యులు బినయ్ విశ్వం



వివరాలు 2లో

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపం

కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపేది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్)లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను నిలుపుదల చేసినట్టు వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. స్టీల్ ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేసింది. స్టీల్ ...9లో

దేశ స్వాతంత్ర్యం బీజేపీ సంకెళ్లలో బందీ..

విడిపించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే..

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే





- అంబేద్కర్‌వల్లే ఎస్సీలు, మహిళలకు ఓటు హక్కు
- 2024లో అధికారం కాంగ్రెస్‌దే : రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో

ఈ పోరాటం ఆగదు..

- అదరొద్దు.. బెదరొద్దు..
- రాష్ట్ర వ్యాప్తంగా 50 కేంద్రాల్లో పేదల గుడిసెలు
- జగిత్యాల జైత్రయాత్రలా కోరుట్ల భూపోరాటాన్ని సాగిస్తాం : కోరుట్ల భూపోరాటంలో సీపీఐ(ఎం) నేతలు నాగయ్య, ఎస్.వీరయ్య

నిలువనీడ పేదల హక్కు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / కోరుట్ల / గోదావరిఖని

'నిలువ నీడ కోసం, రాజ్యాంగం కల్పించిన బతికే హక్కుతోనే పేదలు ఇంటిజాగల కోసం పోరాడుతున్నారు. లంచాలు ఇచ్చి రహస్యంగా గుడిసెలు వేసుకోవడం లేదు. తమ హక్కుగానే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటున్నారు. రూ.కోట్ల విలువజేసే వందలాది ఎకరాలు కబ్జా చేస్తున్న నాయకులు, అక్రమార్కుల జోలికి రెవెన్యు, పోలీసు అధికారులు పోవడం లేదు.. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేదలపైనే జులుం ప్రదర్శిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 కేంద్రాల్లో వేలాది మంది సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని పోరాటం చేస్తున్నారు. ఈ పోరాటం ఇక్కడితో ఆగదు' అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ భూమిలో గెడిసెలు వేసుకుని ఐదు రోజులుగా పోరాడుతున్న పేదలను, వారికి అండగా నిలిచి అరెస్టయిన సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వాన్ని శుక్రవారం వారు పరామర్శించారు. వేసిన గుడిసెలు ...2లో



పేదలకు అండ కమ్యూనిస్టులే

దేశసంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ

- బీజేపీని గద్దె దించాల్సిందే
- 'ఇంటింటికీ సీపీఐ' పాదయాత్ర ప్రారంభ సభలో వక్తలు
- సీపీఐ(ఎం) సంఘీభావం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పేదలకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే పేదలకు ...2లో

ఈ పోరాటం ఆగదు..

(మొదటిపేజీ తరువాయి)

తగలబెట్టిన చోటనే పేదలతో కలిసి అంబేద్కర్ 132జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జి.నాగయ, ఎస్.వీరయ్య మాట్లాడారు.

ఎర్రజెండా పోరాటాల్లో లాఠీదెబ్బలు, అరెస్టులు, జైళ్లు, పీడీయాక్టులు కొత్తేమీ కాదని, నిరంతరం పేదల పక్షాన వారి హక్కుల రక్షణకు కవచంగా ఎర్రజెండా పనిచేస్తుందని చెప్పారు. ఈ పోరాటంలో ఎన్నో ఒడిదొడుకులు, కష్టనష్టాలు వస్తాయని, వాటన్నింటినీ ఎదిరిస్తేనే ఉండేందుకు కాస్త ఇంటి స్థలం వస్తుందని పేదలకు సూచించారు. వరంగల్ జిల్లా నడిబొడ్డున జక్కలొద్దిలో పేదల పక్షాన సీపీఐ(ఎం) భూపోరాటం చేసి విజయం సాధించిన విషయాన్ని వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(ఏ) పేదలకు బతికే హక్కు ఉందని చెబుతోందని, అంటే వారికి ఇల్లు ఉండాలని ఢిల్లీ హైకోర్టు తీర్పు కూడా ఇచ్చిందని తెలిపారు. అదే రాజ్యాంగంలోని 32.2 అధికరణం.. సమాజంలో అసమానతలు ఉండొద్దని, కనీస హక్కులు ప్రతి ఒక్కరికీ కల్పించాలని చెబుతోందన్నారు. దాని స్ఫూర్తితోనే నిలువనీడలేని పేదల కోసం ఈ భూపోరాటాన్ని సాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేసిన సర్వేలోనే రాష్ట్రంలో 32లక్షల మందికి నిలువ నీడలేదని గుర్తించారని, వారందిరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పిందని అన్నారు. ఈ 9 ఏండ్ల కాలంలో 2లక్షల ఇండ్లే నిర్మించిన సర్కారు అందులో ఇప్పటివరకు 32వేల ఇండ్లే పంచిందన్నారు. మిగిలిన పేదలకు ఇండ్లు కట్టి ఇచ్చేందుకు ఎన్నేండ్లు పడుతుందని ప్రశ్నించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ మాట్లాడుతూ.. కోరుట్ల మద్దూర్ చెరువులోని వందల ఎకరాలను కొందరు నేతలు, సంపన్న వర్గాలు కబ్జాచేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కోరుట్ల బస్టాండ్ ఎదురుగా, గడీబజార్‌లో కూడా ఎన్నో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని వివరించారు. అలాంటి వారిపై కనీసం చర్యలు తీసుకోలేని అధికారులు పేదలపై ప్రతాపం చూపుతున్నారని, వారి బెదిరింపులకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్, జిల్లా కమిటీ సభ్యులు సులోచన, సీనియర్ నాయకులు సారంగపాణి, వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే భూపోరాటం
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి

ప్రజలకు సామాజిక, ఆర్థిక అసమానతలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తితోనే భూపోరాటం చేస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి అన్నారు. సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో సాగుతున్న భూపోరాటంలో ఆమె మాట్లాడారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని రాజకీయ పార్టీల నాయకులు పేదల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. 28 రోజులుగా ఎర్రటి ఎండను లెక్కచేయకుండా సాగిస్తున్న భూపోరాటం నాయకులకు కనిపిస్తలేదా? అని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సీనియర్ నాయకులు నరివిట్ల నరసన్న పాల్గొన్నారు.

విద్యుత్ సబ్సిడీని ఆమోదించని గవర్నర్

- వినియోగదారులకు సబ్సిడీ ఇవ్వలేకపోతున్నాం : ఢిల్లీ మంత్రి అతిషి

న్యూఢిల్లీ: విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన ఫైల్‌ను గవర్నర్ వి.కె సక్సేనా ఆమోదించకపోవడంతో వినియోగదారులకు అందే సబ్సిడీని శుక్రవారం నుంచి నిలిపివేస్తున్నట్టు ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి అతిషి తెలిపారు. ఈ సందర్భ ంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. '2023-24 సంవత్సరానికి విద్యుత్ సబ్సిడీని పొడిగించేందుకు ఢిల్లీ క్యాబినెట్ ఆమోదించింది. అయితే ఆ ఫైల్ ఇప్పటికీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉంది. వినియోగ దారులకు అందించే సబ్సిడీపై చర్చించడానికి గవర్నర్‌తో సమయాన్ని కోరాను. కానీ 24 గంటలు గడిచినా ఎల్‌జీ కార్యాలయం నాకు మాట్లాడేందు కు సమయం ఇవ్వలేదు. ఆ ఫైల్ కూడా మా వద్దకు రాలేదు. దీంతో సబ్సిడీ పొందే 46 లక్షలమంది వినియోగదారులకు నేటి నుంచి సబ్సిడీ నిలిపి వేస్తున్నాం. సోమవారం నుంచి సబ్సిడీలు లేకుండా పెంచిన విద్యుత్ బిల్లులే ప్రజలకు అందనున్నాయి' అని ఆమె అన్నారు.

బీజేపీని సాగనంపాలి



విజయవాడ : దేశంలోని లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులన్ని కలిస్తేనే 2024 ఎన్నికల్లో బీజేపీని సాగనంప గలుగుతామని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు బినయ్ విశ్వం అన్నారు. ఐక్య ఉద్యమాలే శరణ్యమనీ, రాజకీయ పక్షాలు ఆయా రాష్ట్రాల పరిస్థితులకనుగుణంగా ఏకం కావాల్సిన అవసరమున్నదని తెలిపారు. హిందూత్వ కార్పొరేట్ కూటమికి మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటూ దేశంలో బడా పారిశ్రామిక రాజ్యాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందనీ, దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఐక్య ఉద్యమాలు తీసుకు రావాలని తెలిపారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీ, మోడీని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ సీపీఐ(ఎం) చేపట్టిన ప్రచారభేరిని శుక్రవారం ప్రారంభించారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంతకు ముందు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి నివాళలర్పించారు. అనంతరం ర్యాలీగా ఏలూరు రోడ్డు, మ్యూజియం రోడ్డు మీదగా ఎంబి విజ్ఞాన కేంద్రానికి ర్యాలీగా వెళ్లారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ముందుగా ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ.. దేశ రాజ్యాంగం ఏర్పాటులో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారనీ, ఆయన సారథ్యంలో లౌకిక ప్రజాతంత్ర రాజ్యాంగంగా ఏర్పడిందన్నారు. దేశాన్ని మనుస్మృతి ఆధారంగా హిందూ రాష్ట్రంగా మార్చాలనే సిద్ధాంతాన్ని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసిన మోడీ, మంత్రులు ఆ రాజ్యాంగాన్నే వమ్ము చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర పోరాటంలో ముస్లింలు ఉన్నారనే కారణంతో ఆర్ఎస్ఎ పాల్గనలేదని, పైగా ముస్లింలకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా భారత రాజ్యాంగం లౌకిక, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండకూదని వ్యతిరేకించిందని వివరించారు. భారతదేశం హిందూ రాష్ట్రంగా మారడం అంటే దేశ వినాశనమే అని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. అటువంటి అంబేద్కర్‌ను తమ సొంతం చేసుకోవాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగంలోని లౌకికతత్వాన్ని నాశనం చేసి, హిందూత్వ సిద్ధాంతాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాల్లో లౌకిక చట్టాలు తొలగించి హిందూత్వ చట్టాలు తీసుకొచ్చారని మండిపడ్డారు. లవ్ జీహాద్, గో రక్షక చట్టాల పేరుతో బాధితులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. హిందూత్వ విధానాల మద్దతు కోసం హిందూత్వ కార్పొరేట్ కూటమి లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజల సమస్యలు లేవనెత్తుతున్న ప్రతిపక్షాల గొంతును పార్లమెంటులో నొక్కుతుందని, ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను ప్రతిపక్షాలపై ఉసిగొల్పి దాడులు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో కొద్దిమంది పెట్టుబడిదారులు మాత్రమే పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించారని తెలిపారు. దేశంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టులు, విద్యుత్ ప్లాంట్లు అదానీకి అప్పగించడంతో అతని ఆస్తులు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం కొద్దిమంది వద్దే సంపదంతా పోగుపడుతోందని, ఇది దేశంలో అసమానతలు తగ్గించాలనే రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధమన్నారు. హిందూత్వ విధానాలు అమలు పరుస్తున్న మోడీకి కార్పొరేట్ శక్తులు మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. మోడీ ఆర్థిక విధానాల వల్ల దేశంలోని సామాన్య ప్రజలపై విపరీతమైన భారాలు పడుతున్నాయని చెప్పారు. కార్పొరేట్లపై పన్నులు మోపకుండా ప్రజలపై పన్నులు, భారాలు మోపుతున్నారని విమర్శించారు. సంపదంతా ఒక చోట పోగుపడటంతో చిన్న కంపెనీలు మూతపడుతున్నాయని, దీనివల్ల నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. వ్యవసాయంలో బడా కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తోందన్నారు. నిరుద్యోగం పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, ప్రజలపై భారాలు పెరగడానికి కారణం మోడీ ఆర్థిక విధానాలు అని విమర్శించారు. మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు తీవ్ర పోరాటాలు చేస్తున్నాయని తెలి పారు. లౌకిక ప్రజాతంత్ర శక్తులు కలిసి మోడీకి వ్యతిరేకంగా పోరాడి ఎదిరిస్తేనే విజయం సాధించగలమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. దక్షిణాదిలోని కర్నాటక రాష్ట్రం లోనే బీజేపీ అధికారంలో ఉందన్నారు. కేంద్రం నిరంకుశ విధానాలు, రాష్ట్రాల హక్కులు హరించే విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు పోరాడుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో భిన్నమైన పరిస్థితి ఉందని, జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని పల్లెత్తు మాట అనడం లేదనాన్నరు. పైగా బీజేపీ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రంలో తూచ తప్పకుండా పాటిస్తోందన్నారు.బినయ్ విశ్వం మాట్లాడుతూ విజయవాడ అంటే కమ్యూనిస్టు అగ్రనేతలు చంద్ర రాజేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య, పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వం వహించిన ఉద్యమాలు, తెలంగాణ పోరాటాలు గుర్తు వస్తాయని తెలిపారు. దేశంలో మోడీ అనుసరిస్తున్న హిందుత్వ సిద్ధాంతానికి భిన్నమైన సిద్ధాంతం కమ్యూనిస్టుల దగ్గర ఉందన్నారు. వామపక్షాలు మార్క్సిజం సిద్ధాంతాన్ని అవలోకనం చేసుకుని, ప్రపంచాన్ని అర్థం చేసుకున్న పరిస్థితి మనకూ ఉన్నదని, ఈ సిద్ధాంతాలను కొందరు వెక్కిరించ డాన్ని తప్పుపట్టారు. కార్ల్‌మార్క్స్ చెప్పినట్టుగా పెట్టుబడి అందర్నీ తన బానిసలుగా చేస్తుందని, ఇది విస్తరిస్తున్న కొద్దీ ఎవరైనా దానికి బానిసగా మారాల్సిందేనని తెలిపారు. నేడు మోడీ ప్రభుత్వ విధానంలో అవే విధానాలను చూస్తున్నా మన్నారు. ప్రధాని మోడీ అదాని అనే పెట్టుబడిదారులకు బానిసలుగా మారిపోయారంటూ విమర్శించారు. ఫాశిస్టు సిద్ధాంతంతో దేశాన్ని పరిపాలించేందుకు మోడీ నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అంబేద్కర్ గురించి మాట్లాడుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆయన చెప్పిన సిద్ధాంతాల్ని అనుసరించడం లేదని విమర్శించారు. హిందూ రాజ్యం అనేదీ దేశ విధానం కాదంటూ అంబేద్కర్ చెబితే దానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్య బట్టారు. సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక వైపున అంబేద్కర్‌కు భారీ ఎత్తున విగ్రహాలు కట్టి, పెద్దఎత్తున ప్రభుత్వాలు ఉత్సవాల్ని నిర్వహిస్తూ, మరోవైపు దళిత, ఆదివాసీ, బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులను విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రం ద్రోహం చేస్తుంటే సీఎం జగన్ మౌనంగా ఉండటం తగదన్నారు. సీపీఐ ఏపీ రాష్ట్రకార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను గద్దె దించాలంటే దేశంలోని కమ్యూనిస్టులతోపాటు ప్రతిపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఐక్యం కావాలని కోరారు. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు.

పేదలకు అండ కమ్యూనిస్టులే

(మొదటిపేజీ తరువాయి)

భూములు, ఇండ్లు దక్కుతున్నాయనీ, లేకుంటే పాలకులు వాటన్నింటినీ రియల్ ఎస్టేట్ సంస్థలకు కట్టబెట్టేస్తారని చెప్పారు. ప్రజలందరిపై పన్నులు వేసి, కొందరు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రజాధనాన్ని మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని విమర్శించారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు 'బీజేపీ హఠావో దేశ్ బచావో' నినాదంతో రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ సీపీఐ' కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఇందిరాపార్కు వరకు జరిగిన పాదయాత్రతో ప్రారంభమైంది. సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కే నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు అక్కడి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్‌షర్ట్ వాలంటీర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఇందిరాపార్కు వద్ద జరిగిన బహిరంగ సభలో నారాయణ మాట్లాడారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే రాష్ట్రాల్లో మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారనీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుతాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఆ మేరకు ప్రజల్లో చైతన్యం నింపాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఓటును అమ్ముకోవద్దని చెప్పారు. భూ పోరాటాలు మరింత విస్తృతం కావాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదానీకి ఇచ్చిన రాయితీల్లో పది శాతం ఖర్చు చేసినా పేద ప్రజానీకానికి ఇండ్లు నిర్మించి ఇవ్వచ్చన్నారు. ఉపాధిహామీకి నిధులు కుదించారని గుర్తుచేశారు. దేశంలో పేదరికం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఖలిస్తాన్ ఉద్యమాన్ని పరోక్షంగా బీజేపీ ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ మోడీ కేంద్రంలో అధికారానికి రాకముందు చెప్పిన మాటలు, హామీలన్నిం టినీ చెత్తకుప్పలో పడేశారనీ, పేదలపై పన్నుల భారాలు పెంచి, కార్పొరేట్ల కొమ్ముకాస్తున్నారని అన్నారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పాలకులు పేదలు, దళితులు, బలహీనవర్గాల పట్ల నిర్లక్ష్యం, వివక్ష చూపుతున్నారని చెప్పారు. వారికి కావల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం కార్పొరేట్ మయమైందనీ, పేదలు ఫీజులు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఈ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించి, మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, దీనికి కారణం మోడీ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం అత్యంత ప్రమాదకరమనీ, వారికి ముస్లింలు, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులు ప్రథమ శత్రువులని చెప్పారు. సామాజిక న్యాయాన్ని కోరే కమ్యూనిస్టులు లేకుండా చేయాలన్నదే ఆర్ఎస్ఎస్ ప్రధాన సిద్ధాంతమనీ, దానికి అనుగుణంగానే బీజేపీ పాలన సాగుతున్నదని స్పష్టంచేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మౌలిక సుత్రాలు ప్రమాదంలో పడ్డాయనీ, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తున్నాయనీ, సమస్యల పరిష్కారానికి కలిసి పోరాటం చేయాలని చెప్పారు. సీపీఐ చేపట్టిన 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమంలో సీపీఐ(ఎం) శ్రేణులు కూడా పాల్గొంటాయని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో కమ్యూనిస్టు పార్టీకి ఉన్న స్థానాన్ని ఎన్నికల కమిషన్ నిలువరించలేదని అన్నారు. తాము ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు. బ్రిటీష్ కాలంలో కూడా సీపీఐ గుర్తింపును రద్దు చేశారనీ, ఇప్పుడు మోడీ ప్రభుత్వం కూడా అలాంటి చర్యలకే పాల్పడుతున్నదని అన్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ మోడీ పంజరంలో చిలుకలా మారిందని ఎద్దేవా చేశారు. మనిషి ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని స్పష్టం చేశారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో కొత్తగూడెంలో లక్ష మందితో బహిరంగ సభను నిర్వహిస్తామ న్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నర్సింహా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్, వీఎస్ బోస్, జాతీయ సమితి సభ్యులు ఎమ్‌డీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

'బలగం' మొగిలయ్యకు వినోద్‌కుమార్ పరామర్శ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బలగం సినిమా గాయకుడు పస్తం మొగిలయ్యను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిన పల్లి వినోద్ కుమార్ శుక్రవారం రాత్రి పరామర్శించారు. మొగిలయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వినోద్ కుమార్ వారికి సూచించారు. మొగిలయ్యకు ధైర్యం చెప్పి... ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మెరుగైన డయాలసిస్, కంటి పరీక్షలు జరిపిస్తామని తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యలతో కూడా వినోద్ కుమార్ ఫోన్‌లో మాట్లాడారు.

9/11 హైజాకర్స్‌లో కొందరు సీఐఏ ఏజెంట్లు!

నెల్లూరు నరసింహారావు

న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన 2011లో జరిగిన టెర్రరిస్టు దాడితో సంబంధం ఉన్నవాళ్లను విచారించే గ్వాంటనమో మిలిటరీ కమిషన్(కోర్టు) ఊహాతీతమైన విషయాన్ని నిర్ధారించింది. నేరారోపణకు గురైన వారి లాయర్ల అభ్యర్థన మేరకు కమిషన్‌కు చెందిన ప్రధాన ఇన్వెస్టిగేటర్ డాన్ కానెస్ట్రారో విషయాన్ని లోతుగా పరిశీలించి 9/11 దాడి వెనుక సౌదీ అరేబియా ప్రభుత్వ ప్రమేయం ఉండే అవకాశం ఉన్నట్టు తేల్చాడు. ఆ దాడిలో పాల్గొన్న ఇద్దరు హైజాకర్స్ అమెరికాకు రాకముందే సీఐఏ తన ఏజంట్లుగా నియమించుకుంది. వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన దాడి జరగటానికి ముందు 18 నెలల్లో నవాఫ్ అల్ హజమీ, ఖాలిద్ అల్ మిహధర్‌ల కార్యకలాపాలు తెలుసుకోలేనంత నిగూఢంగా ఉన్నాయి. వీళ్ళు అల్‌ఖైదా టెర్రరిస్టులయ్యే అవకాశం ఉందని సీఐఏ, ఎన్ఎస్ఏ లు పదేపదే రాసినప్పటికీ వీరిద్దరు 2000 జనవరిలో మల్టీ ఎంట్రీ వీసాపైన అమెరికాను సందర్శించారు. వీళ్ళు అమెరికాకు రావటానికి కేవలం కొన్ని రోజుల ముందే మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో అల్‌ఖైదా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలోనే 9/11దాడి గురించి వీళ్ళు చర్చించి ఉండవచ్చు. ఒసామా బిన్ లాడెన్‌ను వేటాడటానికి ఉద్దేశింపబడిన సీఐఏకు చెందిన అలెక్ స్టేషన్ అభ్యర్థన మేరకు ఆ సమావేశాన్ని మలేషియా అధికారులు రహస్యంగా వీడియో తీయటం జరిగింది. ఆశ్చర్యకరంగా ఈ వీడియోలో ఆడియో రికార్డ్ కాలేదు. అయినప్పటికీ హజ్మీ, మిధార్‌లను అమెరికా రాకుండా చేయటానికి ఈ సమాచారం సరిపోతుంది. కనీసం ఎఫ్‌బీఐకి వీళ్ళు అమెరికాలో ఉన్నారని చెప్పొచ్చు. ఎటువంటి ఇబ్బందీ లేకుండా వీళ్ళను ఆరు నెలల పాటు లాస్‌ఏంజెల్స్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో అనుమతించారు. ఈ సమాచారాన్ని తమపై అధికారులకు అందించే వీలులేకుండా అలెక్స్ స్టేషన్‌ను బ్లాక్ చేశారు. సీఐఏ కావాలనే ఎఫ్‌బీఐ కి అటువంటి పరిధిలేదని వీళ్ళకు సంబంధించిన సమాచారాన్ని బ్యూరోకి చేరనివ్వలేదు.

హజ్మీ, మిధార్‌లు అమెరికాలో దిగగానే క్యాలిఫోర్నియాలో నివసిస్తున్న సౌదీ జాతీయుడైన ఒమర్ అల్ బయామీ ఒక ఎయిర్‌పోర్ట్ రెస్టారెంట్‌లో తారసపడ్డాడు. తరువాత రెండు వారాలు శాన్ డియాగోలో ఒక అపార్ట్మెంట్ అద్దెకు తీసుకోవటంలో వారికి సహ నివాసిగా అగ్రిమెంట్ మీద సంతకం చేయటమే కాకుండా అద్దె కోసం 1500డాలర్లు ఇచ్చాడు. అన్వర్ అల్ ఆలకీ అనే స్థానిక మసీదు ఇమామ్‌కు వీళ్ళను పరిచయం చేశాడు. (ఈ ఇమామ్ 2011లో యెమెన్‌లో జరిగిన అమెరికా డ్రోన్ దాడిలో మరణించాడు). ఎఫ్‌బీఐ వేరే నిర్ధారణలకు వచ్చింది. బయా మి సౌదీ గూఢచారి అని, అమెరికాలో వహబీ నెట్‌వర్క్ ఎన్కోర్‌లో భాగమనీ, ఈ నెట్‌వర్క్ అమె రికాలో టెర్రరిస్టులు గా మారే అవకాశం ఉన్నవాళ్ళ ను గుర్తించేది, టెర్ర రిస్టుల, సౌదీ వ్యతిరేక విమర్శ కుల కార్యకలాపా లను పర్య వేక్షించేది. ఈ ఎన్కోర్ నెట్వర్క్ కి, సౌదీ ప్రభుత్వానికి 9/11 దాడి గురించి ముందుగా తెలిసే అవకాశం 50/50 ఉంది.

అమెరికా ప్రభుత్వం కొన్ని ఎఫ్‌బీఐ డాక్యుమెంట్లను బహిర్గతం చెయ్యాలని నిర్ణయించిన 2022 మార్చిదాకా ఈ విధ్వంసకర వాస్తవాలు బయటి ప్రపంచానికి తెలియదు. గ్వాటెనమో మిలిటరీ కమిషన్ తాజాగా విడుదల చేసిన ఫైలింగ్ వల్ల హజ్మీ, మిధార్ లను బయామీ కలవటం గురించి, వీళ్ళు అమెరికాలో ఉన్నంతకాలం వీళ్ళను సీఐఏ పర్యవేక్షించిన తీరు, 2001 ఆగస్టు దాకా వీళ్ళను గురించి ఎఫ్‌బీఐకి చెప్పటానికి నిరాకరించటంపైన మరింత అవగాహన వచ్చింది. వీటన్నింటిపై ప్రధాన ఇన్వెస్టిగేటర్ డాన్ కానెస్ట్రారో లోతుగా శోధించి తేల్చినదేమంటే అల్ ఖాయిదాలో సీఐఏ జొరబాటును దాయటాని కి అది అధికార విచారణలను అడ్డుకుందని బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. బయామీని ఎఫ్‌బీఐ విచారించటాన్ని సీఐఏ అబద్ధాలతోను, సహకరించకుండా ఉండటంతోను అడ్డుకుందని సీఎస్-23 అనే ఎఫ్‌బీఐ ఏజంట్ సాక్ష్యం చెప్పాడు.

బయామీపై సీఐఏ దగ్గరవున్న సమాచా రాన్ని ఎఫ్‌బీఐకి ఇవ్వకుండా తన దగ్గర అటువంటి



సమాచారమే లేదని సిఐఏ బుకాయించింది. సౌదీ గూఢచార వర్గాలతో తనకున్న సంబంధాలతో సిఐఏ హజ్మీ, మిధార్‌లను తన ఏజంట్లుగా నియమించుకునే ప్రయత్నం చేసింది. అలా సౌదీని మధ్యవర్తిగా ఉంచి వీళ్ళను గూఢచర్యానికి ఉపయోగించటంతో సీఐఏ అమెరికా చట్టాలను ఉల్లంఘించినట్టు కాలేదు. సీఐఏ ప్రోత్సాహంతోనే బయామీ ఈ హైజాకర్స్‌కు బ్యాంకు ఎకౌంట్లు తెరిపించాడనీ, శాన్ డియాగోలో ఒక అపార్ట్మెంట్ అద్దెకు ఇప్పించాడని సిఎస్-3 అనే ఎఫ్‌బీఐ అధికారి చెప్పాడు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన 9/11 దాడిపైన అమెరికా సెనేట్, కాంగ్రెస్ జాయింట్ ఇంక్వైరీ ముందు అల్ ఖాయిదా కార్యకలాపాలతో సౌదీ ప్రభుత్వానికి ప్రమేయం ఉన్నదని చెప్పొద్దని ఎఫ్ బి ఐ ప్రతినిధులను ఆదేశించారు. 9/11 దాడిని ముందుగా నిలువరించే అవకాశం దొరకటానికి అవసరమైన సమాచారాన్ని సీఐఏ ఎఫ్‌బీఐకి ఇవ్వకుండా ఎందుకు దాచిందనే విషయం గురించి ప్రధాన ఇన్వెస్టిగేటర్ డాన్ కానెస్ట్రారో ఎటువంటి నిర్ధారణలకు రాకపోవటం ఆశ్చర్యం. అలాగే 9/11 దాడిపైన జరిగిన విచారణలో ఎఫ్‌బీఐ సీఐఏ కి సహకరించటం కూడా ఆశ్చర్యం కలిగించేదే. అల్ ఖాయిదాలో జొరబడి దాని టెర్రరిస్టు కార్యకలాపాలను నిరోధించే పనిలో ఉండకుండా తన లక్ష్యాలను టెర్రరిస్టుల దాడికి గురయ్యేలా చేసే పనిలో సీఐఏ ఉండటంవల్లనే 9/11 దాడి జరిగిందని ఎవరికైనా అర్థం అవుతుంది.

శాంతి భద్రతల పరిరక్షణకు అప్రమత్తంగా ఉండాలి

సవాళ్లకు అనుగుణంగా సరికొత్త వ్యూహంతో పనిచేయాలి

- పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో డీజీపీ అంజనీకుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం సమీపిస్తున్నందున శాంతి భద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అతిపెద్ద చారిత్రక 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పోలీసు కమిషనర్లు (సీపీ), ఎస్పీలతో హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. అడిషల్ డీజీలు మహేష్ భగవత్, సంజయ్ కుమార్ జైన్, విజయ్ కుమార్, షికా గోయల్, సందీప్ శాండిల్య, రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్, ఐజీలు కమలహాసన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ కాసీం, డీఐజీ రమేష్ రెడ్డి తదితర సీనియర్ పోలీస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున రాష్ట్రంలో వివిధ రాజకీయ పక్షాలు, సంస్థలు పాదయాత్రలు, బహిరంగ సభలు అధికంగా నిర్వహిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల విభాగం, స్పెషల్ బ్రాంచ్‌ల పనితీరు అత్యంత కీలకమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో బందోబస్తు ఒక పరీక్షగా ఉంటుందని, ప్రతిసారి ఎదురయ్యే కొత్త సవాళ్లకు అనుగుణంగా సరికొత్త వ్యూహంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రానికి ఉన్న సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్‌ఘడ్, జార్ఖండ్‌లకు చెందిన సరిహద్దు జిల్లాలపట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా తీవ్రవాద పార్టీల సానుభూతిపరులు, మాజీలు, మిలిటెంట్లపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సామాన్య ప్రజలు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో పోలీస్ సిబ్బంది, అధికారుల ప్రవర్తన మర్యాదపూర్వకంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ప్రాంతంలోనైనా పోలీస్ అధికారులు అమర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తే అది మొత్తం పోలీస్ శాఖకే మచ్చగా ఉంటుందని హెచ్చరించారు. పోలీస్ అధికారుల గ్రామాల సందర్శన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ఈ విధానాన్ని మరింత పటిష్టంగా కొనసాగించాలని ఆదేశించారు.

సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యపర్చాలి

ప్రపంచంతోపాటు తెలంగాణలోనూ సైబర్ నేరాల పెరుగుదల ఉందని, వాటి పట్ల ప్రజలను చైతన్య పర్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అంజనీ కుమార్ అన్నారు. సైబర్ క్రైమ్ అనేది కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితం కాలేదని ఇది గ్రామాలకూ వ్యాపించిందన్నారు. ఈ సైబర్ నేరాల నివారణకు కేవలం ప్రజల్లో చైతన్యమే మార్గమని చెప్పారు. ఇందుకుగాను, రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం పది మంది పోలీస్ అధికారులకు సైబర్‌క్రైమ్ నివారణలో ప్రత్యేక శిక్షణ నివ్వాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా విస్తృతి గణనీయంగా పెరిగిందని, ఈ నేపథ్యంలో పోలీస్ విభాగాల్లోని సోషల్ మీడియాను మరింత పటిష్టపర్చుకోవాలని డీజీపీ వివరించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు అధికంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రస్తుత రంజాన్ పండగ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణా జరగకుండా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లతోపాటు అన్ని జిల్లాల పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా వహించాలని ఆదేశించారు.

నవసమాజ నిర్మాణానికి పోలీస్ అధికారులు పునరంకితం కావాలి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నవ సమాజ నిర్మాణానికి రాష్ట్రంలోని పోలీస్ అధికారులందరూ పునరంకితం కావాలని అంజనీ కుమార్ అన్నారు. డీజీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంజనీ కుమార్ మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేనంతగా చారిత్రక అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడాన్ని అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

దేశ స్వాతంత్ర్యం బీజేపీ సంకెళ్లలో బందీ..

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, నస్పూర్

దేశ స్వాతంత్ర్యం బీజేపీ సంకెళ్లలో బంధించబడిందని, దీన్ని విడిపించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ పని చేయడం కాంగ్రెస్ తప్ప ఎవరితోనూ సాధ్యం కాదన్నారు. జోడో యాత్రకు కొనసాగింపుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా శుక్రవారం మంచిర్యాలలో బహిరంగ సభ నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సురేఖ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. తొలుత డా. బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబాపులే విగ్రహాలకు ఖర్గే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభనుద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశ చూపించారని తెలిపారు. అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించారని, ఆయనే లేకపోతే ఎస్సీలు, మహిళలకు ఓటు హక్కు వచ్చేది కాదని చెప్పారు. కొందరు ఎస్సీల పేరు చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్నారని, వారి అవసరాలు మాత్రం తీర్చడం లేదని విమర్శించారు. పేదల అవసరాలను ప్రస్తుత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. అధికారంలోకి వస్తే ఏటా 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. సింగరేణిలోనూ గణనీయంగా ఉద్యోగాల సంఖ్యను తగ్గించారన్నారు. మోడీ నియంత పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీపై రాజకీయ కక్షసాధింపులో భాగంగానే అనర్హత వేటు వేసి రెండేండ్ల జైలు శిక్ష విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పేదలకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రాణహిత- చేవెళ్లకు అంబేద్కర్ పేరు పెడితే.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. తొమ్మిదిన్నర ఏండ్లలో ఒక్కసారి కూడా అంబేద్కర్‌కు కనీసం పూలమాల వేయలేదని, ఇప్పుడు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసి కాళ్లు పట్టుకోవడం దళితుల ఓట్ల కోసమేనని విమర్శించారు. ఇతరులపై అవినీతి ఆరోపణలు వస్తే భర్తరఫ్ చేసిన ముఖ్యమంత్రి తన కొడుకు, కుమార్తెలపై అవినీతి ఆరోపణలు వచ్చినా ఎందుకు భర్తరఫ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేశారని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చారు. రూ.500కే సిలిండర్ అందజేస్తామని, ఆరోగ్యశ్రీలో రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని చెప్పారు. అధికారంలోకి రాగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కాంగ్రెస్ దత్తత తీసుకుంటుందన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన సమస్యలను తాము అధికారంలోకి రాగానే పరిష్కరించేందుకు శాయశక్తులా కృషిచేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, బోసురాజు, కొప్పుల రాజు, ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సీతక్క, జగ్గారెడ్డి, శ్రీధర్‌బాబు, పోదెం వీరయ్య, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దామోదర రాజనర్సింహ, మధుయాష్కిగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, షబ్బీర్‌అలీ, మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ఎస్వీకేలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీనియర్ నాయకులు జి.రఘుపాల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందనీ, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని చెప్పారు. టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రఘుపాల్ ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఎస్వీకే ట్రస్టు కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీకె మేనేజర్ జీ. బుచ్చిరెడ్డి, రమణరావు, ఎస్వీకె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పౌరుల ప్రైవసీపై అమెరికా చట్టాల ఆధిపత్యం ఏమిటి?

- గూగుల్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- అమెరికా గూఢచారులకు అందించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని ఆదేశం



సియోల్ : పౌరుల ప్రైవసీ పైన అమెరికా చట్టాల ఆధిపత్యం ఏమిటని గూగుల్‌ను దక్షిణకొరియా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. గూగుల్ సేకరించి, అమెరికా గూఢచార సంస్థలకు అందించిన దక్షిణ కొరియా పౌరులకు సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని దక్షిణ కొరియా సుప్రీం కోర్టు గూగుల్‌ను ఆదేశించింది. ఈ కేసు పైన కింద కోర్టుల్లో విచారణ జరుగుతున్నప్పటికీ ఈ ఆదేశం అంతిమం అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అమెరికా జాతీయ భద్రతా సంస్థకు దక్షిణ కొరియా పౌరుల ప్రయివేటు సమాచారాన్ని తన ప్రిజం ప్రోగ్రాం ద్వారా అందజేసిందనే అభియోగాన్ని గూగుల్ ఎదుర్కొంటున్నది. ఈ సమాచారంలో ఇంటర్నెట్‌లో సర్వీస్ ప్రొవైడర్స్ నుంచి నేరుగా సేకరించిన ప్రయివేటు సంభాషణలు కూడా ఉన్నాయి. వినియోగదారుల వ్యక్తిగత ప్రైవేటు సమాచారాన్ని ఇతరులకు అందించటం గురించి వారు అడిగిన ప్రశ్నలకు సర్వీస్ ప్రొవైడర్స్ సమాధానం చెప్పాల ని దక్షిణ కొరియా చట్టం చెబుతున్నది. అయితే అమెరికా చట్టం పరిధిలో అదిలేదని గూగుల్‌కు తిరస్కరించే అధికారం ఉంటుందని గతంలో ఒక అప్పీల్ కోర్టు రూలింగ్ ఇచ్చింది. అయితే ఆ రూలింగ్‌ను సుప్రీంకోర్టు కొంతవరకు మార్చి అమెరికా చట్టాలు ఏమిచెబుతున్నప్పటికీ గూగుల్ పౌరులకు చెందిన సమాచారాన్ని ఎవరెవరికి అందించిందో చెప్పటం తప్పనిసరి అని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాన్ని జాగ్రత్తగా పరిశీలించి వినియోగదారుల ప్రయోజనాలు కాపాడతామని కొరియాలోని గూగుల్ ప్రకటించింది. అమెరికాలో పౌరులపైన ప్రభుత్వం పెద్ద ఎత్తున గూఢచర్యానికి పాల్పడుతోందని 2013లో ఎడ్వర్డ్ స్నోడెన్ వేలాది రహస్య పత్రాలను లీక్ చేసినప్పుడు మొట్టమొదటిసారిగా ప్రిజం ప్రోగ్రాం గురించి ప్రపంచానికి తెలిసింది. 2007లో జార్జి బుష్ కాలంలో మొదలయిన ఈ ప్రిజం ప్రోగ్రాం అమెరికా జాతీయ భద్రతా సంస్థకు ప్రధాన గూఢచర్య వనరుగా ఉండేదని లీకైన డాక్యుమెంట్స్ ద్వారా తెలుస్తున్నది. ఇది పౌరుల వ్యక్తిగత సమాచార గోప్యతకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.

సీతారామ సొరంగ'మార్గమే'..!

ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్..!

- వారంలోగానే అధికారిక ఉత్తర్వులు
- ఫలించిన జిల్లా నీటిపారుదలశాఖ కృషి
- 16వ ప్యాకేజీలో రూ.300 కోట్ల వరకు ఆదా
- భూ సేకరణ నుంచి 534 ఎకరాల మినహాయింపు
- రైతాంగం హర్షం



ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం 16వ ప్యాకేజీ నిర్వాసిత రైతులకు ఉపశమనం లభించనుంది. ఈ ప్యాకేజీ పరిధిలో ప్రాజెక్టు సొరంగ మార్గానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. దీని ద్వారా ప్రభుత్వానికి నిధుల ఆదాతోపాటు భూసేకరణ నుంచి 534 ఎకరాల మినహాయింపు కానుంది.

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గోదావరి- కృష్ణా జలాలను అనుసంధానించడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లోనూ ఉమ్మడి ఖమ్మంతో పాటు మహబూబాబాద్ జిల్లాలో ఆరు లక్షలకు పైగా ఎకరాలను సస్యశ్యామలం చేయొచ్చనే ఉద్దేశంతో ఏడేండ్ల కిందట తెలంగాణ ప్రభుత్వం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రస్తుత సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కొద్దిపాటి మార్పులతో దుమ్ముగూడెం పేరు మార్చి సీతారామ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టులు రావడం హర్షదాయకమే అయినా భూములు కోల్పోతున్న రైతాంగానికి మాత్రం ఇది ఒకింత బాధాకరమే. బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే నాల్గోవంతు పరిహారం ఇచ్చేందుకు కూడా సర్కారు సుముఖత వ్యక్తం చేయలేని పరిస్థితులున్నాయి.

ప్రత్యామ్నాయాలపై నీటిపారుదలశాఖ నివేదిక..

రైతుల డిమాండ్ల మేరకు అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయాలపై జిల్లా నీటిపారుదల శాఖ దృష్టి సారించింది. దానిలో భాగంగానే 16వ ప్యాకేజీలో భూపరీక్షలు నిర్వహించి సొరంగమార్గానికి అవకాశం ఉందని ప్రభుత్వానికి ఏడాది కిందట నివేదించింది. దీనివల్ల ప్రయోజనాలు, సాధ్యాసాధ్యాలను సైతం ఆ నివేదికలో పొందుపరిచింది. దాదాపు ఏడెనిమిది నెలలుగా ముఖ్యమంత్రి పేచిలో పెండింగ్‌లో ఉన్న ఈ అంశం కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. వారంలోగానే దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు సమాచారం.

ఫలించిన నీటిపారుదల శాఖ కృషి

సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా జిల్లాలో భూములు కోల్పోతున్న రైతులు సుమారు నాలుగువేల మందికిపైగా ఉన్నారు. వీరిలో అత్యధికులు మూడు ఎకరాల్లోపు ఉన్న సన్నాచిన్నకారు రైతులే. పరిహారం విషయంలో ప్రభుత్వం న్యాయం చేయలేని పరిస్థితి ఉంది కాబట్టి అవకాశం ఉన్నచోట సొరంగ మార్గాలు నిర్మించాలని జిల్లా నీటిపారుదల శాఖ భావించింది. పటిష్టమైన రాతిమట్టి నేలలు (రాక్ సాయిల్) సొరంగానికి అనుకూలం కాబట్టి అందుకోసం అన్వేషించింది. 16వ ప్యాకేజీలో అందుకు అనువైన భూములు ఉన్నట్టు గుర్తించి, పరీక్షలు నిర్వహించింది. సంబంధిత నివేదికను రాష్ట్ర నీటిపారుదల శాఖకు పంపింది. దీనిపై పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సీఈ శంకర్‌నాయక్, డీఈ బాణాల రమేష్‌రెడ్డి చర్చించారు. ఈ భూములు పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న దృష్ట్యా అక్కడి ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సైతం చొరవ చూపారు. ఇటు భూములు కోల్పోతున్న రైతుల పక్షాన కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు నిర్వహించాయి. ఈ ప్రయత్నాలన్నీ ఓ కొలిక్కి వచ్చాయి. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సైతం టన్నెల్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

టన్నెల్‌తో ప్రయోజనాలు

16వ ప్యాకేజీలో 8 కి.మీ మేర సొరంగ మార్గం ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలత తెలిపినట్టు తెలుస్తోంది. దీని ద్వారా తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లోని సుమారు 200 మంది రైతులకు చెందిన 534 ఎకరాల భూముల సేకరణ నుంచి మినహాయింపు పొందారు. ఇక్కడ బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.40 లక్షలకు పైగా భూమి ధర ఉంది.

కానీ ప్రభుత్వం పరిహారంగా రూ.18లక్షలు మాత్రమే ప్రకటించింది. తొలుత రూ.12 లక్షలు మాత్రమే పరిహారంగా ప్రకటించడంతో రైతులు పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. ఫలితంగా దీనిని రూ.18 లక్షలకు పెంచారు. కొంతమంది రైతులకు ఇప్పటికే ఈ పరిహారం అందగా మిగిలిన రైతులు కూడా వేచిచూస్తున్నారు. ఈ క్రమంలోనే టన్నెల్‌కు గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్టు తెలుస్తోంది. దీనివల్ల రైతుల భూములతో పాటు ప్రభుత్వానికి రూ.300 కోట్ల వరకు ఆదా అవుతున్నాయి.

సొరంగం వస్తే నా భూమి దక్కినట్టే..

సీతారామ ప్రాజెక్టు కింద నాకున్న ఎకరన్నర భూమి పోతుంది. పరిహారం కూడా చాలా తక్కువ వస్తుంది. దాదాపు మూడు నాలుగేండ్లుగా కంటికి కడివెడు దు:ఖంతో ఉన్నా. ఉన్న భూమంతా ప్రాజెక్టు కింద పోతే ఎలా బతకాలని నా పిల్లలు, నేను అనేక మార్లు కుమిలిపోయాం. ఇప్పుడు సొరంగం వస్తుందంటే నా ప్రాణం లేచివచ్చినట్టుగా ఉంది. సొరంగం వచ్చి నా భూమి పోకుండా ఉంటే సర్కారు సత్కారం చేస్తా.

- దామళ్ల వీరమ్మ- నిర్వాసిత రైతు.

రైతుల్లో హర్షం

టన్నెల్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి ఇప్పుడిప్పుడే సానుకూలత వస్తోంది. అయితే, దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవారం రోజుల్లో ఉత్తర్వులు రావచ్చు. సొరంగం ఏర్పాటైతే రైతులు మమ్మల్ని సత్కరిస్తామంటూ హర్షం వెలిబుచ్చుతున్నారు.

- శంకర్‌నాయక్- చీఫ్ ఇంజినీర్.

దళితబంధు దేశానికి ఆదర్శం

- మాజీ ఎంపీ ప్రకాశ్ అంబేద్కర్



మాట్లాడుతున్న ప్రకాశ్ అంబేద్కర్

నవతెలంగాణ - జమ్మికుంట

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితబంధు పథకం అమలు చేయడం హర్షనీయమని, ఈ పథకం దేశానికే ఆదర్శమని మాజీ ఎంపీ, బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో దళితబంధు కార్యక్రమం అమలు తీరును ఆయన పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. దళితబంధుకంటే ముందు ఒకరి కింద పాలేరుగాను, డ్రైవర్‌గాను పనిచేసిన వారు నేడు యజమానులుగా మారిపోయారన్నారు. ఇలాంటి పథకాలను మరిన్ని అమలు చేస్తే సమాజానికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. దళితబంధు పథకం రాష్ట్రంలో సరికొత్త ప్రయోగం అన్నారు. చదువుతోపాటు ఉపాధి కల్పించే పథకాలు అమలు చేస్తే దళితుల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 70ఏండ్లుగా దేశంలో దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 30శాతం మంది బలహీన వర్గాలకు చెందిన వారిని కూడా దళితబంధు స్కీములో చేర్చాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆయన వెంట మంత్రి గంగుల కమలాకర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్, సీపీ సుబ్బరాయుడు, మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఎంపీపీ మమత ప్రసాద్, తహసీల్దార్ బండి రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

దేశానికి సేవలందించిన మహనేత అంబేద్కర్

- ఏఐకేఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వివిధ రంగాల్లో దేశానికి ఎనలేని సేవలందించిన మహనేత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని ఏఐకేఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి కొనియాడారు. పేదరికంతో సంబంధం లేకుండా ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారంపల్లి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని బీఆర్ఎస్, ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును ఎత్తివేసేందుకు మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మనువాదాన్ని అమలు చేసేందుకు, రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అలాంటి బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక, మహిళా చట్టాలను తొలగించేందుకు కూడా పావులు కదుపుతున్నాయని విమర్శించారు. పేద ప్రజలకు సేవలం దిస్తున్న రైల్వే రక్షణ రంగాలు, బీఎస్ఎన్ఎల్, విమానాశ్రయాలు, పోస్టు ఆఫీసులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమై బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, పద్మ, కేవీపీ, ఆర్.ఆంజనేయులు, రాహుల్ పాల్గొన్నారు.

బలగం మొగిలయ్యకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బలగం సినిమా గాయకుడు మొగిలయ్యను రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఆయన కుటుంబానికి భరోసా కల్పించారు. వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని, మంచి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. వైద్యులను అడిగి మొగిలయ్య ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

క్రీడలు మానసిక వికాసానికి ప్రతీకలు

- క్రీడా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా
- జాతీయ డ్రాప్ రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పతక గ్రహీతలకు అభినందన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్రీడలు మానసిక వికాసానికి ప్రతీకలని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర క్రీడా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి డ్రాప్ రో బాల్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో సత్కరించి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. అండర్ - 15 సబ్ జూనియర్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా చందూరు గురుకుల పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న రుక్సార్ ఉన్నీసా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ -15 బాలుర విభాగంలో అదే పాఠశాలకు చెందిన ఎమ్‌డీ ఫైజ్ రజత పతకాన్ని సాధించారు. అండర్ -21 యూత్ బాలుర విభాగంలో చందూరు కు చెందిన ఈ. తరుణ్, నాంపల్లికి చెందిన డి. అరుణ్ రజత పతకాన్ని సాధించారు. అభినందన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రో బాల్ కార్యదర్శి ఎమ్‌డీ రహమత్, డ్రాప్ రోబాల్ టెక్నికల్ అఫ్సర్ ఎమ్‌డీ అక్బర్ బాబా, పి. గణేష్, బి.సలీమ్, బి. సాయిరాం, బి.లక్ష్మణ్, కే. శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకు పోరాడుదాం...

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ - నూతనకల్

అంబేద్కర్ స్ఫూర్తితో మనువాద పాలకుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం పోరాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు టీఎస్ఐటీ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు ఈరోజు అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నూతనకల్ మండలం శిల్పకుంట్ల గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు జయంతి సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు హాజరైన వారు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తున్నదని, మనిషిని మనిషిగా చూడలేని, మనుషుల మధ్య అంతరాలు సృష్టించే మనువాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన సమానత్వాన్ని అందిపుచ్చుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని, బడుగు బలహీన వర్గాలను మళ్లీ అనాగరిక కాలంలోకి పాలకులు తీసుకెళుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని ఎన్నికైన పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తూ మనుషుల మధ్య అనైక్యతను సృష్టిస్తున్నారని తెలిపారు మన వాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగ రక్షణ కోసం జరిగే పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఎస్ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్ కెవిపిఎస్ జిల్లా నాయకులు బొజ్జ శ్రీను, పి ఎం జిల్లా సహాయ కార్యదర్శి పోలెపాక శ్రీనివాస్, పోలేపాక నగేష్, పోలేపాక శ్రీనివాస్,బత్తుల తిరుమలేష్,బత్తుల నందిర్, బత్తుల శ్రీనివాస్,ఇరుగు,శ్రీనివాస్ ఇరుగు రమేష్, బొజ్జ మల్లయ్య, పంతం మహేష్, పోలేపాక చరణ్, బత్తుల చంటి, రమేష్,బత్తుల సందీప్, సోమయ్య,నరేష్,అరవింద్, మల్లయ్య,లింగయ్య శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకులు బొజ్జ మారమ్మ, బత్తుల యల్లమ్మ, ఖమ్మం, అమరావతి, రార,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ లేకపోతే తెలంగాణాయే లేదు...

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

- దళిత బంధు సాహసోపేత పథకమంటూ వ్యాఖ్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాబాసాహెబ్ అంబేద్కర్ లేకపోతే తెలంగాణాయే లేదని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ పంజాగుట్ట కూడలిలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దమ్మున్న నేత అని చెప్పారు. కేసీఆర్ అమలు చేస్తున్న దళితబంధు.. సాహసోపేతమైన పథకమని కొనియాడారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. కొత్త పార్లమెంట్‌కు కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. పంజాగుట్ట కూడలికి అంబేద్కర్ పేరు పెడతామని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ముగ్గురు విద్యార్థుల ప్రాణం తీసిన ఈత సరదా

- గోదావరిఖనిలో విషాదఛాయలు



నవతెలంగాణ - గోదావరిఖని క్రైం

ముగ్గురు విద్యార్థుల నిండు ప్రాణాన్ని ఈత సరదా బలిగొంది. సమీప చెరువులోకి వెళ్లిన విద్యార్థులు నీట మునిగి ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూపోరటపల్లిలో శుక్రవారం జరిగింది. అంబేద్కర్ జయంతి నేపథ్యంలో విద్యాశాఖ పాఠశాలలకు సెలవు ప్రకటించింది. ఈ క్రమంలో న్యూపోరటపల్లికి చెందిన 7వ తరగతి విద్యార్థి సోయం ఉమా మహేష్(12), మామిడి విక్రం(13), 8వ తరగతి విద్యార్థి మేకల సాయి(13) సమీప ఇందిరమ్మ కాలనీ వద్ద గల మేడిపల్లి గ్రామ చెరువులో ఈతకొట్టేందుకు వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి ముగ్గురూ మృతిచెందారు. స్థానికులు వారిని బయటకు తీసి గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఘటనా స్థలాన్ని గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్, రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ సందర్శించి పరిశీలించారు. మృతుడు సోయం ఉమా మహేష్ తండ్రి సోయం జనార్దన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఓవైపు ఎండలు..మరోవైపు వానలు

- కుంటాలలో అత్యధికంగా 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- వచ్చే మూడ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఓవైపు ఎండలు మండిపోతుండగా...మరోవైపు అక్కడక్కడా వర్షాలు పడుతూ భిన్నమైన వాతావరణం నెలకొంది. శుక్రవారం రాష్ట్ర మంతటా 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కుంటాలలో అత్యధికంగా 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. 16 జిల్లాల్లో 43 డిగ్రీలకుపైగా, తొమ్మిది జిల్లాల్లో 42 డిగ్రీలకుపైగా, హైదరాబాద్ మినహా మిగతా జిల్లాల్లో 41 డిగ్రీలకుపైగా పగటి పూట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ పరిధిలోని ఖైరతాబాద్‌లో అత్యధికంగా 40.5 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. అయితే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని ఎక్కువ ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. ఈ మూడు జిల్లాల పరిధిలోనే శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల వరకు రాష్ట్రంలో 30కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో అత్యధికంగా 2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. చిరుజల్లులు పడ్డప్పటికీ ఉక్కపోత మాత్రం తీవ్రంగా ఉంది. రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయనీ, కొన్నిచోట్ల వడగండ్లు కూడా పడొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

దెబ్బతింటున్న రాజ్యాంగ సారం

ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనం

- ప్రత్యేక జాతీయ విధానం అమలుకు ఎన్డీఏ యత్నం
- సార్వభౌమాధికారం చేజారుతుంది
- అంబేద్కర్ జయంతి సందర్భంగా సెమినార్‌లో ఐవి రమణారావు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన 2014 నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ సారాన్ని క్రమేణా దెబ్బతీస్తున్నది.. ప్రత్యేక జాతీయ విధానం అమలుకు యత్నిస్తున్నది.. మోడీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీన పడుతున్నాయి" అని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఐవి రమణారావు ఆందోళన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖమ్మంలో బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే), జన విజ్ఞాన వేదిక (జేవీవీ), తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం మంచికంటి మీటింగ్ హాల్లో 'భారత రాజ్యాంగం - సవాళ్లు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవి రమణారావు మాట్లాడారు. ఎక్కడ అంబేద్కర్ నుంచి దూరంగా జరుగుతామో అక్కడ భారీ విగ్రహాలు వెలుస్తాయని అన్నారు. ఏదో ఒకరోజు రాజ్యాంగాన్ని మీరే వదులుకోవాల్సి వస్తుందేమో..! అన్న అంబేద్కర్ మాటలు ప్రస్తుత పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయనీ, 2014 తర్వాత ప్రజాస్వామ్య చిన్న భిన్నమైందని అన్నారు. ప్రతిపక్షాలు, న్యాయవ్యవస్థ, ప్రభుత్వ నిఘా సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని వాపోయారు.

బీజేపీ మద్దతుకు దూరం చేసుకొని యూపీఏ-2 అవినీతి ఊబిలో కూరుకుపోయిందని చెప్పారు. ఈ దశలో మోడీని చాంపియన్‌గా చూపించి ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో దేశంలో ఏకైక పార్టీగా బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు. రాజకీయ పార్టీల వెనుక మూల నిధుల్లో ప్రపంచంలోనే అతి సంపన్నమైన పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి బహుళ ఎన్నికల విధానాన్ని ఎత్తివేసేందుకు యత్నిస్తున్నదని చెప్పారు. రాజ్యాంగ అధికారాలను కుదించి వేసిందని, 2014లో అధికారంలోకి రాగానే ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారిని గవర్నర్లుగా నియమించిందని చెప్పారు. చివరికి బడుగుల సీనియర్ న్యాయమూర్తులు సైతం సుప్రీంకోర్టు కొలీజియంను నిర్వీర్యం చేయాలనే కుట్రలు కొనసాగుతున్నాయన్నారు. సీబీఐని బీజేపీ తేట కుక్కలా మార్చిందని విమర్శించారు. సెంట్రల్ విజిలెన్స్ సెల్ (సీవీసీ)ని సైతం అవినీతి మరకలు అంటించిన ఘనత మోడీ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ సైతం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

సార్వభౌమాధికారం ప్రజల చేతుల్లో నుంచి చేజారుతుందని ఖమ్మం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం ఇలా అన్నీ నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. అంబేద్కర్ విగ్రహాల కంటే ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్ళాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని చెప్పారు.

లౌకికతత్వాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం యత్నిస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. కార్పొరేట్లకు మేతలు వేస్తూ.. పేదలకు కోతలు పెడుతున్నారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తించాలన్నారు. బీవీకే జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో అంబేద్కర్ నాటక రచయిత దేవేంద్ర సైతం ఉపన్యసించారు, రూపస్ వందన సమర్పణగావించారు.

మూఢనమ్మకాలను పారద్రోలే సాధనం చదువే

- బీజేపీ పాలనలో శాస్త్రీయ విద్యావిధానానికి తూట్లు
- నూతన విద్యావిధానం ప్రమాదకరం :
- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు అందె సత్యం
- ఎస్వీకేలో మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం కోసం రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మూఢనమ్మకాలను సమర్థవంతంగా తిప్పికొట్టి పారద్రోలే సాధనం చదువేనని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు అందె సత్యం అన్నారు. వాటి నియంత్రణకు ప్రభుత్వం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అందె సత్యంతో పాటు పలువురు పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అందె సత్యం మాట్లాడుతూ...నేడు పాలకులు విగ్రహాలు పెట్టడంలో చూపుతున్న శ్రద్ధను ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చూపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలను మరింత పెంచేలా కేంద్రంలోని బీజేపీ ముందుకు పోతున్నదనీ, అందులో భాగంగానే శాస్త్రీయ విద్యావిధానానికి తూట్లు పొడుస్తూ నూతన విద్యావిధానం తీసుకొచ్చిందని విమర్శించారు. కుల వ్యవస్థను మరింత బలోపేతం చేసే ప్రయత్నంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ ఉన్నాయన్నారు. వెనుకబడిన సామాజిక తరగతులకు చదువు నిరాకరిస్తూ తిరుగుబాటు చేస్తారని అంబేద్కర్ ఆనాడే హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. మనదేశాన్ని సర్వనాశనం చేస్తూ ప్రయత్నిస్తున్న బీజేపీ ఆలోచనలను ఎక్కడికక్కడ తిప్పికొట్టడమే అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అన్నారు. సమాజాభివృద్ధికి మూఢ నమ్మకాలు పెద్ద అవరోధంగా మారాయని వాపోయారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం జేవీవీ మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ... అంబేద్కర్ జీవితాంతం కుల వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన క్రమాన్ని వివరించారు. కుల నిర్మూలన కోసం ఆయన చేసిన ప్రయత్నం లేదన్నారు. అందరికీ విద్య అందితేనే ప్రజల్లో చైతన్యం పెరుగుతుందన్నారు. మూఢనమ్మకాల నిర్మూలనా చట్టం కోసం మరింత పోరాటం చేయాల్సిన అవశ్యకతను నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో జేవీవీ కోశాధికారి వరప్రసాద్, కార్యదర్శి రాజా, సీనియర్ నాయకులు మాణిక్యం రావు, భీమేశ్, నరేందర్‌రెడ్డి, జేవీవీ హైదరాబాద్ నగర అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, కార్యదర్శి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రేపే మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

70,041 మంది విద్యార్థుల దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతిలో ప్రవేశం, ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాల కోసం ఆదివారం రాతపరీక్ష జరుగుతుంది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈనెల ఆరో తేదీ నుంచి ఎఫ్‌ఎంఎస్‌ఈ.. వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించామని వివరించారు. 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. ఆరో తరగతి ప్రవేశాల కోసం 40,137 మంది, ఏడో తరగతి కోసం 12,545 మంది, ఎనిమిదో తరగతి కోసం 9,998 మంది, తొమ్మిదో తరగతి కోసం 5,676 మంది, పదో తరగతి కోసం 1,685 మంది దరఖాస్తు చేశారని వివరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ నిబంధనలతోపాటు భౌతిక దూరాన్ని పాటించాలని సూచించారు.

సంపాదకీయం

రంజాన్ మాసంలో శుభ పరిణామాలు!

ఇరాన్, సిరియా ప్రతినిధులు సౌదీ అరేబియా గడ్డమీద అడుగుపెట్టటం, అదీ ఒకే రోజున కొద్ది నెలల క్రితం దుర్భలమైన, అసలు ఊహకే అందని అంశం. అలాంటిది జరిగిందని, ఇది కలా నిజమా అని అనేక మంది ఆశ్చర్యపోతున్నారు. నిజమే చైనా మధ్యవర్తిత్వంలో నెల రోజుల క్రితం ఇరాన్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ఒప్పందం ఊరికే

> వివిధ దేశాల్లో ఉన్న ఇజ్రాయెల్ బాధిత పాలస్తీనా హమస్ వంటి తిరుగుబాటు బృందాలు, శక్తులకు ఇటీవలి కాలంలో ఇరాన్ పెద్ద ఎత్తున అండదండగా ఉంది. సౌదీతో సర్దుబాటు కుదిరినందున రానున్న రోజుల్లో మరింతగా కేంద్రీకరించవచ్చు. దీనికి తోడు చైనా, రష్యా ప్రభావం పెరగటాన్ని అమెరికా సహించటం లేదు. సౌదీ-ఇరాన్ ఒప్పందాన్ని మొక్కుబడిగా మంచిదేగా అని వర్ణించింది. రానున్న రోజుల్లో ఏదో ఒక సాకు చూపి ఇజ్రాయెల్ ద్వారా మరిన్ని దాడులకు తెగబడినా ఆశ్చర్యం లేదు

ప్రకటనలకేనా ఒక్క అడుగైనా ముందుకు సాగుతుందా, ప్రచారానికే పరిమితం అంటూ పశ్చిమ దేశాల మీడియా అనుమానాలు, సందేహాలను కలిగిస్తూ కథనాలు రాసిన నేపథ్యంలో నెల రోజుల్లోగానే ఫలితాలను ఇస్తున్నట్లు కనిపించటం అరబ్బు, పశ్చిమాసియాలో శాంతిని కోరుకొనే వారికి సంతోషం పుల్లలు పెట్టేవారికి విషాదంగా మారటంలో ఆశ్చర్యం లేదు. అందునా ముస్లింలు ముఖ్యమైనదిగా భావించే రంజాన్ మాసంలో జరుగుతున్న సానుకూల పరిణామాలు సహజంగానే అమెరికా, దాని తొత్తు ఇజ్రాయెల్ ఇతర కొన్ని దేశాలకు రుచించటం లేదు. అందుకే కట్టుకథలను ప్రచారంలో పెట్టారు.

తమ ప్రతినిధి వర్గం రియాద్(సౌదీ అరేబియా రాజధాని) గడ్డ మీద అడుగుపెట్టినట్లు బుధవారంనాడు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఎర్ర సముద్ర తీర సౌదీ నగరమైన జెడ్డాకు పన్నెండు సంవత్సరాల తరువాత తొలిసారిగా సిరియా విదేశాంగ మంత్రి వచ్చినట్లు సౌదీ ప్రకటించింది. దీర్ఘకాలంగా కొనసాగుతున్న సిరియా, ఎమెన్ సంక్షోభ పరిష్కారానికి దోహదం చేసే పరిణామాలకు ఇది సంకేతంగా భావిస్తున్నారు. సౌదీ-సిరియా మంత్రులు సిరియా సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం కనుగొనే దిశగా చర్చలు జరిపారు. ఈ పరిణామం తిరిగి సిరియా అరబ్బు ప్రపంచంలోకి అడుగుపెట్టటంతో పాటు తటస్థ పాత్రను పోషిస్తుందని సౌదీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ఐక్యత, భద్రత, సిరియా భద్రత గురించి చర్చించటంతో పాటు ఇరుదేశాలు దౌత్య సంబంధాలతో పాటు విమాన సర్వీసులను కూడా పునరుద్ధరించాలని నిర్ణయించాయి. వచ్చే నెలలో జరిగే అరబ్ లీగ్ సమావేశానికి సిరియా అధినేత బషర్ అల్ అసాద్ రాకకు వీలు కల్పించేందుకు శుక్రవారంనాడు జెడ్డాలో లీగ్ ప్రతినిధుల సమావేశం జరగనుంది. దాని కంటే ముందే సిరియా మంత్రి సౌదీ వచ్చాడు. రియాద్‌లో ఇరాన్ రాయబార కార్యాలయంతో పాటు జెడ్డాలో కాన్సులేట్ జనరల్ ఏర్పాటు గురించి ఇరాన్ ప్రతినిధి వర్గం చర్చిస్తున్నది. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ తమ దేశ పర్యటనకు రావాలని సౌదీ ఆహ్వానం పంపింది. ఆ లోగా ఇవన్నీ పూర్తవుతాయి.



ఎమెన్ అంతర్యుద్ధంలో ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదార్లను అణిచేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఇతర దేశాలను కలుపుకొని సౌదీ అరేబియా మిలిటరీ జోక్యం చేసుకుంటున్నది. ఇప్పుడు దానికి కూడా తెరపడే పరిణామాలు జరుగుతున్నాయి. రాజధాని సనాతో సహా అత్యధిక ప్రాంతాలను తమ ఆధీనంలోకి తిరుగుబాటుదార్లు తెచ్చుకున్నారు. సౌదీ రాయబారి సనా వెళ్లి తిరుగుబాటుదార్లతో చర్చలు జరిపి పదవీచ్యుతు లైన పాలకులతో ఒక రాజకీయ పరిష్కారం కుదిర్చేందుకు చర్చలు జరుపుతారు. ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగిస్తున్న మిలిటరీ చర్యలను నిలిపివేసి తన ఆర్థిక వ్యవస్థను చక్కపరుచుకోవాలని సౌదీ నిర్ణయించుకుంది.

ఈ పరిణామాల పూర్వరంగంలో అమెరికా ఎత్తుగడలో భాగంగా ఇజ్రాయెల్ గత కొద్ది రోజులుగా సిరియా ఇతర ప్రాంతాల మీద దాడులకు దిగి రెచ్చగొడుతోంది. ఇటీవల సిరియాలో ఫిబ్రవరి ఆరున సంభవించిన భూకంప బాధితులకు ఇరాన్ పంపుతున్న సాయాన్ని మిలిటరీ పరికరాలు, ఆయుధాలు అందచేయటంగా పెద్ద ఎత్తున ప్రచారదాడికి దిగారు. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందన్నట్లుగా అలాంటి తప్పుడు పనులు చేయటంలో ఆరితేరిన వారి నుంచి ఇంతకంటే భిన్నంగా ఊహించలేం. దీన్ని సాకుగా చూపుతున్న ఇజ్రాయెల్ సిరియా లోని అలెప్పో విమానాశ్రయం, అల్‌దాబ్ వైమానిక కేంద్రంపై దాడులు కూడా జరిపింది. పశ్చిమాసియా, అరబ్బు ప్రాంతాల్లో జరుగుతున్న పరిణామాలు అమెరికాకు మింగుడు పడటం లేదు. వివిధ దేశాల్లో ఉన్న ఇజ్రాయెల్ బాధిత పాలస్తీనా హమస్ వంటి తిరుగుబాటు బృందాలు, శక్తులకు ఇటీవలి కాలంలో ఇరాన్ పెద్ద ఎత్తున అండదండగా ఉంది. సౌదీతో సర్దుబాటు కుదిరినందున రానున్న రోజుల్లో మరింతగా కేంద్రీకరించవచ్చు. దీనికి తోడు చైనా, రష్యా ప్రభావం పెరగటాన్ని అమెరికా సహించటం లేదు. సౌదీ-ఇరాన్ ఒప్పందాన్ని మొక్కుబడిగా మంచిదేగా అని వర్ణించింది. రానున్న రోజుల్లో ఏదో ఒక సాకు చూపి ఇజ్రాయెల్ ద్వారా మరిన్ని దాడులకు తెగబడినా ఆశ్చర్యం లేదు.

'అధునాతన సార్వత్రిక ఆరోగ్య సంరక్షణే పరిష్కారం'



డాక్టర్ కె.ఆర్. ఆంటొని

> జాతీయ ఆరోగ్య మిషన్ ఏకకాలంలో ఉమ్మడి కార్యాచరణతో పట్టుదలతో నిర్వహించదగినవి. పోషన్ అభియాన్, జాతీయ ఆహార భద్రత, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, నీటి పరిశుభ్రత, సర్వశిక్షా అభియాన్ మొదలైనవి. పూర్తిగా పన్నుల నిధులతో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణకు మెరుగైన నమూనాగా ఉన్నది. కానీ, ఆయుష్మాన్ భారత్, జన ఆరోగ్య బీమా యోజన ఆవిధానాన్ని దెబ్బ తీస్తున్నది.

భారత రాజ్యాంగం జీవించే హక్కుకు హామీ ఇచ్చినట్లుగా, ఆరోగ్యాన్ని ప్రాథమికమైన మానవ హక్కుగా మనం నమ్ముతున్నామా? దీనికి భిన్నంగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యం విషయంలో ఇచ్చిన నిర్వచనాన్ని నమ్ముతున్నామా? ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం, ఆరోగ్యం అంటే సంపూర్ణ మైన, మానసిక, సామాజిక శ్రేయస్సు, శారీరక దారుఢ్యానికి మించిన ఆనందం, వ్యాధులు, అంగవైకల్యం లేకపోవడం. దీనర్థమేమంటే, ఆరోగ్యానికి సంబంధించి మౌలిక మైన సమస్యలను(నిర్ణయాకాలను) పరిష్కరించకుండా, మనం ఆరోగ్యాన్ని, దాని విస్తృతమైన నిర్వచనంలో పరిష్కరించలేం. వైద్య ఆరోగ్య శాఖలకు అతీతంగా, స్త్రీ శిశు అభివృద్ధి, ఆహార, పోషక, వ్యవసాయంతోపాటు, పశుసంవర్ధక, పౌర సరఫరాలు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, సాంఘికసంక్షేమం, గిరిజనాభివృద్ధి, విద్య, అటవీశాఖల పరస్పర సహకారంతో కూడిన, సమగ్రమైన, ప్రమాణాలు కలిగిన ఆరోగ్య విధానాన్ని రూపొందించవలసి ఉంది.

1977లో హాఫ్ డాన్ మహ్లెర్ చే ప్రతిపాదించబడి, ప్రపంచ ఆరోగ్య సంస్థచే ఆమోదించబడిన,2000 వరకు అందరికీ ఆరోగ్యం అనే నినాదాన్ని మనందరం అంగీకరించాం. "అందరికీ ఆరోగ్యం" అనే నినాదంలో స్వాభావికమైన, లోతైన అంతరార్థం ఉన్నది. ఈ నినాదం సార్వజనీనమైనది కనుక, ఎవరూ వ్యతిరేకించరు. ఎందువల్లనంటే, ఆర్థిక స్థితిగతులను బట్టి ఎవరూ, ఎలాంటి వివక్షతకు గురికారు. లింగ, జాతి, పుట్టిన ప్రదేశం, చెల్లించగలిగిన సామర్థ్యం, స్తోమతను బట్టి గానీ, మరే ఇతర కారణాల రీత్యా ఎవరూ ఆరోగ్య సేవల నుండి తిరస్కరించబడరు. 1977 నాటికే, సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ పథకం సూచించబడింది. భారత దేశం తన జాతీయ ఆరోగ్య విధానం 1983, ద్వారా అందరికీ ఆరోగ్యం అనే 2000 లక్ష్యానికి తనకు తాను కట్టుబడి ఉంది.

జనాభా యొక్క, పాలక ప్రభుత్వం యొక్క పాక్షికమైన కవరేజ్, ఆరోగ్య సంరక్షణ కోసం ఎప్పుడు, ఎక్కడ లభిస్తుంది.1978 ఆల్మా ఆటాలో, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణపై జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పౌరులందరి కనీస సంరక్షణ కోసం 8భాగాలతో కూడిన జాబితా ఇచ్చింది. ఇది అన్ని ఆరోగ్య ప్రోత్సాహక కార్యక్రమాలను తప్పనిసరి చేసింది. ఆరోగ్య చర్యలను ప్రోత్సహించడానికి టీకాలు వేయడంతో సహా, వ్యాధి నిరోధక చర్యలను, స్వల్ప వ్యాధులు, యాక్సిడెంట్స్ లాంటి వాటికి, ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా పేదవారికి, ప్రభుత్వ వనరులను ఉపయోగించి ఉచితంగా వైద్యం అందించాలని ఆదేశించింది. అంటువ్యాధులు కాని వ్యాధులు, దీర్ఘకాలికవ్యాధులు, మానసిక రోగాలతో సహా, వాటి పరిశోధనలు, వైద్యం, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ నుండి మినహాయించబడింది. ప్రాథమిక సెకండరీ, తృతీయ ఆరోగ్య సంరక్షణలు అవసరమైనప్పుడు అది తక్కువ సంఖ్యలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలల నుండి గాని, తన స్వంత ఖర్చులతో, ప్రయివేటు రంగంలోని వైద్యశాలలకు చెల్లించి, వైద్యం చేయించుకునే విధానాన్ని ఆయా వ్యక్తులకే వదిలివేసింది.

ప్రభుత్వంచే నిర్వహించబడే వైద్యశాలలు పేదల అవసరానికి అనుగుణంగా తగినన్ని లేవు. (దోపిడీ ఆధారిత, ప్రయివేటు వైద్యానికి పేదలు చెల్లించే స్తోమత లేదు) ద్వితీయ, తృతీయ రక్షణ నుండి ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడం వల్ల ఎలాంటి నియంత్రణలు పాటించకుండా, లాభాలను ఆర్జించే ఆధిపత్య ప్రయివేటు రంగాలకు భరోసా కల్పించింది. ఆరోగ్య బీమా రంగాలను సంతోష పర్చడమేకాక, ఆయా రంగాలు విపరీతంగా అభివృద్ధి చెందేందుకు దోహద పడింది. ఇది ద్వితీయ, తృతీయ స్థాయిలలో, ప్రాథమిక, సంస్థాగత నిపుణుల మధ్య వైరుధ్యాలను సృష్టించింది.

పేదలకు కూడా దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమిస్తాయని, అసంక్రమిత వ్యాధులు, హృదయ సంబంధమైన, నరాలకు సంబంధించిన, మానసిక, జీవక్రియ ఇబ్బందులు, వీటితో పాటుగా పరిశోధనల అవసరాలను గుర్తించి, ఉపరితల ప్రాథమిక ఆరోగ్య సంస్థల నిర్వహణ తోపాటు, సమగ్రమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను నిర్వచించటం జరిగింది. 2013లో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా ఒక సహేతుకమైన నిర్ణయంతో, ఇది కార్యరూపం దాల్చింది. గత శతాబ్దం రెండో భాగంలో ఆరోగ్య, సంరక్షణ కేంద్రాల ద్వారా సమగ్రమైన ప్రాథమిక కేంద్రాలను నమోనాగా అమలు చేయడానికి కార్యాచరణ రూపొందించబడింది.

> ప్రభుత్వంచే నిర్వహించబడే వైద్యశాలలు పేదల అవసరానికి అనుగుణంగా తగినన్ని లేవు. (దోపిడీ ఆధారిత, ప్రయివేటు వైద్యానికి పేదలు చెల్లించే స్తోమత లేదు) ద్వితీయ, తృతీయ రక్షణ నుండి ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడంవల్ల ఎలాంటి నియంత్రణలు పాటించకుండా, లాభాలను ఆర్జించే ఆధిపత్య ప్రయివేటు రంగాలకు భరోసా కల్పించింది. ఆరోగ్య బీమా రంగాలను సంతోష పర్చడమేకాక, ఆయా రంగాలు విపరీతంగా అభివృద్ధి చెందేందుకు దోహద పడింది. ఇది ద్వితీయ, తృతీయ స్థాయిలలో, ప్రాథమిక, సంస్థాగత నిపుణుల మధ్య వైరుధ్యాలను సృష్టించింది.

ప్రతి వ్యక్తికి ఆరోగ్యాన్ని (స్వస్థత) పొందే హక్కుతో పాటు, వైద్యం అందక ఎవరూ ఎలాంటి ఆరోగ్య సమస్యలతోగానీ, వైకల్యంతోగానీ మరణించకూడదు. ఆ హక్కు ప్రజారోగ్య వ్యవస్థలో వ్యక్తివాదం ద్వారా మాత్రమే హామీ ఇవ్వబడుతుంది. యూహెచ్‌సీ నూతన ప్రపంచ విధానం ప్రకారం ఎవరూ కూడా లెక్కించబడకుండా ఉండడంగాని, అశ్రద్ధగా వదిలివేయడంగాని జరగరాదు.

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను గూర్చి ఆల్మా ఆటా ప్రకటనను, ఒక అందమైన భవనం యొక్క గత



భావనలుగా వదిలివేయాలి. యూహెచ్‌సీ అనే నూతన భావనలతో మనం ముందుకు కొనసాగాలి. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యూహెచ్‌సీ సమన్వయంతో, అవసరమైన వారికి ఎలాంటి వివక్ష లేకుండా ఆరోగ్యాన్ని అందుబాటులోకి తేవాలి.

సార్వత్రిక ఆరోగ్య సంక్షేమ నినాదం మోసపూరితమైనది కాబట్టి, దాని నుండి దూరంగా ఉండాలి. ఎందువల్లనంటే, ఇది దాని అమలులో, సారవత్రికమైనదికాదు, తన సేవల అమలులో సమగ్రమైనది కూడాకాదు. దాని ఆర్థిక వ్యవహారాలనేవి, వ్యక్తి లేక రాష్ట్రం ద్వారా చెల్లించే బీమా ప్రీమియంల షరతులకు లోబడి ఉంటుంది. కాబట్టి స్తోమతనుబట్టి అందరికీ అందుబాటులో ఉండటాన్ని గురించి ఎలాంటి హామీ ఇవ్వదు. 2004-2010 కాలంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు, లాక్ ఫెల్లార్ ఫౌండేషన్‌కు లొంగి ఉండాల్సింది కాదు. మార్కెట్ అనుకూల సంస్కరణల మార్గదర్శకాలతో, రాష్ట్ర నియంత్రణలను తగ్గించడం, ఆర్థిక రహిత సేవా కవరేజ్ ఎంపిక వంటి సర్దుబాట్లు జరిగాయి. ఇది అందరికీ ఆరోగ్యం అనే భావన నుంచి వెనక్కు తీసుకు వెళ్తుంది. యూహెచ్‌సీ భావనను పలుచన చేస్తుంది. దీనిలో ఓదార్పు ఏమంటే 2011లో ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ చేసిన తీర్మానం. ఆరోగ్య రంగానికి ఆయా దేశాలు సమయానుకూలంగా, ఆర్థిక సహకారం అందించాలని, వైద్యం కోసం జేబు ఖర్చులు తగ్గించాలని, కుటుంబ పేదరికానికి దారితీసే ఆరోగ్య విపత్తుల ఖర్చులు తగ్గించాలని కోరింది.

2018 సంవత్సరపు ఆస్తానా ప్రకటన, ప్రయివేటు రంగంతో భాగస్వామ్యం కోసం పిలుపు నిచ్చింది. అయితే, ఆల్కహాల్, పొగాకు, రసాయనికంగా ప్రాసెస్ చేయబడిన పదార్థాలు, వాణిజ్య ప్రయివేటు రంగం వల్ల ఏర్పడిన పారిశ్రామిక, ఆటోమొబైల్ కాలుష్యం స్థిరపడింది. అదేవిధంగా పేద దేశాలు ఘోరంగా విఫలమవుతాయి లేక ఆ దేశాలు ప్రయివేటు రంగ నియంత్రణకు ఇష్టపడవు. ఇది పేదరికం, నిరుద్యోగం, పేదల జీవనోపాధిని గురించి ఎన్నడూ ప్రస్తావించదు. నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, యూహెచ్‌సీకి మూలస్తంభంగా ప్రశంసించింది. కాని, విస్తృతమైన యూహెచ్‌సీని నిర్లక్ష్యం చేసింది.

2012లో నిర్వహించబడిన బీజింగ్ ఆరోగ్య విధానాల పరిశోధనా సమావేశం, ప్రపంచ వ్యాప్తంగా, ఆరోగ్య వ్యవస్థల భావనను ఆమోదించింది. దీని ఉద్దేశ్యమేమంటే... వివిధ రంగాల, విస్తృత నోడల్ వ్యవస్థ, వృత్తి సంబంధమైన, నైపుణ్యంతో కూడిన వైద్య విధానాలతో, సమగ్రమైన సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను అందించడానికి, వివిధరకాల నైపుణ్యం గల సిబ్బందితో కూడిన ఏర్పాట్లు అవసరమని భావించింది.

జాతీయ ఆరోగ్య మిషన్ ఏకకాలంలో ఉమ్మడి కార్యాచరణతో పట్టుదలతో నిర్వహించదగినవి. పోషన్ అభియాన్, జాతీయ ఆహార భద్రత, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, నీటి పరిశుభ్రత, సర్వశిక్షా అభియాన్ మొదలైనవి. పూర్తిగా పన్నుల నిధులతో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణకు మెరుగైన నమూనాగా ఉన్నది. కానీ, ఆయుష్మాన్ భారత్, జన ఆరోగ్య బీమా యోజన ఆవిధానాన్ని దెబ్బ తీస్తున్నది.

- అనువాదం: వీరభద్రరావు మల్లెంపాటి,
9490300333



విగ్రహాలు సరే... వారి ఆశయాల మాటేంటి!?

అజంతా ఎల్లోరా గుహల నుంచి దిల్వారా టెంపుల్ వరకు, తాజ్‌మహల్ నుంచి మధుర మీనాక్షి ఆలయం వరకూ మనదేశంలో నిర్మాణాలకు కొదవ లేదు. అయితే, ఈ దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వ పాలకులు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాధినేతలు, ధార్మిక సంస్థలు వివిధ విగ్రహాలు నిర్మిస్తూ ప్రజల దృష్టినే కాదు, ప్రపంచం దృష్టిని కూడా ఇటు వైపు మళ్ళిస్తున్నారు. విగ్రహాలు ఆవిష్కరిస్తూ వారి ఆశయాలతో, సిద్ధాంతాలతో పాలన అందిస్తామని చెబుతున్న పాలకులు వారు చెప్పేమాటలకు చేసే పనులకు మాత్రం పొంతన కుదరడం లేదు. వాస్తవానికి విగ్రహాలను పెట్టడం వల్ల ప్రజల బతుకులు మారుతాయా? వారి సంక్షేమం, భద్రత, ఉపాధి కోసం తీసుకుంటున్న చర్యలేవి? ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఓట్ల, సీట్ల రాజకీయాల కోసం మహనీయుల పేర్లను వాడుకోవడం ఎంతమాత్రం సరికాదు.

గుజరాత్ రాష్ట్రంలో నర్మదా నది సమీపంలో ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం సుమారు రూ.3వేల కోట్లతో 597అడుగులతో స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి 562 సంస్థానాలుగా ఉన్న భారతదేశాన్ని తన మాటలు, క్రియల ద్వారా భారతదేశాన్ని ఏకం చేసిన వ్యక్తిగా పటేల్ నిలిచాడు. అందుచేతనే 'స్టాట్యు ఆఫ్ యూనిటీ' పేరుతో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఆయన ఆశయాలు 'ఐక్యత' అనే భావన నేటి పాలకులు ఏమేరకు అమలు చేస్తున్నారనేదే ప్రశ్న? ఓట్లు కోసం ప్రజలను మతం, కులం, భాష పేర్లతో విభజిస్తూ అధికారం చేజిక్కించుకుంటున్నారే తప్ప ఆశయసాధనకు పాటుపడేవారే లేరు. ఎన్ఆర్‌సీ, సీఏఏ వంటి కొత్త చట్టాలతో సిద్ధంగా ఉంటూ ప్రజలను విభజన చేయడానికి సిద్ధపడుతూ, సమైక్యతకు సస్తి పలికే పనిలో ఉంటున్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన ఇదేనా?

కర్నాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరులో 108అడుగుల ఎత్తు, 218 టన్నుల బరువు కలిగిన నవీన బెంగుళూరు నిర్మాతగా సంఘ సంస్కర్తగా, వాటర్ రిజర్వాయర్ నిర్మాణాలకు ఆద్యుడుగా పేరుగాంచిన 'కెంప గౌడ' విగ్రహాన్ని ఆవిష్కరించారు. అయితే, ఆరోజుల్లో మోరస్ ఒక్కలిగాస్ వర్గంలో ఉన్న ఆడపిల్లల ఎడమ చేయి చివరి రెండు వేళ్లను నరికి (తొలగించే) అమానుష ఆచారాన్ని తొలగించిన సంఘసంస్కర్తగా 'కెంపగౌడ' పేరుగాంచగా, మరి నేడు అదే ప్రాంతంలో హిజాబ్ ధరించే విషయంలో వివక్షతలు రేపుతూ మహిళలు చదువుకు దూరం చేసే పనిలో కొంతమంది ఉండటం గమనార్హం. పాలకులు కూడా మతపరమైన అంశాల్లో పరోక్షంగా కొమ్ముకాస్తున్న తీరు హాస్యాస్పదం. మత సామరస్యానికి భంగం కలిగించడంతో పాటు విద్యా సిలబస్‌లో మతపరమైన అంశాలను ప్రమోట్ చేయడం ద్వారా ఈ సంఘసంస్కర్త కెంపగౌడ ఆశయాలను ఈ పాలకులు ఏమి పాటిస్తునట్లు?



ఐ. ప్రసాదరావు

ఇక రాజస్థాన్‌లోని పాలీ ప్రాంతంలో 151అడుగుల ఎత్తు, 8లోహాలతో తయారు చేసిన జైన ఆచార్య శ్రీ విజయ్ వల్లభ సురేష్వర్ జీ మహరాజ్' విగ్రహాన్ని "స్టాట్యు ఆఫ్ పీస్" పేరుతో నిర్మించి, ఆవిష్కరణ చేశారు. ఈ ఆచార్యుడు మహాత్మా గాంధీ చేస్తున్న అహింసా స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు ఇస్తూ, దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధికి కృషి చేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు విద్య కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారు. మరి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించిన పాలకులు విద్యను కమిర్షలైజేషన్, కమ్యూనైలేజేషన్, కార్పొరేటీకరణ చేస్తున్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు అరకొరగా చేయుట గమనార్హం. విద్యలో మతపరమైన అంశాలు జోడిస్తూ అంతరాలను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం? ముఖ్యంగా చరిత్రను తిరగరాసే పనిలో పడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో నేటి పాలకులు ఈ విగ్రహ వ్యక్తుల ఆశయాలకు విరుద్ధంగా పయనిస్తూ, పైకి మాత్రం షో చేస్తూ పాలన చేయడం గమనార్హం.


ఇక తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నేటి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రపంచంలోనే ఎత్తయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. 125అడుగుల ఎత్తు, రూ.146 కోట్లతో నిర్మించారు. 'స్టాట్యు ఆఫ్ నాలెడ్జ్'గా పిలవవచ్చు. ప్రపంచంలోనే అత్యంత మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ ఈ దేశంలో కుల వివక్షత పూర్తిగా నశించాలని ఆశించాడు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం ద్వారా అనేక రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించాడు. అయినా సరే నేటికీ సమాజంలో 65శాతం పైబడి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు వర్గాలకు చెందిన ప్రజలు అనేక విషయాలలో వెనుకబడి ఉన్నారు.

స్వాతంత్ర్యం సాధించి 75సంవత్సరాలు పూర్తి అయినా, రాజ్యాంగం అమలులోకి వచ్చి 72సంవత్సరాలు కావస్తున్నా అందరికీ విద్య, వైద్యం అందుబాటులో లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మహానుభావులు విగ్రహాలు నిర్మించి, ఆవిష్కరించి షాజహాన్ చక్రవర్తివలే చరిత్ర పుటల్లో పేర్లు లిఖించుకోవడం తప్ప, సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏమి చేస్తున్నారో నేటి పాలకులు సమాధానం చెప్పాలి? ఓవైపు ధరల పెరుగుదల, నిరుద్యోగం, వివక్షతలు, ఆర్థిక అసమానతలు, బాలకార్మికులు, బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు, పనిగంటలు పెంపు, పోషకాహార లోపం, అనారోగ్యాలు, హత్యలు, ఆత్మహత్యలు, నకిలీ దందా, కాలుష్యాలు, అవినీతి, అభ్రతా భావం లాంటి సమస్యలతో నేటి ప్రజలు సతమతం అవుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాలు చూపి ప్రజల రక్షణకు చర్యలు తీసుకుంటూ ప్రజల అభివృద్ధి చేసినప్పుడే విగ్రహాల్లో ఉన్న మహనీయుల ఆశయాలు నెరవేరుతాయి.

గాంధీజీని, మొఘలుల చరిత్ర ఎందుకు తొలగిస్తున్నారు?


> భారతీయ సంస్కృతి భిన్నత్వంతో రూపుదిద్దుకుంది. ఆర్యులు, పర్షియన్లు, గ్రీకులు, అరబ్బులు, ఇండో-పార్థియన్లు వంటి వివిధ రకాల ప్రజలను కలుపుకొని భారతీయ సమాజం అభివృద్ధి చెందింది. హిందూత్వ వాదులతో పాటుగా మతతత్వ జాతీయవాదులను ఎదుర్కోవాలంటే... భిన్నత్వంలో ఏకత్వం నిండిన భారతీయ సంస్కృతికి సంబంధించిన చరిత్ర పాఠాలను రూపొందించడం ఎంతైనా అవసరం. చారిత్రిక అభివృద్ధి క్రమంలో ఏర్పడిన అన్ని ఉత్తమ సంప్రదాయాలను మనం ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది.

భారత స్వాతంత్ర్య పోరాటానికి సంఘ్ పరివార్ దూరంగా ఉంది. అందువల్ల, బహుళత్వాన్ని నొక్కి చెప్పే జాతీయవాద అభిప్రాయాలను కూడా వారు అంగీకరించరు. దీనికి సంబంధించిన చరిత్ర పాఠాలను చెరిపివేయడం, వక్రీకరించడం అనేది సంఘ్ పరివార్ ముఖ్యమైన రాజకీయ ఎజెండాగా మారింది. విద్య కాషాయీకరణ చేసినట్లయితే, దేశంలోని అన్ని అంశాలను మతతత్వంతో నింపవచ్చునన్న ఉద్దేశంతోనే సంఘ్‌పరివార్ విద్యారంగంలోకి చొరబడుతోంది. ఇందులో భాగంగానే మొఘలుల చరిత్రను, గాంధీజీ లౌకిక విధానాన్ని ఇటీవల ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాల నుంచి తొలగించారు. దీనికి కొనసాగింపుగా గుజరాత్ మారణహోమం, దళితులపై సాగిన హింస వంటి అంశాలనూ పాఠ్యాంశాల నుంచి తీసివేశారు. భారతదేశాన్ని బ్రిటిష్ వారు పాలించిన సమయంలో జేమ్స్ మిల్ భారతదేశ చరిత్రను హిందూ కాలం, ఇస్లామిక్ కాలం బ్రిటిష్ కాలంగా వర్గీకరించాడు. సంఘ్ పరివార్ కూడా దీన్నే అనుసరించింది. ఈ వలసవాద చరిత్ర పాఠాన్ని జవహర్‌లాల్ నెహ్రూ తన ప్రసిద్ధ పుస్తకం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో బహిర్గతం చేశారు.



పి. దినేశన్

మతతత్వం, మత విశ్వాసం అనేవి రెండు వేర్వేరు అంశాలు. మతతత్వం అనేది రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఉపయోగించుకునే మార్గం. హిందువులు ముందుకు తెచ్చింది సంఘ్ పరివార్ హిందుత్వ దృక్పథాన్ని కాదు. స్వామి వివేకానంద 1893లో చికాగో ప్రసంగం ద్వారా భారతదేశంలోని హిందూ మత సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పారన్నాడు. వాస్తవానికి ఆయన ప్రసంగం ఇలా సాగింది... "సహనాన్ని, సార్వత్రిక ఆమోదాన్ని ప్రపంచానికి ప్రబోధించిన మతాన్ని అనుసరించినందుకు నేను గర్విస్తున్నాను. మేము సార్వత్రిక సహనాన్ని విశ్వసించడమే కాకుండా, ప్రపంచంలోని అన్ని మతాలు, శరణార్థులకు నా దేశం ఆశ్రయం ఇచ్చిందని చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను" అన్నాడు. ఆ ప్రసంగంలోనే మత మౌఢ్యం మనిషికి అతి పెద్ద శత్రువు అని, అయితే మతోన్మాదం అంతకన్నా దారుణమైనదని గుర్తుచేశాడు. ప్రకృతి భిన్నత్వంలో ఏకత్వాన్ని నిర్దేశించిందని, హిందువులు దీనిని అంగీకరించారని వివేకానంద చెప్పారు. హిందువుకే మోక్షం ఉందని, మరెవరికీ లేదని సంస్కృత శ్లోకాల్లో ఎక్కడైనా ఉందా? అని వివేకానంద సవాలు విసిరాడు. గాంధీ కూడా ఇటువంటి మార్గాన్నే అనుస రించాడు. ప్రార్థనా సమయంలో ఆయనకు గీత, ఖురాన్, బైబిల్ తప్పనిసరి. ఈ విధానా నికి భయపడిన హిందుత్వ శక్తులు ఆయనను తుపాకీతో కాల్చిచంపాయి. హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి గాంధీజీ జీవితం గొప్ప ఉదాహరణ. అందుకే గాంధీజీ జ్ఞాపకాలను ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల నుంచి తొలగిస్తున్నారు. హిందూయిజానికి సంబంధించి వివేకానందుడు, గాంధీజీ ప్రతిపాదించిన అభిప్రాయాలను, విశ్వాసాలను మార్చి "హూ ఈజ్ ఎ హిందువు?" అనే పుస్తకంలో (1920) సావర్కర్ హిందూత్వ రాజకీయ పాఠాలను పరిచయం చేశాడు. గాంధీజీకి, సావర్కర్‌కి మధ్య హిందూ మతావలంభకునికి పచ్చి హిందూ త్వవాదికి ఉన్నంత తేడా ఉంది. భారతదేశ సహనశీలతను కొనియాడుతూ వివేకానంద చికాగోలో ప్రసంగించాడు. మొఘల్ కాలం... సంఘ్ పరివార్ ప్రచారం చేసిన మత ద్వేషం, మతపరమైన హింసల కాలం మాత్రమే కాదు కాబట్టి వివేకానంద అటువంటి వివరణ ఇవ్వగలిగాడు. 1556 నుండి 1605 వరకు పాలించిన అక్బర్ అన్ని మతాలను కలిపి ఉంచడానికి, రాజ్య నిర్మాణంలో మతపరమైన జోక్యాన్ని తొలగించడానికి కృషి చేశాడు. ఐరోపాలో బ్రూనో వంటి అనేక మందిని మత పరమైన విచారణ పేరుతో చిత్రహింసలకు గురిచేసి సజీవదహనం చేశారు. ఆ సమయంలో అక్బర్ భారతదేశంలో అందరికీ శాంతిని అందించేందుకు గాను 'సుల్-హి-కుల్' విధానాన్ని అమలు చేశాడు.



ఎన్‌సిఇఆర్‌టి నుండి తొలగించబడిన మొఘలుల కాలం భారతదేశంలో పురోభివృద్ధి సాధించబడిన కాలమని మర్చిపోకూడదు. దేశీయోత్పత్తి (జీడీపీ) 25శాతం పెరిగిన సమయం అది. ఈ ఆర్థిక వృద్ధే యూరోపియన్ శక్తులను భారతదేశం వైపు ఆకర్షించింది. అక్బర్ భారతదేశంలోని అన్ని మతాల సామరస్యాన్ని నిలబెట్టాడు. ప్రధాన స్రవంతి హిందూ మతాన్ని, సూఫీతో సహా ఇస్లాంలోని ఇతర శాఖలను, మతాలను ఆదరించాడు. ఈ విధమైన బహుళత్వ సంప్రదాయాలను అంగీకరించని సంఘ్ పరివార్ మొఘలుల కాలాన్ని పాఠ్యపుస్తకాల నుంచి తొలగిస్తోంది. మొఘల్ రాజులు భారతదేశాన్ని తమ సొంత భూమిగా భావించారు. భారతీయ సంస్కృతిలో ఏర్పడిన ప్రతిదీ వారి వారసత్వంలో భాగంగా వచ్చినదే. అక్బర్ ఆస్థానంలో 100,000 శ్లోకాలతో కూడిన మహాభారతం పర్షియన్ భాషలోకి అనువదించబడింది. అలా మహాభారత ప్రపంచ యాత్ర మొదలైంది. అక్బర్ ఆస్థానంలో యువరాజులకు మహాభారతంలోని శాంతి పర్వాన్ని బోధించేవారు. ముస్లిం పఠాన్ రాజుల కాలంలో మహాభారతం స్థానిక భాషలోకి అనువదించబడింది. ఉపనిషత్తులను పర్షియన్ భాషలోకి అనువదించి ప్రపంచానికి అందించింది మొఘల్ యువ రాజు దారా సుకోవ్. మొఘల్ రాజుల దగ్గర సైన్యాధిపతులు, మంత్రులుగా పనిచేసిన వారందరూ హిందువులే. జహంగీర్, షాజహాన్ రాజపుత్ర స్త్రీలకు జన్మించిన వారే. 1857లో స్వాతంత్ర్య సమరం మొదటి దశలో మొఘల్ రాజు బహదూర్ షా భారత చక్రవర్తిగా ప్రతిష్టించబడే నాటికి మొఘలులు అనుసరిస్తున్న విధానం ఇది. మొఘల్ పాలకులలో అనేక మంది జీవితాలు పరిపాలన, త్యాగం, ప్రేమ వంటి అనేక అధ్యాయాలతో నిండి ఉన్నాయి.

మొఘలుల కాలంలో శక్తిమంతులైన స్త్రీలు అనేకమంది ఉన్నారు. సూరత్ ఓడరేవుపై ఆధిపత్యం సంపాదించిన జహనారా బేగం వారిలో ఒకరు. హుమాయున్‌కు ప్రియమైన భార్య, అక్బర్‌కు తల్లి అయిన హమీదా బాను బేగం, జహంగీర్ కోసం రాజ్యాన్ని పరిపాలించిన నూర్జహాన్‌లకు కూడా చరిత్రలో సుస్థిరమైన స్థానం ఉంది. సంఘ్ పరివార్ చేస్తున్న ప్రచారానికి భిన్నమైనది ఔరంగజేబు చరిత్ర. ఆయన ఖురాన్, ఇతర గ్రంథాల ప్రతులను తయారు చేయడం ద్వారా వచ్చే ఆదాయంతో జీవించాడు. ఆయన చివరి యుద్ధం గోల్కొండ సుల్తాన్‌తో జరిగింది. సుదీర్ఘ యుద్ధంతో గోల్కొండను జయించాడు. శివాజీ, ఔరంగజేబు మధ్య జరిగిన యుద్ధాలు మాత్రం ప్రచారంలో ఉన్నాయి. ఔరంగజేబు గోల్కొండలో చేసినటువంటి యుద్ధాలను వలసవాదులు దాచిపెట్టారు. రాజుల చరిత్రలో అధి కారం కోసం నిత్యం పోటీ ఉండేది. అన్నదమ్ముల మధ్య, తండ్రీకొడుకుల మధ్య, రాజుల మధ్య ఘర్షణలు జరిగాయి. వాటిని మత విద్వేషాలుగా చిత్రించడాన్ని మనం తిరస్కరించాలి. జాత్యహంకారి హిట్లర్‌ను చరిత్ర చెత్తబుట్టలో పడేసిన సంగతి మర్చిపోవద్దు.

భారతీయ సంస్కృతి భిన్నత్వంతో రూపుదిద్దుకుంది. ఆర్యులు, పర్షియన్లు, గ్రీకులు, అరబ్బులు, ఇండో-పార్థియన్లు వంటి వివిధ రకాల ప్రజలను కలుపుకొని భారతీయ సమాజం అభివృద్ధి చెందింది. హిందూత్వ వాదులతో పాటుగా మతతత్వ జాతీయవాదులను ఎదుర్కోవాలంటే... భిన్నత్వంలో ఏకత్వం నిండిన భారతీయ సంస్కృతికి సంబంధించిన చరిత్ర పాఠాలను రూపొందించడం ఎంతైనా అవసరం. చారిత్రిక అభివృద్ధి క్రమంలో ఏర్పడిన అన్ని ఉత్తమ సంప్రదాయాలను మనం ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది.

సీపీఐ ప్రజా పోరుయాత్రకు స్వాగతం పలికిన సీపీఐ(ఎం), టీఆర్ఎస్

నవతెలంగాణ-తల్లాడ

సిపిఐ ప్రజాపోరు యాత్రకు తల్లాడలో శుక్రవారం సాయంత్రం సిపిఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. రింగ్ రోడ్డు సెంటర్లో శ్రావణ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఐ కేంద్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోట్ల ప్రసాద్ మాట్లాడుతూ లౌకికవాదం ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకటలాల్, సిపిఎం మండల కార్యదర్శి అయినాల్ రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, సేలం పకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం...జనస్వరం

www.praja.khammam@gmail.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఖమ్మం

5

శనివారం 15 ఏప్రిల్ 2023

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఉరేసుకొని ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండల పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన విజయ్‌కుమార్, పద్మ(28) దంపతులు కొంతకాలంగా మండల పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంత కాలంగా విజయకుమార్ తన భార్య పద్మను వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ విషయమై పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ కూడా చేశారు.అయినా విజయకుమార్ ప్రవర్తనలో మార్పు రాలేదు. భర్త వేధింపులు తాళలేక పద్మ శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సంఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో న్యూలక్ష్మీపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలు మరమ్మతులు ఉన్నందున శనివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్న దని ఆ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్తు వినియోగ దారులు గమనించాలని ఆయన పేర్కొన్నారు.



చీమలపాడు బాధితులకు ఎమ్మెల్యే రాములునాయక్ సాయం

నవతెలంగాణ-వైరా

కారేపల్లి మండలం చీమల పాడు గ్రామంలో అగ్ని ప్రమాదం ఘటన జరిగినప్పటి నుండి వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మృతుల కుటుంబాలను, క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించటం, తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. గురువారం ఎమ్మెల్సీ తాతా మధు, తన కుమారుడు ఇన్కమ్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ లావుడియా జీవన్‌లాల్ స్థానిక నాయకత్వంతో కలిసి చీమలపాడు వెళ్లి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు అందజేశారు. శుక్రవారం ఖమ్మం వెళ్లి సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నవీన్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఎమ్మెల్యే రాములు నాయక్ ముందుగా ప్రకటించినట్లుగా లక్ష రూపాయలను క్షతగాత్రుడైన నవీన్ కు అందజేశారు. ఆయన వెంట క్యాంపు కార్యాలయ సిబ్బంది ఉన్నారు

సీపీఐ(ఎం) ప్రాథమిక సభ్యత్వం నుంచి ఉమ్మనేని రవి తొలగింపు

నవతెలంగాణ - బోనకల్

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉమ్మనేని రవిని సిపిఎం ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించినట్లు సిపిఎం గోవిందాపురం ఎల్ గ్రామ కమిటీ కన్వీనర్ ఏడునూతల లక్ష్మణరావు, సిపిఎం గ్రామ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత కళ్యాణపు బుచ్చియ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, కారంగుల చంద్రయ్య, పొన్నం రాంబాబు, కోట కాటయ్య, నల్లమోతు వాణి, బండి చంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మనేని రవి పార్టీ పద్ధతులకు భిన్నంగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, పార్టీకి నష్టం చేకూర్చే అనైతిక పద్ధతులకు పాల్పడుతున్నాడని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక నుంచి సిపిఎంకు ఉమ్మినేని రవి, అతని కార్యక్రమాలతో ఎటువంటి సంబంధమూ ఉండదని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా రామదాసు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



ఖమ్మం జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా "నేటి ప్రజాశక్తి" దినపత్రిక చైర్మన్ ఖమ్మంరూరల్ మండలం ఎం.వెంకటాయ పాలెం గ్రామానికి చెందిన కొల్లపూడి రామదాసును ఖమ్మం జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ చైర్మన్ పప్పుల వేణుగోపాల్ శుక్రవారం నియమించడం జరిగింది. తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నేషనల్ ప్రెసిడెంట్ అల్లాడి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా చైర్మన్ పప్పుల వేణుగోపాల్‌కు రామదాసు కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలకు సమాధి

• రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ • అంబేద్కర్ జయంతి సభలో పోతినేని

నవతెలంగాణ- ఖమ్మం

హిందూ రాష్ట్రం ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలిపెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జడ్‌పి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఫాసిస్టు సిద్ధాంతమని, వారి లక్ష్యం విభజన వాదం, హిందూ రాజ్యస్థాపన, ఏక సంస్కృతి, మధ్య యుగాల నాటి విధానాల పునరుద్ధరణ అని అన్నారు. బీజేపీ కులాల పేరుతో, మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని లౌకిక విలువలకు తూట్లు పొడిచి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్రలు చేస్తుందని పోతినేని సుదర్శన్ రావు విమర్శించారు. ఓట్లకోసం, సీట్లకోసం అంబేద్కర్‌ను తనవాడంటూ బీజేపీ స్వంతం చేసుకునే ప్రయత్నం చేస్తూ, ప్రజల్ని నమ్మించడానికి నాటకాలాడుతున్నదన్నారు. అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఆర్ఎస్ఎస్, మతోన్మాద బీజేపీ విధానాలను ప్రతిఘటించేందుకుత పోరాటాలను ఉధృతం చేయాలని, అందుకు సామాజిక - వర్గ పోరాటాలను మమేకం చేయాలని, అదే అంబేద్కర్‌కి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రం, జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, యస్.నవీన్‌రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఆర్.ప్రకాష్, పి.రమ్య, బోడపట్ల సుదర్శన్, నాయకులు కాంపాటి వెంకన్న, కొమ్ము శ్రీను, వెంకన్న బాబు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విష్ణు వర్ధన్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై. విక్రం, ఉపాధ్యక్షురాలు పి రమ్య ,జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం అమరయ్య, నాయకులు కాసిం, నరసయ్య, సైదులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు మురళి, పవన్ ,వీరన్న, ప్రసాదు ,రాములు ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖమ్మంలోని 57 వ డివిజన్ జర్నలిస్ట్ కలని లో మరియు జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి



కెవిపిఎస్ ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ బర్త్ కేకు కట్ చేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల సాగర్ అధ్యక్షతన జరిగిన జయంతి కాయక్రమంలోమనోహర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాసరావు, నకరికంటి చిరంజీవి, సైదులు, మాగి భద్రయ్య, గుమ్మడి బిక్షం, మత్రి బాబురావు, శాంతయ్య, ఐద్వా టూ టౌన్ అధ్యక్షురాలు నందిపాటి పావని, మత్రి శ్రీదేవి, యాస్మిన్ నాయకులు గుమ్మడి శేఖర్, మీసాల జానయ్య, గురిగందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక విజ్ఞాన్ స్కూల్ నందు అంబేద్కర్ చిత్రపటానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపూడి సీతారాములు, కరస్పాండెంట్ జయప్రకాష్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, స్పోకెన్ ఇంగ్లీష్ భాస్కర్, స్కూల్ యాజమాన్యం మంజుల, విద్యార్థులు, ఉపాధ్యాయ బందం, తదితరులు పాల్గొన్నారు.



వైరాటౌన్ : మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నా బిజెపిని గద్దె దించటమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా పాత బస్టాండ్ సెంటరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, బెజవాడ వీరభద్రం, మాడపాటి రామారావు సంక్రాంతి పురుషోత్తంరావు, పాపగంటి రాంబాబు, ఓర్సు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం కార్పొరేషన్ : ఖమ్మం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరి, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని త్రీ టౌన్ ప్రాంతంలో పత్తి మార్కెట్ లో ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షత జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, పార్టీ త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు వజెనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, ఎస్ కే సైదులు, శీలం వీరబాబు, సిఐటియు త్రి టౌన్ కార్యదర్శి ఎర్ర మల్లికార్జున్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బోనకల్ : సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు సిఐటియు మండల కన్వీనర్



బోయినపల్లి వీరబాబు ఉపాధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ముదిగొండ : బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతితో పాటు,ఉస్మానియా యూనివర్సిటీ పిడిఎస్యు నాయకులు, అమరుడు జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలను సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో చిరుమర్రి, ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల నాయకులు బట్టు రాజు, చిరుమర్రి ఎంపీటీసీ సభ్యులు కోలేటి అరుణ,సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు మందరపు వెంకన్న,నెమిలి సైదులు,రైతు సంఘం మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్,సిపిఐ (ఎం) వెంకటాపురం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టెల సతీష్,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పురిమెట్ల సాయిరాం పాల్గొన్నారు.



మధిర: మధిర అంబేద్కర్ రింగ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మధిర పట్టణ కమిటీ సభ్యులు తేలపోలు రాధాకృష్ణ, పడకండి మురళి, పల్లికంటి విల్సన్, పల్లపు గోపి, పంతంగి నాగయ్య,, మధిర మండల కార్యదర్శి మందా సైదులు, కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్, నాయుడు శ్రీరాములు, కుక్క మోహన్ రావు, వడ్రాన్నపు మధు, పట్టణ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ భరోసా

- మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి మండలం చీమలపాడులో 12వ తేదిన జరిగిన ఆత్మీయ సమ్మేళనం సంధర్భంగా పేలిన గ్యాస్ బండ బాధిత కుటుంబాలను వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ శుక్రవారం పరామర్శించి భరోసా కల్పించారు. చీమలపాడు కు చెందిన అజ్మీర మంగు, స్టేషన్ చీమలపాడు కు చెందిన బానోత్ రమేష్, గేటురేలకాయలపల్లికి చెందిన ధర్మసోత్ లక్ష్మన్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కలిసి వారిని ఓదార్చారు. కుటుంబానికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. తవిసిబోడుకు చెందిన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తేజావత్ భాస్కర్ కుటుంబానికి రూ.25వేలు అందజేశారు. గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చీమలపాడు ఘటన దిగ్భ్రాంతిని కల్గించిందన్నారు. కార్యకర్తలను కోల్పోవటం బాధకల్గించిందన్నారు. విషాధకరణ ఘటన బాధితులకు ప్రతి ఒక్కరు ధైర్యం చెప్పి అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవటానికి ముందు వచ్చి దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుందన్నారు. వైద్యం ఎలాంటి అలసత్వం లేకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఎస్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధులు నిరంతరం సమీక్షిస్తున్నారన్నారు. బాధితుల డిమాండ్లను పెద్దల దృష్టికి తీసుకవెళ్ళి అమలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు మాణిక్యారంలో అనారోగ్యంతో మృతి చెందిన దారావత్ సక్రు కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కారేపల్లిలో అంబేద్కర్ జయంతిలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, సర్పంచ్ భూక్యా రమణ, ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్, రైతుబంధు మండల మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్, జామే మసీద్ అధ్యక్షులు ఎస్కె.గౌసుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పంటల సాగు ఆలస్యమైన నేపధ్యంలో...

ఈనెలాఖరు వరకు సాగర్ నీటిని అందించండి

- కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభించాలి
- పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-సత్తుపల్లి

రైతుల పంటల సాగు ఈ యేడాది కొద్దిగా ఆలస్యమైన నేపధ్యంలో ఈనెలాఖరు వరకు సాగర్ నీటిని అందించి వేసిన పంటలు చేతికందేలా చూడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నీటిపారుదలశాఖ అధికారులను కోరారు. గురువారం సత్తుపల్లిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నున్నా విలేకర్లతో మాట్లాడారు. అకాల వర్షాలు, ఈదురు గాలులకు పంటనష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10వేలు చొప్పున నష్ట పరిహారం అందిస్తామని ఇటీవల పంటనష్ట పరిశీలనకు జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఇందుకోసం సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖలు తక్షణమే జరిగిన పంటనష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. కేవలం మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు పరిహారం అందిస్తున్న మాదిరిగానే మామిడి పంటకు కూడా పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వరి కోతలు ముమ్మరమైన నేపధ్యంలో ధాన్యం దళారుల పాలుకాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాల జారీ ప్రక్రియను తక్షణమే చేపట్టాలన్నారు. బుగ్గపాడు ఫుడ్‌పార్కు పనులను పూర్తిచేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు.





కారేపల్లిలో ప్రజాసంఘాల వాక్ ఫర్ సోషల్ జస్టిస్

కారేపల్లి : సామాజిక న్యాయాన్ని కాపాడాలని, అంబేద్కర్ రచిం చిన రాజ్యాంగాన్ని రక్షిం చాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లిలో వాక్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కార్మికులు, కర్షకులు పాదయాత్ర జరిగింది. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి కే.నాగేశ్వరరావు, సీఐటీయు మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, హామాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శనగ రాంబాబు, జీపీ వర్కర్స్‌యూనియన్ నాయకులు యాదగిరి, కే.సారయ్య, రాయుడు, బాబు, రమేష్, రాజు, కోటయ్య, జానీ పాల్గొన్నారు.

ఫ్రీజర్ వితరణ

వేంసూరు : ఆడపిల్లలు చదువుకోవటం ద్వారానే కుటుంబ ప్రగతి సాధిస్తుందని కందుకూరు సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతని పురస్కరించుకొని ట్రిపుల్ ఐటీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థునులకు ఒక్కొక్కరికి ఐదు వేలు చొప్పున నగదు పురస్కారం అందించారు. లక్ష రూపాయల విలువైన ఫ్రీజర్‌ను అంబేద్కర్ యువజన సంఘానికి అందజేశారు. తన కుమారులు వెంకటరావు, భాస్కరరావు, కోడళ్ల సహకారం తోనే చేయూత కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

రైల్వే గేటు మూత

ఎర్రుపాలెం : మండల కేంద్రమైన ఎర్రుపాలెం రైల్వే గేటు ఈ నెల16 వ తారీకు నుండి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు రైల్వే గేట్ మీదుగా వాహనాల రాకపోకలు బంద్ నిలిపివేయబడు తున్నట్లు విజయవాడ డివిజన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకటనలో తెలిపారు. ఈ ఐదు రోజులు అన్ని రకాల వాహనాలు దారి మ ళ్ళించ బడతాయని వాహన దారులు గమనించాలని తెలిపారు.

సింగపూర్ అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్

- అతి సుందరంగా కనువిందు చేస్తున్న అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోనకల్ రోడ్‌లో గల శ్రీ లక్ష్మీ గార్డెన్స్ పక్కన నాలుగు ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఫిష్ టన్నెల్ ఎగ్జిబిషన్ పిల్లలకు, పెద్దలకు కనువిందు చేస్తుంది. ఈ అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజతో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రజలందరూ ఈ వేసవికి ఆనందంగా గడపడానికి అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్‌కి పిల్లలతో వచ్చి సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిబిషన్ నిర్వాహకులు అప్పిరెడ్డి, బాలశౌరి, రాజవర్ధన్ రెడ్డి, కోరారు. అనంతరం మేయర్ నీరజ మాట్లాడుతూ మహా నగరాలకు దీటుగా ఖమ్మంలో అందరినీ ఆకట్టుకునేలా ఫిష్ టన్నెల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం మరియు సింగపూర్, అనేక దేశాల తరహాలో రకరకాల చేపలతో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్‌ను ఖమ్మం నగర ప్రజలంతా తిలకించి ఆనందం పొందాలని కోరారు. వారం రోజుల్లో పిల్లలకు వేసవి సెలవులు వస్తున్నందున ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ను ప్రజలందరూ సందర్శించాలని కోరారు. అనంతరం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి నుండి సుమారు 50 రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌ను నగర ప్రజలందరూ సందర్శించి ఆహ్లాదాన్ని పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు ద్వారా 100 మంది స్థానిక మహిళలకు రెండు నెలల పాటు ఉపాధి కల్పిస్తున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు అప్పిరెడ్డి, బాలశౌరి, రాజవర్ధన్ రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్థానిక కార్పొరేటర్లు 16వ డివిజన్ మేడారపు వెంకటేశ్వర్లు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, బిఆర్ఎస్ నాయకులు మందడపు మనోహర్, ఆళ్ల అంజిరెడ్డి, కన్నం ప్రసన్నకృష్ణ, పారా శ్రీను, ఆదూరి రాజవర్ధన్ రెడ్డి, ఎగ్జిబిషన్ నిర్వాహకులు తుమ్మ అప్పిరెడ్డి, అమర్లపూడి బాలశౌరి, విజయ్పాల్, పలువురు కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
www.praja.khammam@gmail.com

అన్నివర్గాల ఆరాధ్యుడు...అంబేద్కర్

నవతెలంగాణ-సత్తుపల్లి

అంబేద్కర్ ఏ కులానికో, ఏ వర్గానికో చెందిన వ్యక్తికాదని, ఆయన అన్ని వర్గాల ఆరాధ్యుడని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సత్తుపల్లిలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలో సండ్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడారు. అంబేద్కర్‌ను స్మరించుకొని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని చేర్చడం వల్లే తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. రాజ్యాగంలో ఆర్టికల్ 3ని అంబేద్కర్ రాయకుండా ఉండి ఉంటే మనకు ఎప్పటికి తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఆయన రుణం తీర్చుకొనేందుకు దేశంలోనే ఎక్కడాలేని విధంగా 125 ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి పెద్దపీట చేసిందన్నారు. ఈ నేపథ్యంలో దళితబంధు లాంటి పథకాలను తీసుకొచ్చి వాటిని అమలు చేస్తూ దళిత జనోద్ధరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారని సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మ ఛైర్మన్ వనమా శ్రీనివాసుదేవరావు, ఎంపీపీ దొడ్డా హైమవతిశంకరరావు, కమిషనర్ కోడూరు సుజాత, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, చాంద్‌పాషా, ప్రవీణ్, అనిల్, నాగుల్‌మీరా, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు రూత్ క్రిస్టియానా, తడికమళ్ల ప్రకాశరావు నాయకులు ఎస్కే రఫీ, అంకమరాజు, నడ్డి ఆనందరావు, పవన్, మధు, అంబేద్కర్ సంఘ బాధ్యులు వేము రత్నాకర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎంపీ నామ

హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని ప్రకాష్ అంబేద్కర్ తో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటుగా బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఖమ్మం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం లోని ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కార్యాలయం(సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం) వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత బాబా సాహెబ్ చిత్రపటానికి గడ్డం లింగమూర్తి ఆత్మీయ అతిథిగా పాల్గొన్న బుద్దిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హెచ్చు.బసవయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎర్రుపాలెం: ఎర్రుపాలెం రామి శెట్టి పుల్లయ్య భవనము నందు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు రామిశెట్టి సురేష్, దివ్వెల వీరాంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నాగులవంచ వెంకటరామయ్య పాల్గొన్నారు.

కూసుమంచి : మండల కేంద్రంలో జరిగిన బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మూడు గన్య నాయక్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కొండ వేణు, సిపిఎం పార్టీ వార్డు సభ్యుడు వేణు, గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు వద్యా హరిప్రసాద్, సిపిఎం సభ్యులు శీలం గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

ఖమ్మం రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామపంచాయతీ భవనాల్లో, సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఎం.వెంకటయ పాలెంలో కెవిపియస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బెల్లం వేణుగోపాల్, సిపిఎం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, నందిగామ కృష్ణ, పి.మోహన్‌రావు, పి.సంగయ్య, తాటి వెంకటేశ్వర్లు, సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్దినేని కోటయ్య, మామిండ్ల సంజీవ రెడ్డి, తమ్మినేని వెంకట్రావు, పల్లె శ్రీనివాసరావు, యామిని ఉపేందర్, కెవిపిఎస్ నాయకులు పాపిట్ల సత్యనారాయణ, ఏపూరి వర కుమార్, కుక్కల సైదులు పాల్గొన్నారు.

కల్లూరు : పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ ఫౌండేషన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిఐ హనూక్, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, తోపుడు బండి వ్యవస్థాపకులు సాదిక్ అలీ, లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, ముస్లిం మైనారిటీ మత పెద్దలు పాటు అనేకమంది వక్తలు పాల్గొన్నారు.

వైరాటౌన్ : వల్లాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు శారమ్మ, ఉప సర్పంచ్ వేమూరి కళ్యాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ ప్రశాంత్, సిపిఐ(ఎం) వైరా మండలం కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, వేల్పుల కిరణ్, గొర్రెముచ్చు రాకేష్, యంత్రితి రమేష్ పాల్గొన్నారు.

కామేపల్లి : బి.ఆర్ అంబేద్కర్ సేవలను డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. పండితాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, మత్స్య శాఖ సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, బానోతు నరసింహ నాయక్ పాల్గొన్నారు

బోనకల్ : ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ యంగల అమరయ్య అన్నారు. మండలంలోని కలకోట బస్టాండ్ ఆవరణములో శుక్రవారం యూత్ అధ్యక్షులు మాతంగి నరేంద్ర అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆ గ్రామ సర్పంచ్ యంగల దయామని గ్రామపంచాయతీ కార్యదర్శి బుద్దుల లక్ష్మి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో తోటపల్లి కోటి, బందెల ముత్తయ్య, తోటపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి రాజశేఖర్, మాతంగి శ్రీను పాల్గొన్నారు.

పెనుబల్లి: వియ్యం బంజర్‌లోని కొత్తగూడెం రోడ్డు నందు అంబేత్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిఐ హనక్, వియ్యం బంజర్ సర్పంచ్ భూక్య పంతులి, వియ్యం బంజర్ ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ వంగా విజయ కుమారి ,సీడిసి చైర్మన్ ముక్కర భూపాల్ రెడ్డి, సిపిఎం మండల నాయకులు చలమాల విఠల్ రావు, గాయం తిరుపతి రావు సిపిఐ మండల కార్యదర్శి కొమ్మునేని సుధాకర్ పాల్గొన్నారు.

ఖమ్మం : టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీనుల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పాత కలెక్టరేట్ భవన ప్రాంగణంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యాలయంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలో భాగంగా శుక్రవారం ఉద్యోగులతో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఖమ్మం : నగరంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న పాల్గొన్నారు.

ఖమ్మం కార్పొరేషన్ : యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన డాక్టర్ గోపీనాథ్ జండా ఊపి ప్రారంభించారు. నూతన పార్లమెంట్ భవన నామకరణ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ మరియు యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ బహుజన సంఘాలతో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శనను అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ భవనంలో విజయోత్సవ సభ జరిగింది ఈ సభలో డాక్టర్ గోపినాథ్, రిజిస్టర్ జిల్లా ఆఫీసర్ హరికోట్ల రవి, బద్రునాయక్, రైహిమాన్ పాల్గొన్నారు.

పిఎసిఎస్ స్టాఫ్ అసిస్టెంట్ నాగేశ్వరావు మృతి

నవతెలంగాణ - ఎర్రుపాలెం,

ఎర్రుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నాగిరెడ్డి నాగేశ్వరరావు అనారోగ్యంతో శుక్ర వారం మృతి చెందారు. నాగేశ్వరరావు ఎన్నో సంవత్సరాలుగా స్టాఫ్ అసిస్టెంట్‌గా సహకార పరపతి సంఘంలో సేవలందిస్తున్నారు. సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాలో ఒకడిగా ఉంటూ రైతులందరికీ సొంత మనిషిలా తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించి,అందరి మన్ననలను పొందాడని అన్నారు.నా గేశ్వరరావు అకాల మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

పార్టీ టికెట్లు అమ్ముకోవడం నీ చరిత్ర

రేణుక చౌదరిపై ధ్వజమెత్తిన మహిళా కార్పొరేటర్లు

నవతెలంగాణ- ఖమ్మం

బిఆర్ఎస్ పార్టీపై, మంత్రి పువ్వాడ అజయ్‌పై మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. శుక్రవారం వీడివోస్ కాలనిలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఏఎంసి చైర్మన్ శ్వేత, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, పల్లా రోజ్ లీనా, రుద్రాగాని శ్రీదేవి, తోట ఉమారాణి, ప్రశాంత లక్ష్మీ, చిరుమామిళ్ల లక్ష్మి, రమా దేవి, మందడపు లక్ష్మీ, పైడిపల్లి రోహిణి, దాదే అమతమ్మా, గోళ్ళ చంద్రకళ, మోతారపు శ్రావణి, కమల, శిరీష, రాధ, నాయకురాలు శోభా రాణి, షకీన మాట్లాడుతూ పార్లమెంటు సభ్యురాలుగా, పర్యాటక శాఖ మంత్రిగా ఉండి ఈ జిల్లాకు రేణుకాచౌదరి చేసింది ఏమీ లేదని, ఖమ్మం ప్రజలు ఛీ కొట్టారని అయినా సిగ్గులేకుండా ఖమ్మం ఆడబిడ్డను అని చెప్పుకుంటున్నావు అని విమర్శించారు. మీ రాజకీయం అంతా అసభ్య సంస్కృతి.. దౌర్జాన్యానికి పరాకాష్ట.. మీ బతుకు కాంగ్రెస్ పార్టీలో టికెట్లు అమ్ముకోవడం, బేరానికి టికెట్లు అమ్ముకునే సంస్కృతి వల్లే కదా ఒక గిరిజన బిడ్డ నిండు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాన్ని రోడ్డున పడేసి ఇంకా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నావో అర్థం కాట్లేదని ఆరోపించారు.

రాజ్యాంగ పరిరక్షణలో కమ్యూనిస్టు ముందు ఉండాలి

- పాలేరులో మిత్రపక్షాల ఐక్యతతో గెలుపు ఖాయం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న మతోన్మాద రాజకీయాలు తిప్పికొట్టడమే అంబేద్కర్‌కి ఇచ్చే నిజమైన నివాళి అని, రాజ్యాంగాన్ని రక్షించుకునే కార్యక్రమాల్లో కమ్యూనిస్టులు ముందుండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక మేడేదపల్లి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. అంతకు ముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. పాలేరు నియోజకవర్గంలో టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం మిత్రపక్షాల అభ్యర్థి తప్పకుండా గెలిస్తారని, ఈ నియోజకవర్గంలో బలమైన శక్తులుగా ఈ మూడు పార్టీలు ఉన్నాయని, గెలవడం చాలా తేలికని ఈ సందర్భంగా అన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా కష్టపడాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల ఇన్చార్జి షేక్ బషీరుద్దీన్, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, పద్మనాభల సుధాకర్, దాసరి మహేందర్, పశుపంగు వీరన్న సురేష్, ఉపేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, స్వామి, వెంకటేష్, రాజశేఖర్, నిర్మల రావు, వేగినాటి వెంకట్రావు, దొండేటి సుగుణమ్మ, స్థానిక సర్పంచ్ మరియు ఎంపీటీసీ, పప్పుల ఉపేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వంకాయలపాటి వీరయ్య చౌదరి వర్ధంతి

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలో వంకాయలపాటి వీరయ్య చౌదరి 24వ వర్ధంతి ఖమ్మం వివిసి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిసి, విఆర్‌ఏ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిసి, విఆర్‌ఏ గ్రూప్ తెలంగాణాలో నెంబర్ వన్ స్థాయికి రావడానికి నాన్న మంచితనం, నిబద్ధత అన్నిటికి మించి కస్టమర్‌కు మా సంస్థపై నమ్మకం అని అన్నారు. ఆనాటి నుండి మేము మా నాన్న ఆశయాలను అమలు పరుస్తూ ప్రజలకు, సమాజానికి మా వివిసి, వివిఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అని అన్నారు. ఖమ్మం ప్రజలకు ఏ అవసరం వచ్చినా మా వివిసి అండ్ వివిఆర్ ట్రస్ట్ ద్వారా ముందు ఉంటామని, అలాగే నాగులవంచ గ్రామానికి ఉచితంగా వైకుంఠ రథం, ఫ్రిడ్జ్ బాక్స్ ను కూడా ఇస్తున్నామని చెప్పారు. అలాగే నాగులవంచ గ్రామం ముఖ్య కూడళ్ల సి సి కెమెరాలు మా వివిసి అండ్ వివిఆర్ ట్రస్ట్ ద్వారా మా స్వంత ఖర్చుతో అమరుస్తున్నామని, ఇది ఈ నెల ఆఖరు కి పూర్తి అవుతుంది అని అన్నారు. ఇప్పటికే మా వివిసి అండ్ వివిఆర్ ట్రస్ట్ ద్వారా ఖమ్మంలో రెండు సర్కిల్స్ అభివృద్ధి చేశామని, త్వరలో కూసుమంచి, నేలకొండపల్లి సర్కిల్లో కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఖమ్మం, హైదరాబాద్ బాచుపల్లి లో తాము త్వరలో స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం మొదలు పెడుతన్నామన్నారు. దీని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులు ట్రైనింగ్ అయి తెలంగాణాలో ఉన్న మా వివిసి అండ్ విఆర్‌ఏ గ్రూపులో ఉద్యోగాలు పొందవచ్చు అని అన్నారు. ఈ ట్రైనింగ్ ఉచితం గా ఇవ్వబడుతుంది అని అన్నారు. మరిన్ని వివరాలకు మీ దగ్గరలో ఉన్న మా సంస్థలలో సంప్రదించవచ్చని చెప్పారు. నాన్న వర్ధంతి సందర్భంగా ఖమ్మం లో కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీకు సుమారు 16 లక్షల వ్యయం గల అంబులెన్సును మా వివిసి అండ్ వివిఆర్ ట్రస్ట్ ద్వారా అన్ని అత్యాధునిక హంగులతో, ఖమ్మం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావుకి అందజేశారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు మాట్లాడుతూ రోగుల కోసం రాజేంద్రప్రసాద్ అడగకుండానే అంబులెన్సును మెడికల్ కాలేజీకి ఇవ్వడం ఎంతో అనంద దాయకమని అని అన్నారు. ఈ కార్యక్రమములో వివిసి అండ్ వివిఆర్ ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి ద్రౌపతి , సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

చీమలపాడు ఘటనలో మరొకరు మృతి

నాలుగుకు చేరిన మృతుల సంఖ్య

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం చీమలపాడు ఘటనలో శుక్రవారం మరో మృతి నమోదైంది. ఈనెల 12వ తేదిన చీమలపాడులో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా పూరి గుడిసె పై పడి దానిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో వలస కూలీ నికోడే సందీప్(38) రెండు కొల్పోయి తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని హైదరాబాద్ తరలించి చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. బాణాసంచా పడి గుడిసె కాలుతుండగా దానిని ఆర్పే క్రమంలో సందీఫ్ గ్యాస్ బండ పేలిన ఘటనలో రెండు కాళు కోల్పోయాడు. మృతునికి భార్య మమత అలియాస్ మమీన్, నాల్గేండ్ల బాలుడు కృష్ణ ఉన్నారు. సందీఫ్ మృతితో చీమలపాడు ఘటనలో మృతుల సంఖ్య నాల్గుకు చేరింది.

దేశప్రజలకు బీజేపీతో 'పెనుముప్పు'

- ఓడించకుంటే ప్రజా జీవనం అస్తవ్యస్తం
- సీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు భాగం
- బీజేపీని గద్దె దించడమే ప్రజల తక్షణ కర్తవ్యం లేకుంటే దేశంలో అరాచకం రాజ్యమేలుతుంది
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- సత్తుపల్లి నుంచి ప్రారంభమైన సీపీఐ ప్రజాపోరు యాత్ర

నవతెలంగాణ-సత్తుపల్లి



దేశ ప్రజలకు బీజేపీతో పెనుముప్పు పొంచి ఉందని సీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు బాగం హేమంతరావు ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని గద్దె దించకుంటే దేశ ప్రజల జీవన స్థితిగతులు అస్తవ్యస్తమవుతాయన్నారు. బీజేపీ హటావో దేశ్‌కి బచావో నినాదంతో సీపీఐ తలపెట్టి ఖమ్మం జిల్లా ప్రజాపోరు యాత్ర శుక్రవారం సత్తుపల్లిలో ప్రారంభమైంది. యాత్ర ప్రారంభానికి ముందు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో జరిగిన సభలో బాగం మాట్లాడారు. దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతమవుతున్నాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ 9 యేండ్ల కాలంలో ప్రధాని మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేశారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నడిబజారులో కారుచౌకగా అమ్మకానికి పెట్టారన్నారు. కుల, మతాల మధ్య విద్వేషాలు సృష్టి లబ్ధిపొందాలనే దుష్ట సంప్రదాయానికి తెరలేపిందన్నారు. దేశంలో కాషాయదారుల దాడుల మితిమీరాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా దేశప్రజలు సంఘటితం కావాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ పాలనను గద్దె దించడమే ప్రజలు ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. లేకుంటే దేశంలో అరాచకం రాజ్యమేలుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రజల గోడతో పనిలేదన్నారు. కేవలం అదాని, అంబానీలకు ఊడిగం చేయడమే ప్రధాని మోడీ పరమావధిగా భావిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు, కార్మికులు, కర్షకులపై దయాదాక్షిణ్యాలులేని రీతిలో కాషాయదారుల పాలన సాగుతోందన్నారు. ఈ సభలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మౌలానా, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ దండి సురేశ్, డివిజన్ కార్యదర్శి దండు ఆదినారాయణ, మండల కార్యదర్శి తడికమళ్ల యేబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు పాల్గొన్నారు. సీపీఐ తలపెట్టిన పోరుయాత్రకు సంఘీభావంగా మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఎస్కే రఫీ, అంకమరాజు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజ్యాంగానికి బీజేపీ యత్నం

- మనువాదాన్ని చొప్పించే కుట్ర
- కుల వ్యవస్థ వివిధ రూపాల్లో ముందుకు..
- సందిగ్ధంలో రాజ్యాంగ విలువల రక్షణ
- సమానత్వ భావన హరింపు: ప్రొ. జి. హరగోపాల్
- సంపద కేంద్రీకృతం: ఆర్థిక విశ్లేషకులు పాపారావు
- ప్రత్యామ్నాయ పౌర సమూహం (సీసీఏ) ఆధ్వర్యంలో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సదస్సు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇచ్చి దేశంలో ప్రత్యామ్నాయ రాజ్యాంగ ఏర్పాటుకు ఎన్డీఏ ప్రభుత్వం యత్నిస్తోందని ప్రొఫెసర్ జి. హరగోపాల్ తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని ముందుకు తెచ్చే కుట్ర జరుగుతోందని చెప్పారు. ప్రతీకార విప్లవంలో భాగంగా రాజ్యాంగ సంస్థలు విలువల విధ్వంసం ముందుకు వస్తోందన్నారు. ప్రత్యామ్నాయ పౌర సమూహం (సీసీఏ) ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో 'రాజ్యాంగ సంస్థల విధ్వంసం' పై హరగోపాల్ మాట్లాడారు. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే కుల వ్యవస్థ పోవాలని అంబేద్కర్ ఆశిస్తే... దేశంలోని ఆధిపత్య శక్తులు కుల వ్యవస్థను వివిధ రూపాల్లో చొప్పించేందుకు యత్నిస్తున్నాయన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలు ప్రజాస్వామ్యం రాజ్యాంగ పరిరక్షణకు అవసరమని పేర్కొన్నారు. అటువంటి సంస్థలను మోడీ ప్రభుత్వం తమ చెప్పు చేతల్లో ఉంచుకునేందుకు పూనుకుందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతత్వానికి వ్యతిరేకంగా కేంద్ర సర్కారు విధానం ఉందన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగం, రాజ్యాంగ విలువలను కాపాడటంలో సందిగ్ధంలో పడితే దేశం భవిష్యత్తు ఏంటి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే భావజాలం ఉన్నవాళ్లను విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెట్టి విజ్ఞాన సంస్థలను సైతం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. అంబేద్కర్ ఉన్నత విలువలను నిలపడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీసీఏ వంటి సంస్థలు మరెన్నో ఆవిర్భవించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సంపద అందరికీ ప్రయోజనం చేకూర్చాలి, అసమానతలను రూపుమాపాలని అంబేద్కర్ ఆశిస్తే బిజెపి ప్రభుత్వ విధానం అందుకు విరుద్ధంగా సాగుతుందని ఆర్థిక విశ్లేషకులు పాపారావు అన్నారు. 'ప్రభుత్వ ఆర్థిక విధానాలు - ప్రజా సంపద లూటీ' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్ పీజీ) విధానాలు బిజెపి భావజాలానికి లింకు బాగా కుదిరిందని పాపారావు చెప్పుకొచ్చారు. సంక్షేమ రాజ్యాన్ని పీకేసి దాని స్థానంలో ఎల్పీజి విధానాన్ని ముందుకు తీసుకొచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం దక్షిసారించిందని తెలిపారు. దానిలో భాగంగానే కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించారని, నగదు రద్దు, జీఎస్టీ లను ముందుకు తీసుకొచ్చారని వివరించారు. జీఎస్టీ తో చిన్న వ్యాపారులు చితికిపోయారని తెలిపారు. డాక్టర్ రెహనా బేగం సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సామాజికవేత్త వనమాలి, సీసీఏ సభ్యులు డాక్టర్లు ఎంఎఫ్ గోపీనాథ్, యలమంచిలి రవీంద్రనాథ్, రవిమారుత్, స్పర్శ భాస్కర్, ఐవీ రమణారావు, డాక్టర్ల్ భారవి, మువ్వా శ్రీనివాసరావు, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు

- సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్యుడిగా ఎదిగిన మార్క్సిస్టు నేత
- నేడు 18వ వర్ధంతి

నవతెలంగాణ-ముదిగొండ

ముదిగొండలో సీపీఐ(ఎం) పార్టీ వ్యవస్థాపక ఉద్యమ నాయకులు, పార్టీ గ్రామ కార్యదర్శిగా పదేళ్ల ప్రస్థానం, కులమతాలకు అతీతంగా ఇండ్ల స్థలాలు పంపిణీ, ఆదర్శ కమ్యూనిస్టుగా, ఎంపీపీగా, ప్రజాసేవకే అంకితమైన, ఎర్రజెండా గడ్డలో పుట్టిన ముదిగొండ బిడ్డ పుచ్చకాయల వెంకటేశ్వర్లు 18వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

ముదిగొండ గ్రామానికి చెందిన పుచ్చకాయల వెంకటేశ్వర్లు సామాన్య వ్యవసాయ కార్మిక కుటుంబంలో పుట్టారు. నూనూగు మీసాల వయసులోనే కష్టజీవుల కార్మికుల బాధలు చూసి ఆవేదన చెంది, బాధలు పోయే మార్గాన్ని బతుకులు బాగుండే బాట కావాలంటూ అన్వేషణ చేశారుఉ. ఆనాడు ఎర్రజెండా ద్వారానే పేదల బతుకుల్లో మార్పు వస్తుందని నమ్మి నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నడిచి ఆచరించి ప్రజల పక్షాన పోరాడి విజేతగా నిలిచి అందరికీ ఆదర్శప్రాయుడయ్యారు. పుచ్చకాయల వెంకటేశ్వర్లు ముదిగొండలో మార్క్సిస్ట్ పార్టీ వ్యవస్థాపక ఉద్యమ నాయకుల్లో ఒకరు. పార్టీ తొలి గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పదేళ్ల వరకూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ విస్తరణకు, నిర్మాణానికి క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి అగ్రభాగాన నిలిచారు. పుచ్చకాయల వెంకటేశ్వర్లు రావెళ్ళ సత్యం రాయల వెంకటేశ్వర్లు స్ఫూర్తితో గ్రామంలో పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపి ప్రజల్లో ఆదరాభిమానాలు పొందిన గొప్ప వ్యక్తి పుచ్చకాయల. మార్క్సిస్టు పార్టీ అడ్డా ముదిగొండ గడ్డ ఎర్రజండా రెపరెపలు పేదప్రజల గుండెల నిండా అని పార్టీ ప్రగతి రథచక్రాలు దోపిడీదారుల దౌర్జన్య అరాచకవాదుల ఆటలు సాగవుఅంటూ శాసనంగా నిలిచాయి. ఎర్రజండాకు మరింత వన్నె తెచ్చిన పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీచేసి అఖండ మెజార్టీతో గెలిచి 1995 నుండి 2000 వరకు ఎంపీపీగా మండల ప్రజలకు అనేక సేవలందించారు. ఇళ్ల స్థలాలులేని నిరుపేదలకు ముదిగొండ గ్రామంలో ఇళ్లస్థలాల కోసం ఉద్యమించి స్థలాలను సాధించారు. రాజకీయాలకలు, కులమతాలకు అతీతంగా 350 ప్లాట్లను ప్రజలకు పంచి పెట్టిన ఘనత పుచ్చకాయల వెంకటేశ్వర్లుకె దక్కింది.

తాను ప్రజా ప్రతినిధిగా పనిచేసిన క్రమంలో సాదాసీదాగా క్రమశిక్షణతో పార్టీ నిబద్ధతతో నిరాండబరుడుగా నిర్మలమైన జీవితాన్ని గడిపారు. ఆయన స్ఫూర్తితోనే గ్రామంలోనే మందరపు వెంకన్న, మాదాల వెంకయ్య, ఇరుకు వెంకయ్య ఎర్రజెండా పట్టి పార్టీలో పని చేశారు మాదాల వెంకయ్య ఇరుకు వెంకయ్యలు మృతి చెందారు. పుచ్చకాయల వెంకటేశ్వర్లుతో ఆనాడు పార్టీలో కలిసి పనిచేసిన మందరపు వెంకన్న ఆయన స్ఫూర్తితోనే నేటికీ పార్టీలో



కొనసాగుతున్నారు. వెంకటేశ్వర్లు పార్టీలో పనిచేస్తున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులను ఎదురైనా తనసొంత భూములను అమ్ముకొని తొలగించుకున్నారు. అంతటి గొప్ప మహానాయకుడు ఆదర్శ విప్లవ కమ్యూనిస్టువాదికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పుచ్చకాయల వెంకటేశ్వర్లు స్వతహాగా సర్వేయర్ ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని కుమారుడు అచ్యుతరావు పార్టీలో కొనసాగుతున్నారు. అలాంటి గొప్ప విలువలు వ్యక్తిత్వం ఉన్న పుచ్చకాయల వెంకటేశ్వర్లును మాయదారి రోగం వెంట పడటంతో వెంకటేశ్వర్లు అనారోగ్యానికి గురై 2005 ఏప్రిల్15వ తేదీన తుదిశ్వాస విడిచారు. ఆనాడు ఆయన అకాల మరణాన్ని తట్టుకోలేని ప్రజానీకం ఆయన అంతిమయాత్రలో కన్నీటి సంద్రం కొనసాగింది. ఆయన మరణించి నేటికి దశాబ్దంన్నర అయినా ఆయన జ్ఞాపకాలు స్మృతులు ప్రజల గుండెల్లో మారుమోగుతూ గ్రామం నడిబొడ్డున స్తూపమై వెలుగుతున్నారు.



పుచ్చకాయల వెంకటేశ్వర్లు(ఫైల్)

ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ - బోనకల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తూటికుంట్ల గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ను గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాదు, గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారు తూటికుంట్ల గ్రామపంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని మెగా హెల్త్ క్యాంపు ను సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ ప్రారంభించారు.కార్యక్రమానికి సహకరించిన గ్రేస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎర్నెస్ట్ పాలుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుళ్లూరి రమేష్ మాజీ సర్పంచ్ పాపినేని రామనర్సయ్య రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తుల్లూరి లక్ష్మీనరసయ్య టిడిపి నాయకులు పాపినేని వెంకటయ్య సిపిఎం నాయకులు పాపినేని రమేష్, పాపినేని వెంకట్రావు, పాపినేని అప్పారావు, నోముల పుల్లయ్య రైతు సంఘం నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మండలానికి చేరిన సిపిఐ పోరు యాత్ర

సీపీఐ(ఎం) సంఘీభావం

నవతెలంగాణ- వేంసూరు

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ చేపట్టిన ప్రజా పోరు యాత్ర శుక్రవారం మండలానికి చేరుకుంది. మర్లపాడు సెంటర్లో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ యాత్రకు సంఘీభావం తెలిపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు దండు ఆదినారాయణ తాటి వెంకటేశ్వర్లు నిర్మల మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిల్లి భాస్కర్, సిపిఎం నాయకులు దంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.





అంబేద్కర్ విగ్రహానికి వీవోఏలు వినతి

నవతెలంగాణ-భద్రాచలం

అంబేద్కర్ జయంతి సందర్భంగా వీఓఏల సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేయకుండా జాప్యం చేస్తున్న పాలకుల కళ్ళు తెరిపించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి, శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక మాట్లాడుతూ వీవోఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రూ.10 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి గ్రామ సంఘానికి ల్యాబ్ ట్యాప్, నెట్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ సంఘాల అభివృద్ధిలోనూ, మహిళల అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తు ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు, స్కీములు ముందుకు తీసుకు పోవడం కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న వీఓఏలను కార్మికులగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి అనేక సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెలో వీఓఏలు అందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఓఏల యూనియన్ పట్టణ కన్వీనర్ చంద్ర లీల, సిహెచ్ రమాదేవి, శ్యామల, పుష్ప, సల్మా, యశోద, సీత, సుజాత, సుకన్య, మహేశ్వరి, విమల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : ఐకెపిలో వీఓఏలుగా పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. విఓఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, నిరవధిక సమ్మెలు, అధికారులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు వినతులు అందజేసిన ప్రభుత్వం మాత్రం విఓఏల సమస్యలను పరిష్కరించడం లేదని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి పద్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17 నుండి చేపట్టే నిరవధిక సమ్మెలో విఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, విఓఏల జిల్లా నాయకులు వెంకటేష్, కృష్ణవేణి, అరుణ, రాజేశ్వరి, కమల, భద్రమ్మ, జయ, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి శారీరక శ్రమ అవసరం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని

నవతెలంగాణ-పినపాక

పినపాక మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య హెల్త్ మేళాను వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు అందరికీ ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్యురాలు దుర్గాభవాని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బిపి, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధులు విజృంభిస్తున్నాయని దీనికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లు జీవన విధానం, శారీరక శ్రమ లేకపోవడం అని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే తప్పనిసరిగా శారీరక శ్రమ జీవన విధానంలో మార్పులు చేయడం, యోగ మొదలగు కార్యక్రమాలు చేయడం వలన మన ఆరోగ్యన్నీ రక్షించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్య స్కూల్ ప్రభంజనం

మహ్మద్ రైహాన్ రజాకి ఆల్ ఇండియా 3వ ర్యాంక్

నవతెలంగాణ-భద్రాచలం టౌన్



జనవరి 27, 2023న ఆల్ ఇండియా లెవెల్‌లో నిర్వహించిన ఎంఐ క్యాంప్స్ (ఏఐఎస్‌సీఈ)లో శ్రీవిద్య స్కూల్‌కి చెందిన మహ్మద్ రైహాన్ రాజాకి ఆల్ ఇండియా 3వ ర్యాంక్ సాధించాడు. ఇది శ్రీవిద్య స్కూల్ చరిత్రలో ఇలా సాధించడం నాలుగోసారి. స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్, సైన్స్ టీచర్ రమ్య అభినందనలు తెలియజేస్తూ ర్యాంక్ షీల్డ్ అందజేయడం జరిగింది. రైహాన్ తల్లిదండ్రులు తమ పిల్లవాడిని ఈ విధంగా తీర్చిదిద్దిన స్కూల్ టీచర్లను అభినందిస్తూ శ్రీవిద్య స్కూల్‌లో చదివించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

ఢిల్లీలో అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-అశ్వారావుపేట



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గతవారం రోజులుగా వైజ్ఞానిక యాత్రలో ఉన్న ఆయన శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, సత్యనారాయణ, మండల నాయకులు మడిపల్లి వెంకటేశ్వరరావులు ఉన్నారు.



టీఎన్జీవస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-భద్రాచలం

స్థానిక టీఎన్జీవోస్ కార్యాలయం నందు ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి దశా దిశా సూచించిన దిక్సూచి లాంటి మహోన్నత వ్యక్తి అని, యావత్తూ భారతదేశమే కాక ప్రపంచవ్యాప్తం గర్వించదగ్గ గొప్ప మహానుభావుల్లో అంబేద్కర్ అన్నారు. ఈ సందర్భంగా ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ కోచింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్, విద్యార్థులతో పాటు కార్యవర్గ సభ్యులు గాంధీ, లింగమూర్తి, గురునారాయణ, కృష్ణ, రమేష్, జానీ, అంజిబాబు పాల్గొన్నారు.



ఈ నెల 18న జాబ్ మేళా : పీఓ

నవతెలంగాణ-భద్రాచలం

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత పదవ తరగతి, ఆపైన డిగ్రీ, బీటెక్, ఐటీఐ, డిప్లొమా, జీఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ చదివి వయసు 18 నుంచి 30 ఏండ్లు గలవారు అర్హులని, ఈ జాబ్ మేళాలో ఆమ్ జీఎస్టీ, టెక్నాలజీస్ అజీలే ఎయిర్పోర్ట్ సర్వీసెస్, దివ్య శక్తి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సన్ షైన్ హెల్త్ కేర్ కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆసక్తి కల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కులధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈ నెల 18న ఉదయం 9 గంటలకు సుదిమల్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎదురుగా గల యువజన శిక్షణ కేంద్రం ఇల్లందు నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని, పూర్తి సమాచారం కోసం 8143840906, 81061415051 ఫోన్ నెంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-కొత్తగూడెం

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా వాడవాడలా బాబాసాహెబ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన ఆశయాలు ముందు తరాలకు అందించాలని ఆయనకు ఘన నివాళి అర్పించారు. కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాలలో పెద్ద ఎత్తున అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వివిధ రాజకీయ, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలలో, ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎస్పీ, అదనపు కలెక్టర్ నివాళి

అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఎస్పీ వినీత్.జి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటి భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లోని బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అంబేద్కర్‌ని మనం ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ సచివలయ ఆవరణలో 125 అడుగుల భారి విగ్రహం ఏర్పాటు చేసుకుంటున్నామని ఇది చాలా సంతోషమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఉత్సవ కమిటీ కన్వీనర్ సబ్బారపు మధుసూదన్ రాజు, సహాయ సాంఘీక సంక్షేమ అధికారులు శివభాస్కర్, లక్ష్మణ్ రావు, గౌరవ అధ్యక్షులు కూసపాటి శ్రీను, మద్దెల శివకుమార్, కో-కన్వీనర్లు కొప్పరి నవతన్, కూరపాటి రవీందర్, కోటా శివశంకర్, నక్కా సృజన, బడికల పుష్పలత, దాసరి శ్రీను, బొకురు పరమేష్, మేదర వెంకటముత్యం, మెల్లం పురుషోత్తం, ఏమునూరి లక్ష్మీబాయి, కనుకుంట్ల శ్రీను, భూపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...

అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. శుక్రవారం మంచికంటి భవన్‌లో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి, జిల్లా కార్యాలయంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహ రావు, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు డి.వీరన్న, ఎస్.లక్ష్మి, రమేష్, సూరం ఐలయ్య, కెహెచ్.ప్రసాద్, ఎం.ఎస్ ప్రకాష్, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో...

ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐద్వా నాయకులు ఘన నివాళి అర్పించారు. మంచి కంటి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఐద్వా టౌన్ కార్యదర్శి సందకూరి లక్ష్మీ మాట్లాడారు. పూలమాలయసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు సువర్ణ, రమ, రేష్మ, సుప్రియ, చందన, అరుణచ, జ్యోతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం కోర్టులో....

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే మేటిదని, దక్షిణాఫ్రికా దేశాల రాజ్యాంగాల రూపకల్పనలో మన రాజ్యాంగం ఆదర్శంగా తీసుకో బడిందని, అటు అటువంటి రాజ్యాంగాన్ని కపాడుకోవటం, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని నిలబెట్టడం ప్రతి దేశ భక్తుని కర్తవ్యం అని కొత్తగూడెంలోని న్యాయవాదులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ గ్రంథాలయ మందిరంలో రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహూ, క్రీడల కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగంధర్, మహిళా ప్రతినిధి మనోరమ నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కె.పుల్లయ్య, కె. పురుషోత్తం, భాగం మాధవరావు, మునిగడప వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీనివాస్, ఎన్.రాజేష్, సింగు ఉపేందర్, మల్లెల ఉషారాణి, జి.వి. హరిప్రసాద్, టి.ముకుంద రాజ్, సి.ఎన్.వి.నగేష్,శాఖ రామకృష్ణ, పి.నాగేశ్వర్ రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, వీవోఏ సంఘం నాయకులు రేష్మ, సత్యవతి మైమునిస స్వరూప, రజిత, అరుణ, సఫియా, జాహీదా, వింధ్య మాధవి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో....

భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తిస్థాయిలో అమలు పర్చడమే బీఎస్పీ లక్ష్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. అంబేద్కర్ జయంతి, బీఎస్పీ 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కామేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, చెనిగారపు నిరంజన్ కుమార్, మాలవత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో....

అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా గ్రంథాల సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డి.వరలక్ష్మి దేవి, జి.మణిమృధుల, రిటైర్డ్ టీచర్ దస్తగిరి, జయరామ్, నిఖిల్ పాఠకులో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేడియో స్టేషన్‌లో...

కొత్తగూడెం ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో శుక్రవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఇన్‌చార్జీ బైరి శ్రీనివాసన్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. ఉద్యోగులు కలిసి మెలసి ఉండాలని, వివక్షలు లేని సమాజం కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక శంకరరావు, బొల్లవరపు ప్రసాద్, ఎన్.శ్రీమన్నారాయణ రెడ్డి, పి.అనంద్, ఎం.బాబుసింగ్, బి.సుగ్రీవ, డి.విజయ్ కుమార్, ఎం.కొటేశ్వరరావు, శనగ స్వామి, నర్సయ్య, సీతాలక్ష్మి క్యాజువల్ అనౌన్సర్స్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ సంక్షేమ సంఘం అధ్వర్యంలో

రామవరంలోని మాదిగ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ డాక్టర్ కుమారస్వామి హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రా పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొయ్యడ వెంకన్న, మాతంగి లింగయ్య, బొంకూరి పోశం, సామర్ల సమ్మయ్య, కొత్తూరు మదనయ్య బరిగెల భూపేష్, కొత్తూరు చుక్కయ్య, రేణికుంట్ల జయరామ్, ఒడ్డురి హరిబాబు. ఇల్లందుల సురేష్, అవునూరి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో...

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ డైరెక్టర్ పిలుపు మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది రోగులకు పండ్లు పంపిణీ, శ్రీజ్యోతి వృద్దుల అనాధ ఆశ్రమంలో వృద్దులకు భోజనం ఏర్పాటు, సూపర్ బజార్ రైల్వే స్టేషన్ దగ్గర పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. వేలాద్రి, డాక్టర్.విజయ్ కుమార్, జి.రమేష్, డిప్యూటీ మేనేజర్, నరసింహారావు, ప్రసాద్, జోగారావు, అంజి, ప్రభాకర్, కిరణ్, హర్షద్, శ్యామ్, ఉజ్జీవ్ రావు, శ్రీనివాస్, నాగరాజు, భరత్, శివ, రాంబాబు, పుల్లయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

నవతెలంగాణ-కొత్తగూడెం లీగల్

అంబేద్కర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం, ఆదర్శమని ఆయన ఆశయాలకు అనుగుణంగా సూచించిన మార్గంలో పయనించి నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శుక్రవారం రుద్రంపూర్ లోని గౌతమ్ పుర్ కమ్యూనిటీ హాలులో జయంతి సందర్భంగ జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఎస్.శంకర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సీఎంపిఎఫ్ ఎం.కనకమ్మ, హైకోర్టు న్యాయవాది పి.వీ.ఎస్ శాస్త్రి, సింగరేణి ట్రాన్స్ పోర్ట్ జనరల్ మేనేజర్ దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే మేటి అని, దక్షిణాఫ్రికా దేశాల రాజ్యాంగాల రూపకల్పనలో మన రాజ్యాంగం ఆదర్శంగా తీసుకో బడిందని, అటు అటువంటి రాజ్యాంగాన్ని కపడుకోవటం, రాజ్యాంగం స్ఫూర్తిని నిలబెట్టడం ప్రతి దేశ భక్తుని కర్తవ్యం అని కొత్తగూడెంలోని న్యాయవాదులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ గ్రంథాలయ మందిరంలో రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహూ, క్రీడల కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగంధర్, మహిళా ప్రతినిధి మనోరమ నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కె.పుల్లయ్య కె.పురుషోత్తం, భాగం మాధవరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎన్.రాజేష్, సింగు ఉపేందర్, మల్లెల ఉషారాణి తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఇంకా జి.వి.హరిప్రసాద్, టి.ముకుంద రాజ్, సి.ఎన్.వి.నగేష్, శాఖ రామకృష్ణ, పి.నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

7 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

వైద్యాధికారి సంఘమిత్ర

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో మొత్తం 7 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని స్థానిక వైద్యాధికారులు సంఘమిత్ర, అర్వపల్లి రేవంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రముతో పాటు సుద్దరేవు, తునికిబండల, రాఘవాపురం, తీగలంచ, రామాంజిగూడెం, కాచనపల్లి గ్రామాలకు చెందిన ఒక్కో వ్యక్తికి కరోనా సోకినట్లు పరీక్షల్లో తేలిందన్నారు. కరోనా వచ్చిన వారు హెూం క్వారంటైన్‌గా ఉండాలని తెలిపారు. కరోనాతో భయపడాల్సిన అవసరం లేదని, ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే సరి పోతుందని వారికి మనోధైర్యం కల్పించారు. మండలంలో ప్రతి ఒక్కరూ మాస్క్ విధిగా ధరించి, భౌతిక దూరం పాటించాలని, ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానికుల్లో ఎవరికైనా దగ్గు, జలుబు లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి

- మాజీ ఎంపీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బాబురావు



నవతెలంగాణ-దుమ్ముగూడెం

లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని మాజీ పార్లమెంట్ సభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మిడియం బాబురావు అన్నారు. సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ములకపాడులోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారతరాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కారని ఆయన అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. లౌకిక ప్రజాస్వామ్యం ఆర్థికస్వాలంభన, సామాజిక న్యాయం, ఫెడరలిజం వంటి రాజ్యాంగ స్వరూపాలకు పెను ముప్పు పొంచి ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు పోవడం అంటే తిరోగమన విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమేనని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ సామ్రాజ్యవాద శక్తులు రాజ్యమేలుతున్నాయని అందుకు బీజేపీ గుత్త సంస్థలకు అనుకూలంగా ఆర్థిక విదానాలను తీసుకు రావడం జరుగుతుం దన్నారు. సామాజిక న్యాయం అందని ద్రాక్షలా తయారైందన్నారు. బీజేపీ మాతృ సంస్థ అయినటు వంటి ఆర్ఎస్ఎస్ అడుగు జాడల్లో పాలన సాగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం కార్పొరేట్ గుత్త సంస్థలను, బారత ప్రభుత్వం రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడానికి నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. అభ్యుదయ శక్తులు పోరాటాలు నిర్వహించడం ద్వారా అంబేద్కర్ ఆశించిన ఫలాలను సాదించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ కుమ్మరికుంట సాంబశివరావు, సర్పంచ్‌లు తిరుపతిరావు, జయ, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

నిషేదిత మావోయిస్టు పార్టీ దళ సభ్యుడు లొంగుబాటు

వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్.జి

నవతెలంగాణ-చర్ల



నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం తూర్పుగోదావరి డివిజన్ దళ సభ్యుడు (మైనర్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 141 బెటాలియన్, సీఆర్పిఎఫ్ 81 బెటాలియన్, సీఆర్పిఎఫ్ అధికారుల ఎదుట శుక్రవారం లొంగిపోయాడు. లొండిపోయిన దళసభ్యుడు 17 ఏండ్లు కలిగిన మైనర్. చర్ల మండలం చెన్నాపురం గ్రామానికి చెందిన మైనర్ బాలుడు. ఇతడు 2020 నుంచి 2022 వరకు నిషేధిత మావోయిస్టు పార్టీకి మిలీషియా సభ్యునిగా పనిచేసి సంవత్సర కాలం నుండి దక్షిణ డివిజన్ సెక్రెటరీ ఆజాద్ వద్ద గన్ మెన్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల జిల్లా పోలీసులు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో దళ సభ్యులుగా పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను పిలిచి చర్ల పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కౌన్సిలింగ్ వలన ప్రభావితుడై తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ అధికారులు ఎదుట లొంగిపోవడం జరిగిందని ఎస్పీ వివరించారు. సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లో చదువుకునే మైనర్లను ఇంటికి ఒకరిని మావోయిస్టు పార్టీలో చేర్చాలని ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, మావోయిస్టు పార్టీలో మైనర్ బాల, బాలికలను బలవంతంగా చేర్చుకుని వారి చేత బట్టలు ఉతికించడం, సామాన్లను మోయించడం, వంట పనులు చేయించడం, గార్డ్ డ్యూటీలు చేయించడం వంటి అకృత్యాలకు పాల్పడుతూ బాలల హక్కులను కాలరాస్తున్నారని ఎస్పీ తెలిపారు. మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులను భరించలేక చాలామంది లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారని, ఇటీవల జిల్లా పోలీసులు ఏర్పాటుచేసిన "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమంలో హాజరయిన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో దళ సభ్యులుగా పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం మైనర్ లొంగిపోవడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి చత్తీస్గఢ్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైంది, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని అమాయకపు ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని ఎస్పీ తెలిపారు.



అనుదినం...జనస్వరం

www.praja.khammam@gmail.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 15 ఏప్రిల్ 2023



ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి సింగరేణీయులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని "నాలెడ్జ్ డే" గా జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్‌లో పని చేసే అసంఘటిత కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జీఎంలు దామోదర్ రావు, సిఎంఓ బిహెచ్. వేంకటేశ్వర రావు, శశిధరరాజు, లైసన్ ఆఫీసర్లు వి.కృష్ణయ్య, మాల కొండయ్య, ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ సంఘం నాయకులు అంతోటి నాగేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, భానోత్ కర్ణ, ఓదెలు, టిబిజికేఎస్ ప్రతినిధి పి.శంకర్, సిఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, డిజిఎం పర్సనల్ కె. శ్రీనివాసరావు, సివిల్, పర్సనల్, ఈఅండ్‌ఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతి పౌరుడు ప్రతిన పూనాలి : సీపీఐ(ఎం)

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నేతలు

నవతెలంగాణ-భద్రాచలం

దేశాన్ని పాలిస్తున్న మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతి పౌరుడు ప్రతిన పూనాలని సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డిలు పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల రహిత సమాజం కోసం కృషి చేశారని, సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత మొదలగు దురాచారాలకు వ్యతిరేకంగా చివరి వరకు పోరాడారని అన్నారు. సామాజిక న్యాయం లక్ష్యంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అది నేడు ప్రమాదంలోకి నెట్టబడుతుందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం ధ్వంసం చేయబడుతుందని, సామాజిక న్యాయమును చిన్నాభిన్నం చేసి కుల వ్యవస్థను పెంచి పోషించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకువచ్చేదానికి పూనుకుంటున్నారని దానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు, ప్రజాస్వామ్యవాదులు పోరాడాలని అన్నారు. అంటరానితనం వివక్షత దోపిడీ లేని నూతన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, సీనియర్ నాయకులు బి.బి.జి.తిలక్, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, మందా రమణయ్య, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, గిరిజన సంఘం నాయకులు జోగారావు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలపై అంబేద్కర్‌కు వినతి

- డిమాండ్ల సాధనకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం
- ఈ నెల 17 నుండి నిరవదిక సమ్మె
- సీఐటీయూ పట్టణ కన్వీనర్ కె.సత్య

నవతెలంగాణ-పాల్వంచ



తెలంగాణ ఐకేపీ వీఓఏల ఉద్యోగ సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపి వీఓఏల సమస్యలపై అంబేద్కర్‌కు సీఐటీయూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ కె.సత్య మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పలు డిమాండ్ల సాధనకై ఐకేపీ వీఓఏలు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. చాలీచాలని జీతాలు రూ.3900 మాత్రమే ఇస్తూ గొడ్డు చాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం దిగొచ్చేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఇప్పటికే మండల జిల్లా రాష్ట్ర అధికారులకు వినతిపత్రాలు శాంతియుత ఆందోళన నిర్వహిస్తున్నారని నేటికి ప్రభుత్వం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న విమర్శించారు. వీఓఏల శ్రమను గుర్తించని రాష్ట్ర ప్రభుత్వం వైఖరి పట్ల విసిగి వేసారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కు తోచని పరిస్థితి వల్ల నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించకుంటే ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాములు విఓఏల పట్టణ అధ్యక్షులు అనురాధ, కార్యదర్శి రమేశ్, కోశాధికారి రమాదేవి, ఉమా, రోజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



దేశభక్తి పేరుతో సంపద కొల్లగొడుతున్న మోదీ ప్రభుత్వం

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

నవతెలంగాణ-దుమ్ముగూడెం

కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో దేశ సంపదను కొల్లగొడుతూ కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ఆరోపించారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర చర్ల మండలంలో ప్రారంభమై శుక్రవారం దుమ్ముగూడెం చేరుకుంది. పోరు యాత్ర బృందానికి సిపిఐ శ్రేణులు పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో లక్ష్మీనగరం చేరుకుంది. లక్ష్మీనగరం సెంటర్‌లో సిపిఐ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ... దేశ భక్తులుగా చలామని అవుతున్న బిజెపి పార్టీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్క చెమట చుక్క కూడా కార్చలేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు మోడీ పాలనకు చమరగీతం పాడేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికార బీఆర్‌ఎస్ పార్టీతో పొత్తు ఉన్నప్పటికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 2.50 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు అందజేయాల్సి ఉందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకోసం కమ్యూనిస్టులు ఐక్యంగా కలసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్, జిల్లా సమితి సభ్యులు కుంజా శ్రీనివాసరావు, కల్లూరి వెంకటేశ్వరరావు మాజీ ఎంపి మిడియం బాబురావు, మర్మం చంద్రయ్య , రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పాల్వంచ



పాల్వంచలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిలభారత షెడ్యూల్డ్ కులాల,షెడ్యూల్డ్ జాతుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీఎం రోడ్డులోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రకాశరావు, కాల్వ దేవదాసు, కాల్వ భాస్కర్, రాజేంద్రకుమార్, దాసరి నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాస్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాలశ్రీనివాసరావు, ఎస్‌విఆర్‌కే ఆచార్యులు, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొడ్డా రవికుమార్, జిల్లా ఐద్వా నాయకురావు ఎం.జ్యోతి, సత్య, ఎడవల్లి కృష్ణ, నూకల రంగారావు తదితరులు పాల్గొనగా ఉపకులాల ఉద్యోగస్తుల సంఘం జాతీయ మాలమహానాడు సంయుక్త ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూర్గుల విజయభాస్కర్, జాతీయ మాలమహానాడు కార్యదర్శి తుప్పుడు శివకుమార్, ఉప్పెన కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీఎస్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కేటిపిఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ ఎస్సీలు డిఈలు ఉద్యోగ కార్మిక మహిళా ఉద్యోగులు ఐక్యవేదిక సభ్యులు కూరపాటి రమేశ్, తిప్పారపు రమేశ్, పాల్గొన్నారు. హెచ్ 142 ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవి రామారావు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసాచారి, బి.సత్యరాజ్‌స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్ పాల్గొన్నారు. దంతెల బోర ఎస్సీ కాలనీ గ్రామపంచాయితీలో అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత గద్దల రమేశ్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో పాల్వంచలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు కొల్లపూడి ప్రవీణ్‌కుమార్, కోలా మల్లిక, కేతిని కుమారీ, రాజేశ్వరి, సరోజ, మర్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు గత తొమ్మిదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సామాజిక న్యాయాన్ని ప్రభుత్వ రంగాన్ని సమాధి చేయడం లక్ష్యంగా పని చేస్తున్నదని, అన్ని తరగతుల ప్రజలకు హాని కరంగా మారిన బీజేపీని ఇంటికి సాగనంపడట మే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ అన్నారు. సారపాకలోని ఐటీసీ బీపీఎల్ గేట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా అధ్యక్షతన డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి సభలో ఏ.జే.రమేష్ మాట్లాడారు. బాల్య దశ నుంచి అంబేద్కర్ అనేక రకాల అవమానాలకు, వివక్షతకు గురై అనేక బాధలు అనుభవించారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడిగా ఉండి భారత దేశంలో ఉన్న మెజారిటీ ప్రజల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభ్యం కావాలంటే ప్రభుత్వ రంగం ఏర్పాటు ఒక్కటే పరిష్కారం అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్‌ని దేశంలో మాత్రమే కాక, ప్రపంచం యావత్తు ప్రజలంతా గౌరవించే గొప్ప సామాజిక విప్లవకారుడని ఆయన అన్నారు. గెట్ మీటింగ్ సందర్భంగా తొలుత ఎ.జె.రమేష్, వెంకటేశ్వర్లులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, ఐటీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు చక్కయ్య, రాములు, వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సారపాక పార్టీ కార్యాలయంలో...

సారపాక సీపీఐ(ఎం) కార్యాలయంలో కనకం వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బతికించాలన్న కాపాడుకోవాలన్న కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని లౌకిక పార్టీలు కలిసి ఓడించాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల వెంకటేశ్వర్లు, బర్ల తిరపతయ్య, యాత్రంకి అప్పారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

మాహా మేధావి అంబెడ్కర్ అని సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య అన్నారు. మండలంలోని మోతె గామంలో యువకులు, సీఐటీయూ మండల కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కషి చేద్దాం : జడ్పీటీసీ

అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరు కృషి చేద్దామని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండలంలో పలు పంచాయతీలలో జయంతి వేడుకలలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ముత్యాలమ్మ, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు అనుబంధ సంఘ నాయకులు, మండల నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు జయంతి వేడుకలు..

బూర్గంపాడులో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదిన మహోత్సవ వేడుకలలో మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ, పాండవ బస్తి నుండి పెద్ద ఎత్తున యువతీ, యువకులు, పెద్దలు అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆనందంగా పాల్గొని ఘనంగా పర్వదిన వేడుకను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కే.వి.రమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కే.వి.రమణ, గాడిద దామోదర్, గాడిద ఈశ్వర్, నరహరి, రాంబాబు, బీఆర్‌ఎస్ నాయకులు సుబ్రహ్మణ్యం, నాగరాజు, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, బర్ల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల రాజకీయ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఎంపీటీసీ ముడ్ గణేష్, అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, నరేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇల్లందు మండల, టౌన్ ప్రాంతాలలో కొత్త బస్టాండ్, బిల్డింగ్ వర్కర్స్ అడ్డా, 14 నంబర్ బస్తి, సంజయ్ నగర్, రాజీవ్ నగర్, వినోబా భావే కాలనీ ఏరియాలలో సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా, వ్యకాస, ఆవాజ్ సంఘాల అధ్వర్యంలో కొత్త బస్టాండ్ నందు జయంతి వేడుకలు నిర్వహించారు. పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. సహపంక్తి భోజనాలు నిర్వహించారు. మండల ప్రజాసంఘాల నేతలు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్, వెంకటమ్మ, మోహన్ రావు, సంధ్య, ఎస్కే ఖాదర్‌లు మాట్లాడారు.

ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో : ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ జె.ముఖేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కోర్టు నుంచి న్యాయవాదులు ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్ నాయక్, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కే.ఉమామహేశ్వరరావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ప్రసంగించారు.

జీఎం ఆధ్వర్యంలో : జెకె కాలనీలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలను ముఖ్య అతిథి ఏరియా జీఎం ఎం.షాలెంరాజు పాల్గొనారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. తదుపరి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జెకె బస్ స్టాప్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్‌ని కట్ చేశారు.

మున్సిపల్ కార్యాలయంలో : మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరు : కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించడమే అంబేద్కర్‌కు నిజమైన నివ్వాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మడి నరసింహారావు, ఎం.లక్ష్మణరావు, రాజు, తోట పద్మ, వై.నాగలక్ష్మి, వీరన్న గిరిజన నాయకురాలు, సీఐటీయూ సీనియర్ నాయకులు ఎస్.వెంకట్రావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో : పీవీ కాలనీ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో (సిఐటియూ) కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మధు, నంద, ఈశ్వరరావు, విల్సన్ రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంఎస్ ప్లాంట్ వద్ద : మణుగూరు సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు భాగంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఉప్పతల నరసింహారావు, మణుగూరు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ కోశాధికారి టి.కృష్ణయ్య, ఎస్ఎంఎస్ ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

బీటీపీఎస్‌లో : బీటీపీఎస్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఈ బిచ్చన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బి.పార్వతి, టి.శ్రీనివాసరావు, డబ్బ్యా రమేష్ బాబు, ఎస్.వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, బి.శ్రీనివాసరావు, డీఈ సెప్టీ జి.ఆనంద్, ప్రసాద్, కార్మిక సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ నాగేశ్వరావు, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ భీరం సుధాకర్ రెడ్డి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రామూర్తి, నాగరాజు, ప్రసాద్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అఖిలపక్ష రాజకీయ నాయకులు, దళిత సంఘాలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ములకలపల్లి : అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలోని వ్యకాస, సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పోడియం వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, బిబినేని శివ, దినేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం : అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అదేవిధంగా దేశంలో అమల్లోకి వస్తున్న నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బి.మురళిమోహన్, జిల్లా కోశాధికారి ఎస్.వి.జిల్లా కార్యదర్శులు ఎం.పద్మరాణి, డి.దాస్, ఎస్.శైలజ, జిల్లా కమిటీ సభ్యులు తేజావత్ బాలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న అంబేద్కర్ అందరివాడు

అంబేద్కర్ అందరివాడని భద్రాచలం జీసీసీ డివిజన్ మేనేజర్ విజయ్ కుమార్ అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జీసీసీ భద్రాచలం మేనేజర్ దావీదు, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు అలవాల రాజా పెరియర్, ప్రముఖ అంబేద్కరిస్ట్ ఈటే రాజేశ్వరరావు, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు భీంపాక పెదరాజు, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రవికుమార్, దళిత విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదానం

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సరోజినీ వృద్ధాశ్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. 200 మంది వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, సరెళ్ళ వెంకటేష్, సీపీఐ(ఎం) పార్టీ డివిజన్ నాయకులు ఎంబి నర్సారెడ్డి, కారుమంచి సతీష్, కనకరాజు, జయరాజు, యేసు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి : మండల కేంద్రంలో ప్రధాన సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పద్మ, ఎంపీపీ లలిత, ఎస్సై షాహిన పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వెంకటరామకృష్ణ అనే బాలుడు పోలీస్ డ్రస్ వేసుకొని సబ్ ఇన్స్పెక్టర్‌తో కలసి అంబేద్కర్‌కి పులా మాల వేయడంతో బాలుడు ఆకర్షణీయంగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, చల్లా రమేష్, రాంబాబు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పినపాక : మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, పంచాయతీల ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు స్థానిక ఎస్సై నాగుల్ మీరా ఖాన్ హాజరయ్యారు. ఉప్పాకలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. 23 గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.

జూలూరుపాడు : స్థానిక వెంకన్నపాలెం శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాస నరేష్ హాజరై మాట్లాడారు. వెంకటి లక్ష్మయ్య, అభిమిత్ర, పవన్, నవదీప్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిలియంట్‌లో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-బూర్గంపాడు



మండలంలోని సారపాక బ్రిలియంట్ హైస్కూల్, జూనియర్ కాలేజ్ నందు అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి.ఎన్.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం బి.యన్.ఆర్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచానికే గొప్ప ఆదర్శనీయుడని సామాజిక ఉద్యమ నిర్మాత రాజ్యాంగ రూప శిల్పి, సామాజిక న్యాయం సమానత్వం అనే సిద్ధాంతాలను ఆయన ఆయుధాలుగా మలుచుకొన్న మహోన్నత శక్తి అంబేద్కర్ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.యన్.ఆర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.























టేకులపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అండ్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు లక్కినేని సురేందర్ రావు, ఎంపీపీ భూక్యా రాధ సైదులు నాయక్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, పెగళ్లపాడు ఎంపీటీసీ బానోత్ సరోజినీ, టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత శ్రీనివాస్, కోయగూడెం సర్పంచ్ కోరం ఉమా సురేందర్, గోల్యాతండా సర్పంచ్ బోడ నిరోషా మంగీలాల్ నాయక్, రెడ్యా నాయక్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, చంటి, నాగేంద్రబాబు, సీఈవో ప్రేమ చారి, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఆమె జీవితమంతా పోరాటానికే అంకితం

పుతుల్ కుమారి... ఓ సామాజిక కార్యకర్త. చంబల్‌లో డకాయిట్లను బలంగా ఎదుర్కొన్నారు. చెల్లెళ్ల జీవితాలు, మహిళల హక్కుల కోసం పోరాడేందుకు తాను ఒంటరిగా మిగిలిపోయారు. తన జీవితమంతా సమాజ సేవకే అంకితం చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా అడుగులు ముందుకే వేశారు. అలాంటి ఆమె తన జీవితంలో ఎదురైన ఇబ్బందులను, విజయాలను ఇలా పంచుకున్నారు.

మొదటిసారి నా పెండ్లి గురించి చర్చ వచ్చినప్పుడు ఎనిమిదో తరగతి చదువుతున్నాను. ఆ వయసులో నేను చదువు కోవాల్సిన అమ్మాయిని. నా జీవితంలో ఏదో ఒకటి సాధించాల్సి వుంది. కానీ 50 ఏండ్ల కిందట అమ్మాయిలు దీనికి అర్హులుగా పరిగణించబడలేదు. చేతులకు పసుపు రంగు వేసి వాటిని వదిలించుకోవడానికి ఏదో ఒకవిధంగా ప్రయత్నిస్తున్నారు. అప్పుడే కాదు ఇప్పటికీ ఆడపిల్లలను భారంగా పరిగణిస్తున్నారు.

మహిళా హక్కుల కోసం...

నేను ఇలాంటి వ్యవస్థ నుండి బయటపడాలని నిర్ణయించుకున్నాను. దానికోసం మొదట కుటుంబ సభ్యులతో, ఆ తర్వాత సమాజంతో, వ్యవస్థతో గొడవ పడ్డాను. ఈ ఘటన జరిగి 50 ఏండ్లు దాటింది. ఆ తర్వాత నేను పెండ్లి గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. నా జీవిత మంతా మహిళల హక్కుల కోసం పోరాడటానికి అంకితం చేశాను. నా జీవితంలో చేయాలనుకున్నదంతా చేశాను. చదువుతూ, రాస్తూ నా భవిష్యత్‌ను రూపొందించుకున్నాను. లక్షలాది మంది మహిళల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి ప్రయత్నించాను.

పెద్దగా అవగాహన లేకపోయినా...

మా అమ్మమ్మ బ్రిటీష్ వారితో పోరాడ గలిగింది. నేను కనీసం నాపై, ఇతర మహిళ లపై కొనసాగుతున్న వివక్షతో పోరాడగలనని అనుకున్నాను. ఇది 1975నాటి సంగతి. అప్పుడు మా కుటుంబం కోల్‌కతాలో నివసించేది. ఆ కాలంలోనే ఇంటి నుంచి బయటకు వెళ్లి సామాజిక జీవితంలో పాలు పంచుకోవడం ప్రారంభించాను. నేను చాలా చిన్నదాన్ని. పెద్దగా అవగాహన లేదు. అయినా ధైర్యం తెచ్చుకుని ఏదో ఒక మురికివాడకు వెళ్లి అక్కడ బాలికలకు చదువు ఆవశ్యకతను వివరిస్తూ వుండే దాన్ని. కొన్నిసార్లు ఏదో దాబాకి వెళ్లి అక్కడ పాత్రలు కడుగు తున్న పిల్లలను చూసే దాన్ని. దీని పట్ల నిరసన వ్యక్తం చేసే దాన్ని. నా సామాజిక జీవితం ఇలా మొదలైంది.

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా...

ఎమర్జెన్సీకి అర్థం తెలియదు. కానీ ఏదో తప్పు జరుగుతోందని మాత్రం తెలుసు. 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించారు. నిజం చెప్పాలంటే ఆ సమయంలో దాని అర్థమేమిటో కూడా నాకు తెలియదు. కానీ జరుగుతున్నది సరైనది కాదని, దీనికి వ్యతిరేకంగా స్వరం పెంచాలని కచ్చితంగా తెలుసు. అలా నేను జెపి ఉద్యమంలోకి దూకాను. ఇది నా కుటుంబ సభ్యులకు చాలా కష్టంగా ఉండేది. అమ్మాయి జైలుకు వెళితే ఇంటి గౌరవం అంతా మట్టిలో కలిసిపోతుందన్నారు. కానీ నేను ఆగలేదు, ఒక విధంగా నాలోని తిరుగుబాటు అమ్మాయి బయటకు రావడం, సామాజిక ఉద్యమాలలో భాగం కావడం ప్రారంభించాను. ఇది నా జీవితంలో కొత్త ప్రారంభం.

వీధుల్లో హోలీ ఆడాను

నా ప్రాథమిక విద్యాభ్యాసం కోల్‌కతాలో జరిగింది. కుటుంబ వ్యాపారంలో నష్టం రావడంతో కుటుంబమంతా యూపీలోని ఉన్నావ్‌కు మారింది. నేను కోల్‌కతాలో ఉన్నప్పుడే నా హక్కుల కోసం పోరాడవలసి వచ్చింది. దాంతో ఉన్నావ్ వచ్చిన తర్వాత నాపై ఆంక్షలు పెరిగాయి. కానీ నేను ఆ పరిమితులన్నింటినీ అంగీకరించడానికి నిరాకరించాను. ఆ రోజుల్లోనే హోలీ వచ్చింది. నేను అబ్బాయిల మాదిరిగానే వీధిలో, ఇంటింటికీ తిరికి హోలీ ఆడాలని నిర్ణయించుకున్నాను. మానాన్నకు బాగా కోపం వచ్చింది. మళ్ళీ మరో పెండ్లి సంబంధం చూశారు. కానీ ఆ అబ్బాయి జాతకం దొరకలేదు. దాంతో రెండో పెళ్లి సంబంధం కూడా చేసుకోకుండా కాపాడబడ్డాను.

పెండ్లి చేసుకోకుండా...

సంపాదించడం మొదలు పెట్టాక కాస్త తెలివి పెరిగింది. కుటుంబ బాధ్యత కూడా తీసుకు న్నాను. నా చెల్లెళ్లకు పెళ్లిళ చేశాను. నేను మాత్రం సామాజిక సేవలో మునిగి పోయాను. నా పెండ్లి గురించి ఆలోచించే అవకాశం నాకు రాలేదు. పెళ్లి చేసుకోకుండానే సమాజం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాను.

అధ్యయనం ప్రారంభించాను

ఉన్నావ్ వచ్చిన తర్వాత కుటుంబ ఆర్థిక పరిస్థితి కాస్త దిగజారింది. అటువంటి పరిస్థితిల్లో నేను కూడా ఏదైనా చేయాలని ఆలోచించాను. ఉన్నత విద్యాభ్యాసం తర్వాత పరిశో ధన, అధ్యయనం చేయాలని నిర్ణ యించుకున్నాను. ఎందు కంటే నేను ఏక కాలంలో సామా జిక సేవ చేయగలిగే రంగం ఇదే. కాన్పూర్, ఢిల్లీ, అలహాబాద్‌లో పనిచేశాను. గోవింద్ వల్లభ్ పంత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, గాంధీ స్మృతి దర్శన్‌తో పాటు అనేక ఇతర పరిశోధనా కేంద్రాల్లో కూడా పనిచేశాను. మహిళలు, బాలకార్మికులపై అధ్యయనం చేశారు. ఈ సమయంలో నేను దేశమంతా తిరిగాను.

భయంతో ఇంట్లో కూర్చోలేదు

ఒకసారి నేను చంబల్‌లోని స్త్రీలపై పరిశోధన చేస్తున్నాను. ఆ రోజుల్లో దొంగలంటే చాలా భయం. అయినా ఆ పనిచేయాలని నిర్ణయించుకున్నాను. ఒకసారి మా బృందం మొత్తం డకాయిట్‌ల చుట్టూ చేరింది. అయితే ఈ ప్రాంత అభ్యున్నతికి కృషి చేస్తున్నామని వారికి నచ్చజెప్పగలిగాం. అలాగే నక్సలైట్ ప్రభా విత ప్రాంతాల్లో కూడా పనిచేశాను. ఎన్ని కష్టాలు వచ్చినా ఎప్పుడూ భయంతో ఇంట్లో కూర్చో లేదు. ఎన్నో ఏండ్ల కిందట నా కుటుంబంపై తిరుగుబాటు చేసి కోల్‌కతాలో బయటకు వచ్చాను. ఆ తర్వాత కూడా డకాయిట్‌లు, నక్సలైట్లు కూడా నా ఉద్దేశాన్ని మార్చుకోలేక పోయారు.



ఈరోజు నేను నా జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే చాలా తృప్తి కలుగుతుంది. అది ఎవరికైనా ఉపయోగపడేలా కనిపిస్తోంది. చంబల్‌లోని కఠినమైన, నక్సలైట్ ప్రాంతాలతో పాటు మహిళల హక్కుల కోసం పోరాడాను. నాకు జరిగిన అన్యాయాన్ని చూసి కోపం వచ్చేది. ఇంటి నుండి బయటకు వెళ్లి నిరసన

ఆపడానికి ప్రయత్నించినా...

తెలపాలని నిర్ణయించుకున్నాను. అన్నింటిలో మొదటిది నేను ఆడ పిల్ల కాబట్టి నాపై వివక్ష చూపించారు. బయటకు వెళ్లకుండా ఆపే ప్రయత్నం చేశారు. మా అమ్మమ్మ స్వాతంత్ర్య సమర యోధురాలిగా ఉంది. ఇంట్లో స్త్రీ శక్తికి ఇంత గొప్ప ఉదాహరణ ఉన్నప్పటికీ నన్ను ఆపడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉండేవి.



ఒంటరిగా మిగిలిపోయింది

1984లో దేశం అల్లర్లలో చిక్కుకుంది. నేను ఆ రోజుల్లో ఉన్నావ్‌లో ఉన్నాను. ఇతర ప్రాంతాల వార్తలు చదివాక కనీసం నా నగరమైనా కాపాడుకోవాలని అనిపించింది. రెండుసార్లు ఆలోచించకుండా నగరానికి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. అల్లర్ల ప్రభావిత ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజలకు ధైర్యం చెప్పడం ప్రారంభించాను. ఒక అమ్మాయి ఇలా చేయడం చూసి ప్రజలు కూడా నన్ను ఇష్టపడ్డారు. నా లక్ష్యంలో చాలా వరకు విజయం సాధించాను. మొదటి సారి చుట్టుపక్కల వారు నా పనిని మెచ్చుకున్నారు.

సాబుదానా తీసుకోండి

ఉరుకుపరుగుల జీవితంలో చాలామంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బరువు తగ్గడం అనేది ఒక సవాలుగా మారింది. పనిలో బిజీగా ఉండేవారు ఆకలిగా అనిపించినప్పుడు అనారోగ్యకరమైన వాటిని తింటారు. అలాంటి వారు.. సాబుదానా తీసుకోని సులభంగా బరువు తగ్గవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. సాబుదానాలో ప్రొటీన్, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీనితో పాటు క్యాలరీల పరిమాణం కూడా చాలా తక్కువగా కనిపిస్తుంది. అటువంటి పరిస్థితిలో సాబుదాన బరువు తగ్గడానికి, అలాగే ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..

- బరువు తగ్గడానికి ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే సాబుదానా తినండి. చాలా సార్లు మనం బరువు తగ్గే క్రమంలో ప్రోటీన్‌లను ఆహారంలో చేర్చుకోలేకపోతున్నాం. దాంతో బరువు తగ్గిన తర్వాత లోపల నుంచి మనల్ని బలహీనంగా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో ఆహారంలో సాబుదానాను చేర్చుకుంటే.. ఆరోగ్యకరమైన మార్గంలో బరువు తగ్గవచ్చని సూచిస్తున్నారు.
- బరువు తగ్గేటప్పుడు చాలా మంది కడుపులో కొన్ని రకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో సాబుదానా తీసుకుంటే మలబద్ధకం సమస్య దూరమవుతుంది. దీని కోసం సాబుదాన గంజి లేదా ఖిచిడిని చేసుకొని తినవచ్చు. అదే సమయంలో ఇందులో ఉండే ఫైబర్ బలబద్ధకం సమస్యలను తగ్గిస్తుంది.
- సాబుదానా తినడం వల్ల పదే పదే ఆహారం తినాలనే కోరికను నియంత్రించుకోవచ్చు. ఎందుకంటే ఇవి రోజంతా శక్తితో నిండిన అనుభూతిని కలిగిస్తాయి. ఇందులో ఉండే క్యాలరీలు పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. దీని వల్ల ఇతర ఆహారం తినకుండా నియంత్రించుకోగలుగుతారు. దాంతో ఊబకాయం కూడా తగ్గుతుంది.
- దీనితో చేసిన ఖిచిడీని తీసుకోవడం మధుమేహ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం, ఐరన్ షుగర్ లెవెల్‌ను అదుపులో ఉంచుతాయి.



బీఆర్ఎస్‌కు జై కొడుతున్న ఔరంగాబాద్

- గులాబీ గూటికి వివిధ పార్టీల కీలక నేతలు : ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లో చేరడానికి వివిధ పార్టీల నేతలు వస్తున్నారని పీయూసీ చైర్మెన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి తెలిపారు. ఔరంగాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల కీలక నేతలు గులాబీ గూటికి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఔరంగాబాద్ తాలుకా ప్రెసిడెంట్ నితిశ్‌రాథోడ్, బంజారా బ్రిగేడ్ జిల్లా అధ్యక్షుడు ఛత్రపతి మహేష్‌రాథోడ్, బంజారా బ్రిగేడ్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్‌రాథోడ్, లల్లారాథోడ్, వినోద్‌చౌహాన్, సందీప రాథోడ్, ప్రేమ్‌దాస్ రాథోడ్ తదితరులు కూడా బీఆర్ఎస్‌పార్టీలో ఉన్నారు. మహరాష్ట్ర జయ సంఘర్ష్ వెహికిల్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ హల్నర్, వైస్ ప్రెసిడెంట్ అబ్బాస్‌ఖాన్, కమిటి సభ్యులు రమేష్ కోల్తే, రవింద్ర షద్కే, సోమనాథ్ గైక్వాడ్, రవింద్ర అడావ్, జ్ఞానేశ్వర్ హల్నర్ తదితరులు చేరారు. ఇంకా మానోహిత్ లోక్షై పక్ష్ పార్టీ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు కష్ణ గైక్వాడ్ కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మోడల్ తమ రాష్ట్రంలోనూ అమలు కావాలంటే బీఆర్ఎస్‌తోనే అది సాధ్యమని మహారాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మెన్ వేణు గోపాలచారి, ఔరంగాబాద్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హర్షవర్ధన్ జాదవ్, అభయ్‌పాటిల్, ఖదీర్ మలనా, దిలీప్ గోరే, అంకిత్ యాదవ్, శివాంజ్ యాదవ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)

నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ దేశ రాజ్యాంగ పరిరక్షణ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే ప్రస్తుత దేశ పాలకుల లక్ష్యమని, దేశంలో ప్రాచీన కాలం నుంచి ప్రజాస్వామ్యం ఉన్నదని మోడీ ప్రభుత్వం చెబుతోందని అన్నారు. రాజు మాత్రమే అన్ని ప్రయోజనాలను పొందే వ్యవస్థను వారు ప్రజాస్వామ్యంగా అభివర్ణిస్తున్నారని ఎద్దేవా చేశారు. పౌరులందరికీ సమాన హక్కులుండే ప్రజాస్వామ్యం కావాలని అంబేద్కర్ కలలు కన్నారని పేర్కొన్నారు. కానీ దేశంలో అసమానతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయని, దిగువన ఉన్న జనాభాలో 50 శాతం మంది సంపదలో 3 శాతం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. వర్గ పోలరైజేషన్ సృష్టించి ప్రజలను దోచుకుంటు న్నారని విమర్శించారు. దేశంలో అందరి ఓటు సమానమైనప్పటికీ అదానీలు, అంబానీలకు ప్రత్యేక రక్షణ లభిస్తోందని తెలిపారు. కోట్లాది మంది పేదలుగా మారుతున్నారని, సామాజిక అన్యాయాన్ని పెంచే విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం జరగాలని సీతారాం ఏచూరి అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను దోచుకోవడం, ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగాల కోసం రిజర్వేషన్ల ప్రయోజనాన్ని కోల్పోతున్నారన్నారు. సామాజిక అన్యాయాన్ని తొలగించేందుకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సామాజిక న్యాయమనేది కేవలం ప్రకటనలకే మాత్రమే పరిమితమైందన్నారని విమర్శించారు. నిరుద్యోగం ప్రబలిందని, ద్రవ్యోల్బణం వల్ల నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయని, ఎనిమిదేండ్లుగా కార్మికుల నిజమైన వేతనాలు పెరగలేదని తెలిపారు.

తెలంగాణ, ఏపీ భవన్‌ల్లో అంబేద్కర్ జయంతి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవన్ల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, తెలంగాణ భవన్ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, సమానత్వం కోసం శ్రమించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ (పిఆర్సీ) ఆదిత్యనాథ్ దాస్, అడిషనల్ రెసిడెంట్ కమిషనర్, స్పెషల్ కమిషనర్ ఎన్.వి రమణా రెడ్డి, ఎఆర్సీ హిమాన్షు కౌశిక్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ (ఆర్‌సి) గౌరవ్ ఉప్పల్, ఇరు భవన్‌ల సిబ్బంది, పోలీసులు అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలిత ఏపి భవన్ పిఆర్సీ, ఏఆర్సీ, తెలంగాణ భవన్ ఆర్సీలు జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మాజీ ఎంపీ జె. వి. మహేశ్వర రావ్ పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం తిరుపతి, విశాఖపట్నం, రాజమండ్రికి చెందిన చిన్నారులు సంగీత, నృత్య సాంస్కృతిక అంశాలను ప్రదర్శించారు.

అంబేద్కర్ చెప్పిన దానికి భిన్నంగా భారత్ : బృందాకరత్



పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్ మాట్లాడుతూ 70 ఏండ్ల క్రితం అంబేద్కర్ చెప్పిన దానికి, ఇప్పుడు దేశంలో జరుగుతున్న దానికి సంబంధము ందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ దేశ పౌరులుగా ఉండి రాజకీయ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎఐఎడబ్ల్యుయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ దేశంలో మోడీ సర్కార్ పాలన దళిత వ్యతిరేకంగా ఉందని అన్నారు. దళితులపై దాడులు ప్రభుత్వ మద్దతుతో పెరుగుతున్నాయని విమర్శించారు. డీఎస్ఎంఎం రాష్ట్ర కార్యదర్శి నత్తు ప్రసాద్ మాట్లాడుతూ దళితులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. జననాట్య మంచ్ కార్యకర్తలు వీధి నాటకం ప్రదర్శించారు. పార్లమెంట్ స్ట్రీట్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఉపన్యాసాలు, కళా కార్యక్రమాలు, పుస్తక ప్రదర్శన, ప్రదర్శన, భోజన వంపిణీ నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ దంకర్, ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ విగ్రహం కాదు..విప్లవం





(మొదటిపేజీ తరువాయి)

నాయకులు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు గ్రహించాలనీ, మంచి పనులు చేసే వారిని ఆదరించాలని కేసీఆర్ సూచించారు. తమ ప్రభుత్వం పదేండ్లలో దళితుల అభివృద్ధి కోసం లక్షా 25వేల కోట్లు ఖర్చు చేసిందనీ, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు అమలు చేస్తున్నామని కేసీఆర్ వివరించారు. బీఆర్ఎస్ ప్రకటించిన తర్వాత మహారాష్ట్రలో మంచి ఆదరణ లభించిందని, యూపీ, బీహార్, బెంగాల్‌లో కూడా అవే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. దేశంలో రాబోయే రాజ్యం మనదేననీ, ఏటా 25లక్షల దళిత కుటుంబాలకు దళిత బంధు ఇచ్చి తీరుతామని దాయన ప్రకటించారు. ప్రజలు గెలిచే రాజకీయం రావాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంబేద్కర్ మహోన్నత విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు తన జన్మధన్యమైందని అన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో లక్షా 25వేల దళిత కుటుంబాలకు దళిత బంధు అమలు చేస్తామని సభాముఖంగా ప్రకటించారు. ప్రసంగం ప్రారంభంలో కేసీఆర్ చేసిన జై భీం నినాదాలకు ప్రజలనుంచి విశేష స్పందన లభించింది.

ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం అమలవుతున్న పథకాలను వివరించారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. సీఎస్ శాంతకుమారి స్వాగతోపన్యాసం చేస్తూ.. హైదరాబాద్ నగరం నడిబొడ్డున ప్రపంచంలోనే ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఇది ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. అంబేద్కర్ విగ్రహం ప్రజలందరి నిత్య చైతన్య దీప్తి అని అన్నారు. సభా ప్రారంభంలో ప్రకాశ్ అంబేద్కర్‌ను సీఎం కేసీఆర్ ఘనంగా సన్మానించారు. దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్(డిక్కీ)కి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రెండెకరాల భూమి పట్టాను ఆ సంస్థ బాధ్యులు నర్రా రవికుమార్‌కు సీఎం అందజేశారు. 'దళిత బంధు విజయగాథలు' వీడియో సీడీని ప్రకాశ్ అంబేద్కర్ ఆవిష్కరించారు.



హుస్సేన్ సాగర్ తీరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ మహా కాంస్య విగ్రహాన్ని ప్రకాశ్ అంబేద్కర్‌తో కలిసి కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెలీకాప్టర్ నుంచి అంబేద్కరునిపై పూల వర్షం కురిపించగా.... జై భీం నినాదాలతో సాగర తీరం మార్మోగింది. కేసీఆర్, ప్రకాశ్ అంబేద్కర్, మంత్రులు, అధికారులతో పాటు తరలి వచ్చిన ప్రజలంతా అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బేస్ భవన్‌లో ఏర్పాటు అంబేద్కర్ ఫొటో ఎగ్జిబిషన్‌ను వారు తిలకించారు. ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన ఆత్మబంధువు అంబేద్కరుడు డాక్యుమెంటరీని సీఎం, ప్రకాశ్ అంబేద్కర్ తిలకించి సంతృప్తిని వ్యక్తం చేశారు.



ఆకట్టుకున్న కళా రూపాలు..

విగ్రహావిష్కరణ సందర్భంగా సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో నిర్వహించిన కళారూపాలు.. ఉర్రూతలూగించాయి. అంబేద్కర్ జీవితం, ఆయన ఆదర్శాలు, ఆయన రాసిన రాజ్యాంగాన్ని ఉద్దేశించిన ఆలపించిన పాటలు సభికులతో హర్షధ్వానాలు చేయించాయి.

మోడీజీ..మా కోసం బడి కట్టండి

(మొదటిపేజీ తరువాయి)

20 లక్షల మంది చూడగా, 1.16 లక్షల మంది లైక్ కొట్టారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తాను చదువుకుంటున్నానని ఐదు నిమిషాల నిడివి కలిగిన ఆ వీడియోలో విద్యార్థిని తెలిపింది. పాఠశాల అంతటా ఆమె కలియతిరుగుతూ సౌకర్యాల లేమిని ఏకరువు పెట్టింది. అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదని వాపోయింది. బీజేపీ లెఫ్టినెంట్ పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో..చిన్నారి ఆవేదన మోడీ పట్టించుకుంటారా..అన్నదానిపై పెద్ద చర్చ..

కేజ్రీవాల్‌పై సీబీఐ

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిందని పేరు చెప్పడానికి ఇష్టపడని సీబీఐ అధికారి ఒకరు తెలిపారు. దీనిపై వివరణ కోరేందుకే కేజ్రీవాల్‌ను సాక్షిగా పిలుస్తున్నామని చెప్పారు.

బిల్లుల ఆమోదానికి డెడ్‌లైన్

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదముద్ర వేయకుండా నిరవధికంగా పక్కన పెడుతున్నారు. దీనివల్ల కొన్ని విషయాలలో పాలన స్తంభిస్తోంది' అని ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో స్టాలిన్ వివరించారు. గవర్నర్లు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేసేందుకు పలు చర్యలు తీసుకున్నామని, అయినా ప్రయోజనం లేకుండా పోయిందని చెప్పారు. అనేక రాష్ట్రాలలో సైతం ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టసభల సార్వభౌమత్వాన్ని కాపాడే విషయంలో తాము చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్ల విధులను రాజ్యాంగం స్పష్టంగా నిర్వచించిందని, అయితే కొన్ని సందర్భాలలో అవి అమలుకు నోచుకోవడం లేదని స్టాలిన్ విమర్శించారు.

బీజేపీకి రెబల్స్ భయం

(మొదటిపేజీ తరువాయి)

శివన్నది కూడా ఇదే పరిస్థితి. ఆయన సైతం పార్టీని వీడారు. టికెట్ దక్కని కొందరు నాయకులు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైపై విమర్శలు గుప్పిస్తున్నారు. హావేరి ఎమ్మెల్యే నెహ్రూ ఓలేకర్ తన మద్దతుదారులతో కలిసి నిరసనకు దిగారు. బెళగావి జిల్లా హుక్కేరిలో మాజీ మంత్రి శశికాంత్ నాయక్ టికెట్ నిరాకరణతో రాజీనామా చేశారు. అథానీ టికెట్ ఆశించి భంగపడిన ఎమ్మెల్సీ లక్ష్మణ్ సావడి, పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. టికెట్ దక్కని హోస్‌దుర్గ్ ఎమ్మెల్యే గులిహట్టి శేఖర్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపం

(మొదటిపేజీ తరువాయి)

ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రయివేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ గురువారం చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో శుక్రవారం కేంద్ర ఉక్కు శాఖ ప్రకటన విడుదల చేసింది. ఆర్ఐఎన్ఎల్ డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియపై ఎలాంటి స్తంభన లేదని స్పష్టం చేసింది. ఆర్ఐఎన్ఎల్ పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియపై నిలుపుదలపై కొన్ని మీడియా నివేదికల గురించి ఉక్కు మంత్రిత్వ శాఖ స్పష్టం చేస్తూ, ఆర్ఐఎన్ఎల్ పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ పురోగతిలో ఉన్నదనీ, ఆర్ఐఎన్ఎల్ పనితీరును మెరుగుపరచడానికి, దానిని కొనసాగించడానికి కంపెనీతో ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది. ప్రభుత్వం మద్దతునిస్తుందని పేర్కొంది.



గల్ఫ్‌లో ధనాధన్?

ఫార్ములా 1, ఫార్ములా ఈ, ఎల్ఐవి గోల్ఫ్, ఫుట్‌బాల్.. ఈ జాబితాలోకి క్రికెట్‌నూ జతచేసేందుకు సౌదీ అరేబియా సిద్ధమవుతుంది!. గల్ఫ్ దేశాల్లో సౌదీ అరేబియాను స్పోర్ట్స్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ లీగ్ నిర్వహణపై సౌదీ అరేబియా ఆసక్తి చూపుతోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), ఐపీఎల్ ఫ్రాంచైజీలతో సౌదీ అరేబియా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే చర్చలు జరిపినట్టు సమాచారం!.

- టీ20 లీగ్‌పై సౌదీ అరేబియా ఆసక్తి
- అత్యంత ధనిక క్రికెట్ లీగ్‌కు కసరత్తు

బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీలతో చర్చలు!

నవతెలంగాణ-న్యూఢిల్లీ

ప్రపంచంలోనే ధనిక టీ20 లీగ్

ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు బీసీసీఐ. వరల్డ్‌లోనే అత్యంత విజయవంతమైన, కమర్షియల్ టీ20 లీగ్ ఐపీఎల్. ఇటీవల ఎస్ఏ20, ఐఎల్‌టీ20 లీగ్‌లు విజయవంతమైనా.. ఐపీఎల్ స్థాయిని అవేవీ అందుకోలేదు. ఆసియా దేశాల్లో క్రికెట్‌కు బాగా ఆదరణ ఉండటం, ప్రపంచ క్రీడాభిమానులకు చేరువయ్యేందుకు క్రికెట్ సులువైన మార్గంగా భావించటం.. క్రికెట్ గ్లోబల్ టీ20 లీగ్ ఏర్పాటు దిశగా సౌదీ అరేబియా ఆలోచించేందుకు దోహదం చేస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో క్రికెటర్లకు అత్యధిక పారితోషికాలు అందుతున్నాయి. ఐపీఎల్ వేతనాలకు చేరువలో మరో టీ20 లీగ్ లేదు. ఐపీఎల్‌కు మించిన పారితోషికాలు అందిస్తే టీ20 లీగ్ విజయవంతం సులువే అని సౌదీ అరేబియా భావిస్తోంది. అందుకోసం ప్రణాళికలు తయారు చేస్తోంది.

బీసీసీఐతో చర్చలు

ప్రపంచ క్రికెట్‌లో టీ20 లీగ్ సక్సెస్ ఫార్ములా బీసీసీఐ వద్ద ఉందనే విషయం సౌదీ అరేబియా చాలా త్వరగా గ్రహించింది. గతంలో ఎన్నో లీగ్‌లు జరిగినా కమర్షియల్‌గా పెద్దగా సక్సెస్ సాధించలేదు. కానీ ఐపీఎల్ ఫ్రాంచైజీలు జట్లను కొనుగోలు చేసిన ఎస్ఏ20, ఐఎల్‌టీ20 లీగ్‌లు ఆదరణ పొందాయి. దీంతో ఐపీఎల్ ఫ్రాంచైజీలకు సౌదీ అరేబియా టీ20 లీగ్ జట్లను అప్పగించేందుకు ఆ దేశం సుముఖంగా ఉంది. ఇక భారత క్రికెటర్లు సైతం అందులో భాగస్వామ్యం అయ్యేందుకు బీసీసీఐతో ఇదివరకే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. భారత



క్రికెటర్లు విదేశీ టీ20 లీగ్‌లలో ఆడేందుకు బోర్డు అనుమతి ఇవ్వటం లేదు. భారీ వేతనాలు లభించే సౌదీ అరేబియా టీ20 లీగ్‌కు భారత క్రికెటర్లకు అనుమతి లభిస్తే.. అదే సక్సెస్ అని భావిస్తున్నారు. ఇటీవల పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం వసీం అక్రమ్ సైతం సౌదీ అరేబియా ప్రిన్స్‌తో భేటీ అయ్యారు. సౌదీలో సరికొత్త టీ20 లీగ్ ఆవిష్కరణ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు అక్రమ్ వ్యాఖ్యానించటం గమనార్హం.

హైబ్రిడ్ మోడల్!

2030 ఏడాదిలోగా భారతీయుల పర్యాటక గమ్యస్థానం సౌదీ అరేబియా కావాలని ఆ దేశ టూరిజం అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐపీఎల్‌లో సౌదీ అరేబియా టూరిజం సంస్థ స్పాన్సర్‌షిప్ ఒప్పందం చేసుకుంది. లీగ్ తీరుతెన్నులను సౌదీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభ లేదా ముగింపు మ్యాచ్‌ను సౌదీ అరేబియా వేదికగా నిర్వహించటం.. లేదంటే ఐపీఎల్‌లో ఓ రౌండ్ మ్యాచ్‌లకు సౌదీ అరేబియా ఆతిథ్యం వహించేలా హైబ్రిడ్ మోడల్‌ను తెరపైకి తీసుకొస్తున్నారు.

ఐసీసీ సుముఖత

గ్లోబల్ క్రికెట్ లీగ్‌లకు అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) అనుమతి తప్పనిసరి. ఐసీసీ ఆమోదం దక్కిన గ్లోబల్ టీ20లకు మాత్రమే ఐసీసీ సభ్య దేశాలు ఎన్‌ఓసీలు (నిరభ్యంతర పత్రాలు) ఇస్తున్నారు. సౌదీ అరేబియా ఐసీసీ అసోసియేట్ సభ్య దేశంగా కొనసాగుతుంది. క్రికెట్ లీగ్‌లు ఆ ప్రాంతంలో ఆట అభివృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తే ఐసీసీ ఆ లీగ్‌కు అనుమతి ఇస్తుంది. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ప్రధాన లీగ్ లేదు. ఆ లోటును సౌదీ అరేబియా భర్తీ చేయగలదనే నమ్మకం ఐసీసీకి ఉంది. ఇప్పటికే పలు క్రీడల్లో పెట్టుబడులు పెట్టిన సౌదీ అరేబియా.. క్రికెట్‌లోనూ ఆసక్తి చూపిస్తే అది ఆటకు మేలు చేకూర్చుతుందని ఐసీసీ వర్గాలు భావిస్తున్నాయి.

ఇతర జట్లకు కష్టాలే!

ఐపీఎల్‌లో అందుతున్న భారీ కాంట్రాక్టులను వదులుకునే పరిస్థితి లేదు. వార్షిక వేతనాలు స్వల్పంగా లభిస్తున్న క్రికెట్ దేశాల నుంచి ఆటగాళ్లు త్వరగా రిటైర్‌మెంట్ తీసుకోవటం, లేదా వార్షిక కాంట్రాక్టు వదులుకోవటం వంటివి చేస్తున్నారు. న్యూజిలాండ్ క్రికెటర్లు ట్రెంట్ బౌల్ట్, జేమ్స్ నీషమ్ అందుకు నిదర్శనం. సౌదీ అరేబియా టీ20 లీగ్‌లో ఐపీఎల్‌కు మించిన భారీ ప్యాకేజీ లభిస్తే..చాలా మంది క్రికెటర్లు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించటంపై ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉంది. భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులకు మాత్రమే క్రికెటర్లను నిలుపుకునే ఆర్థిక శక్తి ఉంది. ఇతర క్రికెట్ బోర్డులు నాణ్యమైన, ప్రతిభావంతమైన క్రికెటర్లను గ్లోబల్ టీ20 లీగ్‌లకు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

క్యాలెండర్‌లో ఖాళీ ఎక్కడ?

సౌదీ అరేబియా క్రికెట్ టీ20 ప్రణాళికలు ఆకర్షణీయంగా ఉన్నాయి. కానీ ప్రస్తుతం ఐసీసీ క్యాలెండర్ ఏడాదిలో ఎక్కడా మరో టీ20 లీగ్ నిర్వహణకు సమయం లేదు. భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లు భాగమయ్యే షెడ్యూల్ రూపొందించటం కత్తి మీద సామే. ఐపీఎల్ కోసం రెండు నెలల సమయం ఇప్పటికే ఐసీసీ క్యాలెండర్‌లో అనధికారిక చోటు సాధించింది. సౌదీ అరేబియా టీ20 లీగ్ కోసం మరో 30-45 రోజుల షెడ్యూల్ సర్దుబాటు చేయటం అసాధ్యమే. అయితే, భారత క్రికెటర్లు సౌదీ లీగ్‌లో ఆడేందుకు బీసీసీఐ అనుమతి ఇస్తుందా? లేదా? అనే అంశంపై ఈ లీగ్ భవిష్యత్ ఆధారపడి ఉంటుంది!.

ఐపీఎల్‌లో నేడు

బెంగళూర్ X ఢిల్లీ
వేదిక : బెంగళూర్, సమయం: మ:3.30

లక్నో X పంజాబ్
వేదిక : లక్నో, సమయం : రా: 7.30

స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం

బ్రూక్ శతకం

- 55 బంతుల్లో 100 బాదిన హ్యారీ బ్రూక్
- కెప్టెన్ మార్క్‌రామ్ మెరుపు అర్థ సెంచరీ
- సన్‌రైజర్స్ హైదరాబాద్ 228/4



నవతెలంగాణ-కోల్‌కత

హ్యారీ బ్రూక్ (100 నాటౌట్, 55 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతక్కొట్టాడు. ఐపీఎల్‌లో నాల్గో ఇన్నింగ్స్‌లోనే మెరుపు వేగంతో సెంచరీ సాధించాడు. ఈడెన్‌గార్డెన్స్‌లో కోల్‌కత నైట్‌రైడర్స్ పేసర్లను దంచికొట్టిన హ్యారీ బ్రూక్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ స్కోరు అందించాడు. హ్యారీ బ్రూక్ అజేయ సెంచరీకి తోడు కెప్టెన్ ఎడెన్ మార్క్‌రామ్ (50, 26 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరుపు వేగంతో అర్థ సెంచరీ బాదాడు. అభిషేక్ శర్మ (32, 17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), హెన్రిచ్ క్లాసెన్ (16 నాటౌట్, 6 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్‌లు నమోదు చేశారు. కోల్‌కత నైట్‌రైడర్స్ బౌలర్లలో ఆండ్రీ రసెల్ (3/22) మూడు వికెట్లతో మెరిశాడు. కోల్‌కత స్పిన్నర్లు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, సుయాశ్ శర్మ మాయ సన్‌రైజర్స్ ముందు పని చేయలేదు.

హ్యారీ అదిరింది

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆది నుంచీ దూకుడు చూపించింది. హ్యారీ బ్రూక్ (100 నాటౌట్) పవర్‌ప్లేలో పేసర్లపై విరుచుకుపడ్డాడు. మయాంక్ అగర్వాల్ (9), రాహుల్ త్రిపాఠి (9) నిరాశపరిచినా.. బ్రూక్ ధనాధన్ జోరుతో పవర్‌ప్లేలో సన్‌రైజర్స్ 65/2తో దండిగా పరుగులు పిండుకుంది. పేసర్లపై బ్రూక్ దండెత్తగా.. స్పిన్నర్లపై మార్క్‌రామ్ విరుచుకుపడ్డాడు. పేసర్లను ఊచకోత కోసిన బ్రూక్.. పవర్‌ప్లేలోనే స్పిన్నర్ల చేతికి బంతి అందేలా చేశాడు. స్పిన్నర్ల రాకతో 7-14 ఓవర్ల మధ్య బ్రూక్ ఒక్క బౌండరీ కొట్టలేదు. కానీ మార్క్‌రామ్ బౌండరీలు సాధించాడు. స్పిన్నర్లపై 22 బంతుల్లోనే 42 పరుగులు పిండుకున్నాడు. బ్రూక్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 32 బంతుల్లో అర్థ సెంచరీ బాదగా.. మార్క్‌రామ్ ఐదు సిక్సర్లు, రెండు ఫోర్లతో 25 బంతుల్లోనే 50 మార్క్ చేరుకున్నాడు. పేసర్ల చేతికి బంతి వరకు ఎదురుచూసిన బ్రూక్.. ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగాడు. లాకీ ఫెర్గుసన్ ఓవర్లో ఏకంగా 23 పరుగులతో విధ్వంసక ఇన్నింగ్స్‌కు తెరతీశాడు. బ్రూక్ బాదుడుకు సన్‌రైజర్స్ చివరి ఆరు ఓవర్లలో వరుసగా 23, 15, 14, 14, 15, 13 పరుగులు పిండుకుంది. వ్యక్తిగత స్కోరు 45 వద్ద సుయాశ్ క్యాచ్ వదిలేయటంతో జీవనదానం పొందిన బ్రూక్.. కోల్‌కత భారీ మూల్యం చెల్లించే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. డెత్ ఓవర్లలో బ్రూక్‌కు అభిషేక్ శర్మ (32), హెన్రిచ్ క్లాసెన్ (16 నాటౌట్) చక్కగా సహకరించారు. యాంకర్ పాత్ర పోషించకుండా.. బౌండరీలపై విరుచుకుపడ్డారు. కీలక బ్యాటర్లు మెరవటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 228 పరుగుల భారీ స్కోరు సాధించింది.

మెక్‌కలమ్‌పై విచారణ!

- బెట్టింగ్ కంపెనీతో ఒప్పందంపై ఫిర్యాదు



లండన్ : ఇంగ్లాండ్ టెస్టు జట్టు కెప్టెన్ బ్రెండన్ మెక్‌కలమ్ ఓ బెట్టింగ్ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించటం పట్ల ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) విచారణ ప్రక్రియ షురూ చేసింది. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్‌కలమ్ మార్చి 27న '22బెట్' కంపెనీతో ఒప్పందం చేసుకుని ఆ సంస్థ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. ఐపీఎల్16 సీజన్ సందర్భంగా 22బెట్ సంస్థ ప్రకటనల్లో బ్రెండన్ మెక్‌కలమ్ కనిపిస్తున్నారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఓ సంస్థ ఈసీబీకి ఫిర్యాదు చేసింది. మెక్‌కలమ్ ఒప్పందం ఈసీబీ అవినీతి నిరోధక నిబంధనలను ఉల్లంఘించేలా ఉన్నాయా? లేదా? అనే అంశంపై అంతర్గత విచారణ చేపట్టనున్నారు. ఈసీబీ నిబంధనల ప్రకారం బెట్టింగ్ సంస్థతో ఒప్పందం రూల్స్‌కు విరుద్ధమని తేలితే.. మెక్‌కలమ్ ఒప్పందం రద్దు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లాండ్ టెస్టు జట్టు చీఫ్ కోచ్‌గా బ్రెండన్ మెక్‌కలమ్ 12 టెస్టుల్లో 10 విజయాలు సాధించి విమర్శల ప్రశంసలు సైతం పొందుతున్నారు.

మరో రెండు లీగ్‌లకు అనుమతి

- యుఎస్ఏ క్రికెట్‌లో సరికొత్త జోష్

దుబాయ్ : అమెరికాలో క్రికెట్‌కు సరికొత్త ఉత్సాహం. ఈ ఏడాది రెండు క్రికెట్ లీగ్‌లకు అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) ఆమోదం లభించింది. ఈ మేరకు ఐసీసీ, లీగ్ నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో యుఎస్ఏలో రెండు టీ20 లీగ్‌లు ఆరంభం కానున్నాయి. మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ), మైనర్ లీగ్ క్రికెట్ (ఎంఐఎల్‌సీ)లకు ఐసీసీ అనుమతి లభించటంతో షెడ్యూల్ ప్రకారం లీగ్‌లు జరుగనున్నాయి. మేజర్ క్రికెట్ లీగ్ ఆటగాళ్ల వేలం మార్చిలో జరిగింది. ఐసీసీ అనుమతి లభించటంతో అంతర్జాతీయ క్రికెటర్లు ఈ




లీగ్‌ల్లో పాల్గొనేందుకు అడ్డంకి తొలగింది. ఐసీసీ అనుమతి ఇచ్చిన క్రికెట్ లీగ్‌ల్లో ఆడేందుకు మాత్రమే ఐసీసీ సభ్య దేశాల బోర్డులు క్రికెటర్లకు నిరభ్యంతర పత్రాలు అందజేస్తున్నాయి.

నవచిత్రం



ఈ సమ్మర్ సీజన్ చిత్ర పరిశ్రమకు చాలా ముఖ్యమైనది. స్కూళ్ళకు, కాలేజీలకు సెలవులు కావడంతో ఈ సీజన్‌లో ఎలాగైనా తమ సినిమలను రిలీజ్ చేసి, భారీ కలెక్షన్లు రాబట్టుకోవాలని మేకర్స్ ప్రయత్నిస్తుంటారు. దీనికి తగ్గట్టుగా పక్కా ప్లానింగ్‌తో సినిమాలను విడుదల చేస్తుంటారు. అయితే ఈ సమ్మర్ సీజన్‌లో కూడా బోల్డెన్ని సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇందులో భాగంగా ఈనెలలో ఇప్పటివరకు విడుదలైన చిత్రాలు మేకర్స్ ఆశలను తలకిందులు చేశాయి. ప్రేక్షకులను సైతం బాగా నిరాశపర్చి, మేకర్స్‌కి భారీ గుణపాఠాలు నేర్పాయి.







మార్చి 30వ తేదీన విడుదలైన నాని 'దసరా' సినిమా ఏకంగా 100 కోట్ల రూపాయలకు పైగా కలెక్ట్ చేసి ఈ సమ్మర్ సీజన్‌కి మరింత ఉత్సాహాన్నిచ్చింది. అయితే ఈ విజయపరంపరను కొనసాగించేందుకు బరిలోకి దిగిన 'రావణాసుర', 'మీటర్' చిత్రాలు ప్రేక్షకుల నిరాదరణకు గురయ్యాయి. ఈనెల 7వ తేదీన ఈ రెండు చిత్రాలు ఒకేసారి రిలీజ్ అయ్యాయి.

యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'రావణాసుర' అటు యాక్షన్ ఎంటర్‌టైనరా? లేక ఇటు థ్రిల్లరా అని ప్రేక్షకుల్ని కన్‌ఫ్యూజ్ చేసింది. రవితేజ, సుధీర్‌వర్మ కాంబినేషన్‌లో నలుగురు కథానాయకలతో భారీ బడ్జెట్‌తో రూపొంది, అదే స్థాయి పరాజయాన్ని చవిచూసింది. ఇక, ఈనెల 7న మాస్ 'మీటర్' అంటూ ప్రేక్షకుల ముందుకొచ్చాడు యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం. 'రాజావారు రాణివారు', 'ఎస్ఆర్ కళ్యాణమండపం', 'నేను మీకు బాగా కావాల్సినవాడినే', 'సమ్మతమే' 'వినరో భాగ్యము విష్ణుకథ' వంటి భిన్న చిత్రాల్లో నటించి జయాపజయాలతో నిమిత్తం లేకుండా ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్నాడు. అయితే సాధ్యమైనంత త్వరగా మాస్ హీరో అయిపోదామనుకుని పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న 'మీటర్' కథని ఎంపిక చేసుకున్నాడు. ఇదే ఆయనకి పెద్ద మైనస్ అయ్యింది. ఎంచుకున్న కథకి ఆయన హీరోగా సూట్ అవ్వలేదు కదా, మాస్ హీరోకి కావాల్సిన క్వాలిటీలు ఏమాత్రం లేవని కూడా తెలిసేలా చేసుకున్నాడు. పైగా ఎంచుకున్న కథేమన్నా కొత్తదా అంటే అది కూడా రొటీన్ రొడ్డకొట్టుడు కథే. తండ్రి కోసమని తనకు ఇష్టంలేని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో జాయిన్ అయ్యే ఓ కుర్రాడి కథ. రొటీన్ వీక్ లైన్‌తో మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నంలో ఈ సినిమా డిజాస్టర్‌గా నిలబడింది.

దర్శకుడు గుణశేఖర్ సినిమాలు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. కథ డిమాండ్ చేస్తే ఖర్చుకి వెనుకాడకుండా భారీ సెట్లు వేయిస్తారు. తాజాగా ఇలాంటి ప్రయత్నమే ఆయన 'శాకుంతలం' సినిమాకి చేశారు. సమంత ప్రధాన పాత్రధారిణిగా రూపొందిన ఈ చిత్రం ఈనెల 14న విడుదలైంది. అందరికీ బాగా దుష్యంతుడు, శకుంతల మధ్య సాగిన ప్రేమగాథను వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నంలో గుణశేఖర్ ఘోరంగా విఫలమయ్యారు. పేలవమైన కథతో, లోపాల గ్రాఫిక్స్‌తో, చిరాకు పెట్టే త్రీడీ ఎఫెక్టలతో పరమ బోర్ కొట్టించి, ప్రేక్షకుల సహనానికి పరీక్షపెట్టారు. ఇక 14న, రాఘవ లారెన్స్ నటించిన 'రుద్రుడు' అనువాద చిత్రం విడుదలైంది. ఈ సినిమా కూడా రొటీన్ కథతో ప్రేక్షకుల్ని మెప్పించలేక బోల్తాపడింది.

రవితేజ, సమంత, లారెన్స్, కిరణ్ అబ్బవరం ఎవరి స్థాయిలో వారికి వారి సినిమాలపై మంచి అంచనాలు ఉన్నాయి. అయితే ఆ అంచనాలను అందుకునే స్థాయిలో కథలు లేకపోవడం, మేకింగ్‌లో లోపాలు, మనం ఏం చేసినా చెల్లుతుందునే ఓవర్ కాన్ఫిడెన్స్‌కి ప్రేక్షకుల తిరస్కరణ భారీ గుణపాఠం చెప్పింది. యావత్ సినీ ప్రపంచానికి తెలుగు సినిమా కేంద్రబిందువుగా నిలిచిన ఇటువంటి తరుణంలో ఇలాంటి రొడ్డకొట్టుడు కథలతో, అవగాహన లేని గ్రాఫిక్స్ పనితీరుతో, నిర్లక్ష్య వైఖరితో సినిమాలు చేస్తే మన తెలుగు సినిమా గౌరవాన్ని మనమే తగ్గించిన వాళ్ళమవుతామని మేకర్స్ గుర్తించాలి.

భారీ గుణపాఠాలు

సరికొత్త స్క్రీన్‌ప్లేతో..

పురాణాలకు టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో తెలియజెప్పడమే మా సినిమా ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు శ్రీ హర్షిత మూవీస్, కళా మూవీ మేకర్స్ నిర్మాతలు పులిచర్ల నాగరాజు, రామచంద్ర, కొల్లకుంట నాగరాజు. వారి నిర్మాణ సారథ్యంలో బాల పొలుబోయిన దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రం 'ప్రచండ తరుణం కాఠిన్య కావ్యం'. ఈ సినిమా పూజా కార్యక్రమాలు శుక్రవారం ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఘనంగా జరిగాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కన్నడ హీరో సిద్ధార్థ్ మహేష్ క్లాప్ కొట్టగా, ప్రొడక్షన్ హెడ్ రాజ్యలక్ష్మీ కెమెరా స్విచ్చాన్ చేశారు. రచయిత పరుచూరి గోపాలకృష్ణ యూనిట్‌కు స్క్రిప్ట్ అందించారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, 'మన పురాణాలు, ఇతిహాసాలన్నింటిని.. సైన్స్ అండ్ టెక్నాలజీతో బ్యాలెన్స్ చేసి తయారు చేసిన స్క్రిప్ట్‌తో ఓ ఫ్యూజన్ జోనర్‌ని పరిచయం చేయబోతున్నాం. అలాగే ఈ చిత్రానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. భారతీయ సినిమాకు ఈ సినిమాతో సరికొత్త స్క్రీన్‌ప్లేని పరిచయం చేయబోతున్నాం. ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం. మీ ఆదరణకావాలి' అని తెలిపారు. అశోక్ రాజ్, రితికా రాజ్, శ్రష్టి వర్మ, వినయ్ బిడ్డప్ప, ఉగ్రం మంజు, రవితేజ ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: నిరంజన్ దాస్, మ్యూజిక్ డైరెక్టర్: పీఆర్ (పెద్దపల్లి రోహిత్), మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: పీఆర్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ డిజైనర్: రామ్ రావళ్ల, ఆర్ట్ డైరెక్టర్: శామ్ సురేష్, దర్శకత్వం: బాల పులిబోయిన.



రితికా రాజ్, అశోక్ రాజ్, శ్రష్టి వర్మ

కేజీఎఫ్ 3



యష్

కన్నడ 'కేజీయఫ్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఎంతగా సంచలనం సృష్టించిందో తెలిసిందే! గత ఏడాది రిలీజైన 'కేజీఎఫ్-2' కూడా కలెక్షన్లతో బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. ఈ సినిమా విడుదలై శుక్రవారంతో ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా హోంబలే ఫిల్మ్స్ షేర్ చేసిన ఓ ప్రత్యేక వీడియోలో 'రాకీభాయ్ 1978 నుంచి 1981 వరకు ఎక్కడ ఉన్నారు? అంటూ 'కేజీఎఫ్3' గురించి హింట్ ఇచ్చారు. దీంతో యష్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

ఒక్కసారి విమానం ఎక్కించు నాన్న..

జీవితంలో ఏదో సాధించాలని మనకు చెప్పే పాత్రలను వెండితెరపై చూడటానికి ప్రేక్షకులు ఎప్పుడూ ఇష్టపడతారు. అలాంటి పాత్రలతో రూపొందిన చిత్రమే 'విమానం'. తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవిధ్యమైన పరిస్థితులు, వాటికి సరిపోయేటువంటి సున్నితమైన పాత్రలను చూడొచ్చు. సముద్ర ఖని అంగ వైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా, భార్య లేకపోయినా పిల్లాడిని జాగ్రత్తగా చూసుకునే వీరయ్య అనే తండ్రి పాత్రలో నటించారు.

జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్ బ్యానర్స్ సినిమా రూపొందుతోంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రోమోను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. ప్రోమోలో తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం కనిపిస్తుంది. రాజు అనే అనే అబ్బాయి తన తండ్రితో మాట్లాడుతూ.. ఓసారైనా తనని విమానం ఎక్కించమని అడుగుతుంటాడు. విమానం ఎక్కటానికి ఎందుకంత ఇష్టం నీకు అని అడిగితే పై నుంచి చూస్తే అన్నీ చిన్నగా కనిపిస్తాయని అంటాడు. అయితే బాగా చదువుకుంటే పెద్దయ్యాక నువ్వే విమానం ఎక్కొచ్చని తండ్రి అంటాడు. ఇందులో సున్నితంగా, తండ్రీ కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలను చక్కగా ఎలివేట్ చేశారు రైటర్, డైరెక్టర్ శివ ప్రసాద్ యానాల.

ఈ సందర్భంగా జీ స్టూడియోస్ సౌత్ మూవీస్ హెడ్ అక్షయ్ క్రేజీవాల్ మాట్లాడుతూ, 'భావోద్వేగాల కలబోతగా, బలమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పిస్తుంది' అని తెలిపారు. సముద్ర ఖని, మాస్టర్ ధ్రువన్‌తో పాటు మీరా జాస్మిన్, అనసూయ భరద్వాజ్, రాహుల్ రామకృష్ణ, ధన్‌రాజ్ తదితరులు నటిస్తున్న ఈ సినిమా జూన్ 9న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



సముద్ర ఖని, మాస్టర్ ధ్రువన్

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886